ఆంధ్ర సచిత్ర వారపత్రిక

13-2-81
ఒక రూపాయి



అరణ్యాలలో
వన్యమృగాల ఘీంకార ప్రతిధ్వనులు



భారత దేశపు వన్యజీవ సంపద, ఈ పవిత్రభూమి ఎంత చిత్రాతివిచిత్రమైనదో, ఎంత భిన్నమైనదో అంత గానూ మహోన్నతమైనది.

ఉత్తరాదిన మహోన్నత హిమవత్పర్వతాలనుంచి తూర్పున వృక్షసంపన్నమైన చిత్తడి నేలలు. పశ్చిమంలోని సుదీర్ఘమైన ఎడారులనుంచి, దక్షిణాదిన నిర్మలమైన వన సీమలు. భారత దేశంలో వన్యప్రాణికి ప్రకృతిసిద్ధ మయిన నివాసప్రాంతాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రపంచంలోని అతి సంపన్న మయిన, అత్యంత అరుదైన కొన్ని వన్యజీవాలకు ఇది పుట్టినిల్లు. లేళ్ళు, నీలగిరి టహర్, కొండముచ్చులు, సింహపుతోక కోతులు, అడవిపందులు—ఇవన్నీ కూడా మన ఉపఖండంలో అపరూపమైనవి.

ఉత్తరాది మృగరాజ్యాలు.

కార్బెట్ నేషనల్ పార్క్ చుట్టూ వున్న కొండలు బూడిద రంగుతోను, నేరేడుపండు రంగుతోను అందంగా ఉంటాయి రాగి, ఆకుపచ్చ రంగులతో నిండి వుండే ఆ ప్రదేశం సూర్యరశ్మివవి పసిడి వర్ణం తెచ్చు కుంటుంది .ఇదీ పులల దేశం హిమాలయాల సాను వులలో 375 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో విస్తరించి ఉంది.

గిర్. ఆసియా సింహానికి పెట్టని కోట అపూర్వమైన భారత దేశపు వన్య మృగ జాతి, నాలుగు కొమ్ముల జింకకు పుట్టిల్లు.

భరత్‌పూర్. అరుణో దయంతో బాటు పక్షుల గుంపుల నల్లటి మేఘాలు. రెక్కల గుసగుసలు. గ్రేలెగ్స్, అడవి బాతులు, బూడిద రంగు కొంగలు విహంగ వీక్షణలో సరదా ఉన్నవారికి స్వర్గమే

దక్షిణాది వనసీమలు.

బండిపుర. ఒకప్పుడు కర్నాటక మహారాజుగారికి ప్రత్యేకించబడిన వేట ప్రాంతం. అడవిదున్నకు, మచ్చల లేడికి నివాసం.

ముదుమలై. బండిపుర్‌కు ప్రక్కనే ఉంది. ఏనుగులు అడవిదున్నలు, లేళ్ళు, పులులు, చిరుతపులులు వీటి ఘీంకారాలతో ప్రతిధ్వనిస్తూ ఉంటుంది.

పెరియార్. ఏనుగులకు నివాసమైన వనప్రాంతాలలో, బహుశా, అత్యంత సుందరమైనది. జలాశయాల ప్రక్కనే అడవి ఏనుగులు ఆకులలములు తింటూ ఉంటాయి, సింహపు తోకగల కోతులు ఈ చెట్టుమీద నుంచి ఆ చెట్టుమీదకు దూకుతూ ఉంటాయి. అప్పు డప్పుడు, సంధ్యాసమయంలో మనం నిత్యం అన్వేషించే నీలగిరి టహర్ ప్రత్యక్షమౌతుంది

తూర్పున ఖడ్గమృగాల రాజ్యాలు.

అస్సాంలోని కాజిరంగా, బెంగాల్‌లోని జల్దపరా ప్రఖ్యాతమైన ఒంటికొమ్ము భారతీయ ఖడ్గమృగాలకు ఆలవాలములు. ఇంకా అడవిదున్నలు, లేళ్ళు, జింకలు, అడవి పందులు మొదలైన వన్యమృగాలు కూడా కనబడతాయి.

అడవి జంతువుల ఆరామాల దగ్గర విశ్రాంతి దినాలు గడిపేందుకు రండి. మీరు మీ విశ్రాంతి గడువును పొడిగించుకొనేలా చేసే ఎన్నో అద్భుతాలు



మీరు ఎక్కడ ఉన్నా సరే, ఇండియన్ ఎయిర్‌లైన్స్ సర్వీసులు మీకు అతి సులభంగా లభిస్తాయి. 69 కేంద్రాలకు అతి త్వరితంగా, అన్ని సదుపాయాలతో మిమ్మల్ని తన విమానాలలో చేరవేస్తుంది. కొద్ది గంటలలోనే మిమ్మల్ని మీ గమ్యానికి చేరుస్తాం

అతి దగ్గరలో ఉన్న మా కార్యాలయాన్ని లేదా మీ ట్రావెల్ ఏజెంట్‌ని కలుసుకోండి.
మీ విశ్రాంతి కార్యక్రమాన్ని ఈరోజే నిర్ధారించుకోండి

పలు ప్రదేశాలకు
IA ద్వారా
ప్రయాణం చేయండి

ఇండియన్ ఎయిర్‌లైన్స్
దక్షిణ ఆసియాలో అతి పెద్ద
ప్రాంతీయ విమానయాన సంస్థ



వనసీమలలో
ప్రాణకోటి పిలుపులు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 13-2-'81
రౌద్రినామ సం. మాఘ శు. నవమి
సంపుటము 74 : సంచిక 21
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 54-60
ఆరు మాసాల చందా రు. 27-30
విడి ప్రతి వెల ఒక్క రూపాయి
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక


అట్టమీద బొమ్మ :
నటి లక్ష్మి
(ఫోటో : ఎస్. ఆర్. డి. మూర్తి)

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :

లోకంపోకడ * డేలిమెన్



ఉత్తరాలు

ముఖ చిత్రం

మీరు 23—1—81 సంచికలో ప్రచురించిన ఆట్టమీది బొమ్మ 'పండుగకి అల్లుని రాక' చాలా ఆకర్షణీయకంగా ఉంది.

బి. వెంకటేశ్ (వనపర్తి)

సీరియల్స్

మీ పత్రికలో ప్రచురితమవుతున్న సీరియల్ స్పందన నిజంగా నా మనస్సును స్పందింప చేస్తోంది. పేరుకు తగ్గట్టుగానే ఉంది సీరియల్. కష్టసుఖాలను బేరీజు వేసినట్టుగా ఎంతో వాస్తవికంగా చిత్రించారు రచయిత. ఇంత మంచిసీరియల్ ప్రచురిస్తున్న మీకు రచయితగారికి నా కృతజ్ఞతలు.

కె. సోమశేఖర్ [అనంతపురం]

* * *

'స్పందన' చురుగ్గా సాగుతూంది. లిల్లీ హిందువయిన రామూన్ని పెళ్ళాడ్డమే కాదు——తన మతం పట్ల మంకుతనం చూపించదు! ఇది నాకు నచ్చిన అంశం! ఓ క్రిస్టియనమ్మాయి హిందూ మతాన్ని కవుగలించుకుందని కాదు నా సంతోషం — అసలు మతానికి విలువ నివ్వదు! మనసు కలసిన వ్యక్తితో తృప్తిగా జీవించడానికి సిద్ధపడుతుంది. ఇదీ మంచి మార్పు. ఈ సీరియల్ కోసం వేయిస్తున్న బొమ్మలు కూడా ఒక ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి. చిత్రకారుడు రాజేంద్ర మంచి శ్రద్ధను, పనితనాన్ని చూపిస్తున్నారు.

మారా శాస్త్రి (ర్కూర్కెలా)

కథలు

"స్నేహబంధం" కథ సస్పెంతో ఆకట్టుకుంది. కథ పెద్దదయినా బోరు కొట్టకుండా రచయిత్రి కథను నడిపించిన తీరు చాలా బాగుంది. "గుడిసెల్లో గడ్డి పువ్వు" కథ సహజత్వానికి దగ్గరగా ఉంది. నేడు జరుగుతున్న అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చిత్రించిన రచయితలు అభినందనీయులు. నిజంగానే మన సమాజంలో రవిలాంటి అభాగ్యులు ఎందరో!

మహబూబ్ బాషా (ఆదోని)

* * *

30—1—81 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వెలువడిన అజ్ఞాత రచయిత, కథ వలన కొందరు రచయితలు ఎందుకు అజ్ఞాతంగా ఉంటారో తెలుసుకున్నాను. రచయితగారికి నా అభినందనలు. ఈ సంచికలో రాష్ట్రలక్ష్మిగారి జవాబులు లేనందుకు నిరుత్సాహపడ్డాను.

ఎ. రజనీ శకుంతల (విశాఖపట్టణం)

(58 వ పేజీ చూడండి)

ఫాలాక్షుని డైరీ

ముహూర్తబలం !

చైనా దేశానికి చెందిన వాలాయ్‌ఉన్ అనే యువకునికి పెళ్ళి నిశ్చయమై శుభ ముహూర్తానికి జువ్వుని రిక్షాలో కళ్యాణ మండపానికి బయలుదేరే సరికి దారిలో వో కారు అతని రిక్షాను పలకరించిందట. దాంతో అతను విరిగిన ఎముకల బాగుకోసం ఆసుపత్రిపాలై కొన్నాళ్లకుకోలుకుని మరో సుముహూర్తం పెట్టించుకు మళ్ళీ బయలుదేరితే యీసారి అతని రిక్షాను లారీ ముద్దెట్టుకుందట. దాంతో అతను మళ్ళీ ఆసుపత్రిలో పక్కమీద చేరి మూడో ముహూర్తానికివెళ్ళటం ఎట్లాలని ఆలోచిస్తున్నాడట.

జైలే నయం !

రాజమండ్రిలో 24 ఏళ్ళ వీరభద్రుడు ఉద్యోగం దొరక్క, తన అల్సర్కు ఆపరేషన్‌కు తగిన డబ్బు దొరక్క నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్ళి తాను చాలా దొంగతనాలు చేసినట్టు చెప్పి జైలుపాలయ్యాడట. జైలు అధికారులతని ఆరోగ్యం చూసి, అల్సరు ఆపరేషన్, దాంతోపాటు వరిబీజం ఆపరేషన్ చేయించారట. అంతా అయ్యాక తానీ ఆపరేషన్ల కోసమే అబద్ధాలాడి జైలుకొచ్చానన్నాట్ట అతను.

ధనమూలం...!

మరాటీ సినీ నటి శ్రీమతి రాధిక భర్త లట్కర్ కొల్హాపూర్‌లో వోపెద్ద హూటలు నడుపుతున్నారట. మరో హూటలు పెట్టడానికి డబ్బు కావాలని ఆమెను తన నగలు, రవ్వల దుద్దులైనాకూడా అమ్మి ఆ డబ్బు యివ్వమని లట్కర్ అడిగితే ఆమె యివ్వను పొమ్మందట. దాంతో ఆయనకు కోపం వచ్చి చేతిలో గాజు గ్లాసును పై భాగం పగలగొట్టి, దాన్ని ఆయుధంగా చేసి రాధికను పొడిచారట. గాయాలతో ఆసుపత్రిలో చేరిన రాధిక జనవరి ఆరో తేదీన చని పోయిందట. ధన మూలం యిదం జగత్ !

కథలక్కూడా కులం కావాలా ?

తమిళంలో ఇటీవల వచ్చిన సావిత్రి అనే సినిమాను నిషేధించాలని బ్రాహ్మలందరూ మద్రాసులో వూరేగింపుజరిపి వో మహజరును గవర్నరుకు సమర్పించారట. ఆ సినిమాలో బ్రాహ్మణ్యం చూపవలసిన అవసరంలేదని, కథకుగాని సందర్భానికిగానీ కులం అనవసరమనీ, కులాన్నిచూపి తమకులంలో జరిగే విషయంగా చూపడం విచారనీయమనీ వారంటున్నారట. కథలో నాయకుడు పాత్రధారి రమణమూర్తి వో కోవెల పూజారి. తన గురువుగారి కూతుర్ని పెళ్లిచేసుకుంటాడు వారిద్దరికి వయోభేదం చాలా ఎక్కువ. అంతేగాక ఆతడామెను చిన్నప్పుడు ఎత్తుకు ఆడిస్తాడు. ఆ కారణంచేత ఆతనికి ఆమెమీద కామవాంఛ కలుగదు. ఫలితంగా సావిత్రి శరీర సహజవాంఛతో సతమతమై అనక వో కుర్రాడితో అక్రమ సంబంధం పెట్టుకుని, చివరికి ఆత్మహత్య చేసుకుంటుంది. ఈ కథకూ బ్రాహ్మణికానికి సంబంధం ఏమీలేదనీ, యిది కులప్రశ్న కాదు అనీ బ్రాహ్మలు పోరాడుతున్నారుట.

పట్టపగలు హత్య !

పాండిచ్చేరికి చెందిన రాజీవుడయ్యారు తోట్టం అనే ప్రాంతవాసి 21 ఏళ్ల ఆల్‌బీర్ అనే అతను తన చెల్లెలు శాంతి, ఆమెమామగారు దొరసామితో రైల్వే స్టేషనుకు వెళ్తుండగా 50 ఏళ్ల బలరామన్ ఆయన కొడుకు 23 ఏళ్ల రాజన్ చేరి ఆల్‌బీర్‌ను కత్తులతో మార్చి మార్చి పొడిచి నడిరోడ్డులో పట్టపగలు చంపివేశారట.

కోర్టులో రాక్షస కృత్యం !

ఢిల్లీ తీస్ హజారీ ప్రాంతంలోని కోర్టులో వో స్త్రీ తన ముఖం వికృతంగా అయ్యేలా తన భర్త తనను కొరికాడని, అనక తనను వదిలిపెట్టాడనీ, కనుక తనకు భరణం యిప్పించాలనీ కోరుకొంటే న్యాయస్థానం ఆమెకు ఆమె భర్త నెలకు డెబ్బయి రూపాయలు భరణం యివ్వాలని తీర్పు చెప్పిందిట. న్యాయస్థానంలో వో మూల కూర్చున్న ఆమె భర్త ఎగిరి ఆమె మీద దూకి, ఆమె ముక్కు, క్రింది పెదిమ వగైరాలు ముక్కలూడి రక్తాలు కారేలా అందరి ఎదుటా కొరికి, ఇప్పుడెంత భరణం ఇవ్వాలి? అనడిగాడట.

ఎరువుల ఫ్యాక్టరీకి పాతిక కోట్లు అప్పు !

భారత దేశంలో వో పెద్ద ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు పాతికకోట్లడాలర్లు అప్పు యివ్వడానికి సమ్మతించిందట. ఈ విషయం ధృవ పరుస్తూ వాషింగ్టన్‌లో ఆ బ్యాంకు అధికారి ఒకరు ప్రకటించారట. దేశమే అప్పులు చేయుచుండెను. యథా దేశో తథా ప్రజా !

నట్టేట ముంచిన నాయకుడు !

నూట పదిహేడు మంది భారతీయులు ఒక జట్టుగా విదేశాలు చూడ బయలు దేరారట. వీరందరికి ఒహాయన నాయకుడుగా వుండి అందర్నీ బొంబాయి నుంచి యీజిప్టు తీసుకు వెళ్ళి అక్కడ నుంచి ఇజ్రేలు తీసుకు వెళ్ళి టెల్‌ఎవివ్ అనే వూరిలో వో హొటల్లో బస చేయించి, యిదిగో యిప్పుడే వస్తానని చెప్పి వెళ్ళి, పది రోజులయినా తిరిగి రాలేదట. అతని వద్ద యీ నూటపదిహేడు మంది డబ్బు దాచుకున్నారట. డబ్బు లేదనీ, మోస పోయారనీ తెలిసి కూడా నా హొటల్లో వారిని పది రోజులు వుంచుకున్నాను. ఇంకా ఎన్నాళ్ళు? అన్నాడట్టా హొటలు యజమాని. కాదు మరీ?

పాటకు ముందు సెక్సు పనికిరాదు !

గాయనీమణులు, గాయకులూ తమ గాత్రకచేరీకి ముందుగా లైంగిక సుఖం అనుభవించరాదనీ, అలా అనుభవించి నేరుగా స్టేజీకి వచ్చి పాడనారంభిస్తే ఆ గొంతులో ఒక రకమైన ఒణుకు ఉంటుందనీ, పాట నాభినుంచి స్థిరంగా రాదనీ లండన్‌లో వో గ్రామఫోన్ రికార్డు కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ టెర్రీమెక్ ఎవిన్ అన్నారట!

మూడో రోజే బిడ్డను అమ్మిన తల్లి !

అమ్మదాల వలసకు చెందిన ఒకామె తాను నవమాసాలూ మోసి కన్న పసి బిడ్డను మూడోరోజునే డబ్బుకోసం అమ్మజూపిందట. మూడు వందల రూపాయలకు విశాఖపట్టణంలోని పూర్ణామార్కెట్ ప్రాంతంలో మూడురోజుల వయసున్న కొడుకును అమ్మిందట.





'స్పిటల్ కాజువాలిటి వార్డు ముందు అసహనంగా కూర్చున్నాడు సోమరాజు. ర్డులో డాక్టరు ఎవరితోనో ఫోనులో వ్వుతూ మాట్లాడు తున్నాడు. నర్స్... ంరో నర్స్‌తో ఏదో మాట్లాడుతోంది. సోమరాజు భార్య లోపల పరీక్షచేసే గదిలో మూలుగుతోంది. ఆమె మూలుగు, బాధ సోమరాజులో కల్గించిన కంగారు డ్యూటీలో వున్న డాక్టరుకి, నర్స్‌కి కల్గించలేదు.

టైము ఏడుగంట లవుతోంది. రెండు గంటల బట్టి కడుపు నొప్పితో మెలికలు తిరిగిపోతున్న భార్యను సోమరాజు అరగంట క్రితం హాస్పిటల్‌కి తీసుకొచ్చేడు. ఇరవై నిమిషాల క్రితం డాక్టరు, నర్సు కల్సి పరీక్ష చేశారు. ఆ తర్వాత నర్స్‌తో ఏదో చెప్పి డాక్టరు వచ్చి ఆ కుర్చీలో కూర్చుని, ఎవరికో ఫోను చేశాడు. అంతే! ఆ తర్వాత ఉలుకు పలుకు లేకుండా పదినిమిషాలు గడిచిపోయేయి. ఇప్పుడెక్కడ నుంచో ఫోన్ కాల్. డాక్టరు నవ్వుతూ మాట్లాడుతున్నాడు.

"ఎలా వుందీ ?" సోమరాజు ఆరోసారి ఆతృతగా నర్సుని అడిగేడు.

"మీరలాకూర్చోండి,డాక్టరుచూస్తారు?" బయట ఉన్న బల్ల చూపిస్తూ— 'గెట్ అవుట్' అనే మాటను హస్తాభినయంతో పలికిందామె.

సోమరాజు చేసేది లేక వచ్చి బల్లమీద కూర్చున్నాడు. 'అంతే ఈ హాస్పిటల్స్— ప్రభుత్వ హాస్పిటల్ అంటే... ప్రాణాలు తృణప్రాయాలు. అంత మాత్రం చేత తన బోటి గుమస్తా నర్సింగ్ హోమ్‌కి వెళ్లనూ లేడు. ఇక్కడ జరిగే అవకతవకలకు బాధ పడకుండా ఉండనూలేడు' అనుకున్నాడు సోమరాజు.

లోపల్నించి మూలుగు గట్టిగా వినపడు తోంది. సోమరాజు కూర్చోలేక లేచి లోపలకు నడిచేడు.

భార్య కడుపు చేత్తో పట్టుకుని విపరీతంగా బాధ పడుతోంది.

"ఏమండి! నొప్పి. డాక్టరు చూసి వెళ్లి పోయేరు. ఏ మ న్నా రూ ?" అడిగిందామె బాధతో మెలికలు తిరుగుతూ.

'అవును. ఏమన్నారూ ?' గొణుక్కుని ధైర్యం తెచ్చుకొని అక్కడ వుండి డాక్టరు దగ్గరకు నడిచేడు సోమరాజు.

'ఏమిటండి! వచ్చి అరగంటయింది చూసి వూరుకున్నారు ఏదైనా ఇంజకన్ ఇవ్వండి. బాధ పడుతోంది!'

డాక్టరు తలెత్తి ఏమి కావాలన్నట్లు చూశాడు. సోమరాజుకి అందామనుకున్న మాటలు గుర్తులేదు

"నా భార్య నొప్పి..."

"చూశాను. సర్జరి వార్డుకి ఫోనుచేశాను. డాక్టరొస్తారు. మీరు అలా కూర్చోండి."

మెడికల్ జర్నల్‌లోకి తలొంచుకున్నాడు డాక్టరు. సోమరాజు మళ్లా బయట బల్ల మీదకు చేరేడు.

'ఆ డాక్టరు ఎప్పుడొస్తాడో, ఏమిటో! వచ్చి అతగాడు చూసి సర్జన్ రావాలని వెళ్లిపోతే!'

దూరంగా బూట్లు చప్పుడు వినిపించింది. 'బహుశా సర్జరి డాక్టరు వస్తున్నాడేమో' అనుకుంటూ లేచి నిలబడ్డాడు సోమరాజు.

వార్డుబోయ్ వచ్చి కాజువాలిటి లోపలకు వెళ్లేడు. సోమరాజు నిట్టూర్చి కూర్చు న్నాడు.

సోమరాజుకి అయిదునిమిషాలు, అయిదు యుగాలుగా గడిచిన తర్వాత డాక్టరొచ్చేడు. కాజువాలిటిలోకి వెళ్లబోతుంటే—

"సార్! నా మిసెస్ కడుపునొప్పి ... రెండు గంటలబట్టి" అన్నాడు సోమరాజు ఖంగారుగా.

డాక్టరు తలూపి లోపలికి వెళ్లిపోయేడు

లోపలికెళ్తున్న డాక్టరుని చూసిన తర్వాత సోమరాజుకి ఆ డాక్టర్ని ఎక్కడో చూసినట్లని

పించింది. 'ఎక్కడా చూసింది? ఎక్కడ చూశాడూ? తన కాలేజీ మేట్ కాదు కదా? పి. యు. సి. లో డాక్టరు అవధాని తను సైన్సు గ్రూపు తీసుకొన్నాడు. తనలాగే మరో ఎనభై మంది తీసుకున్నారు. అయితే ఎవరికి క్లాసు రాలేదు. కాలేజీ మేట్ కాదు.

ఇక బంధువా? వరంగల్ పెదనాన్న మూడో అల్లుడు ఈ ఊళ్లో డాక్టరని చెప్పినట్లు గుర్తు. అతనా? అతన్ని ఎప్పుడూ చూడలేదే.

కొంపదీసి ఆ మధ్య... పెద్దబావ తోడల్లుడు మెడికల్ రిప్రజెంటేటివ్‌గాడు, ఇంట్లో నాలుగు రోజులు తిష్టవేశాడు. ఆఖరిరోజు తిన్న బాకీ తీర్చడాని కన్నట్లు సినిమాకు లాక్కుని వెళ్లేడు. ఆ సినిమాలో ఎవరో డాక్టరుని పరిచయం చేశాడు...ఇతగాడ్నేనా?'

సోమరాజు జ్ఞాపకశక్తికి పదును పెట్టి ఆలోచించేడు. అతని ఊహాకందటం లేదు.

'జ్ఞాపకం వస్తే బాగుండును. సరైన వైద్యం జరుగుతుంది.'

సోమరాజు తన ఆలోచనలో తనున్నాడు.

డాక్టరు రోగిని పరీక్షచేసి వచ్చి సి. యమ్. ఓ. తో ఏదో మాట్లాడి... వార్డుబోయ్‌తో సహా బయట కొచ్చేడు.

సోమరాజు లేచి నిలబడ్డాడు.

'సార్! ఎలా వుంది?'

''ప్రస్తుతం నొప్పి తగ్గింది. కానీ మళ్లా రావచ్చు.'' అంటూ డాక్టరు నడిచి వెళ్లిపోయేడు పక్క వార్డులోకి. వార్డు బోయ్ డాక్టరును అనుసరించేడు.

'మళ్లా రావచ్చా? అయితే ఏం చేయాలి? ఏమైనా ఇంజక్షన్ చేశారా? ఎవరు ఏం చెప్పరేం? పోనీ... లోపలున్న డాక్టర్ని అడిగితే... ఆయనేం చెప్పగలడు. పరీక్షచేసిం దాయన కాదు కదా?' ఆలోచిస్తూ నిలబడ్డాడు సోమరాజు.

లోపల నుంచి మూలుగు లేదు వెళ్లి తొంగిచూశాడా గదిలోకి. ఆమె నిద్రపోతోంది.

'ప్రస్తుతం ప్రాణభయం లేదు.' అనుకుంటూ మళ్లా వరండాలో కొచ్చేడు. డాక్టరు వెనకనే వెళ్లిన వార్డు బోయ్ తిరిగొస్తున్నాడు.

'ఇతన్ని అడిగితే' అనిపించింది సోమరాజుకి. ''చూడు బాబూ! డాక్టరుగారు మళ్లీ రావచ్చంటున్నారు... మరి ఏంచేస్తారూ?''

'' రావచ్చనే అన్నారు ... '' అన్నాడు వార్డుబోయ్

''మరేంచేయాలి ?''

వార్డుబోయ్ ఇటు, అటు చూసి సిగరెట్ ముట్టించి పొగ గుండెల్లోకి పీల్చి ''జాయన్ చేయాలి'' అన్నాడు.

''జాయిన్ చేద్దాం''

''చేయచ్చు కానీ ... బెడ్స్ ఖాళీ ఉండద్దూ !''

సోమరాజు మాట్లాడలేదు.

''ఓ పని చేయండి. తీసికెళ్లి మళ్లా నొప్పి వస్తే, తీసుకురండి. ఇంకేం చేస్తారూ ?''

''నొప్పి వచ్చినప్పుడు గిలగిలలాడిపోయింది. పట్టుకుని తీసుకురావటం కష్టమయిపోయింది.''

''నిజమే. తీసుకొచ్చేసరికి ఆలస్యం అయిపోవచ్చు'' అన్నాడు వార్డుబోయ్, పొగ గట్టిగా లాగి.

''డాక్టరుగారు ప్రమాదం అన్నారా ?'' కంగారుగా అడిగేడు సోమరాజు.

''ఆయనేం అనలేదు. రోజుకి వంద కేసులు చూస్తాం. మాకు తెలియదా? ఎడ్మిట్ చేస్తే బెటర్.''

''పోనీ డాక్టరుగారితో నేను మాట్లాడచ్చా!''

''మాట్లాడటానికాయన, ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్లిపోయేరు.''

''మరెలాగా''

''ఏముంది ! జాయిన్ చేయాలంటే, బెడ్‌కి వంద దాటిపోతుంది.''

సోమరాజు చెవులకు ఆఖరి మాట స్పష్టంగా విన్పించింది.

''ఏంటి ?'' అడిగేడు వివరాలు తెల్సుకొనే ఉద్దేశంతో.

''ఏం లేదు. నే వెళ్లాలి. నా కెందుకీ గోల.'' సిగరెట్ పారేసి వెళ్లబోయేడు బోయ్.

''చూడు బాబూ! ప్లీజ్ పూర్తిగా చెప్పు. ఇక్కడ పరిస్థితి నాకు తెలియదు. నువ్వు కనక ఈ మాత్రమైనా...''


''చెప్పడాని కేముంది. నేనేం మధ్యవర్తిని కాను. కాని ఇక్కడ వంద రూపాయలు ఇస్తే...బెడ్ దొరుకుతుంది. ఆమెని జాయిన్ చేస్తే బెటర్. మళ్లీ నొప్పి వచ్చినా డాక్టర్లు ఉంటారు.'' ముంత దాచలేదు సరికదా! బద్దలు కొట్టి చెప్పాడు వార్డుబోయ్.

''ఆరి ముండాకొడుకులు...ఎంతపబ్లిక్‌గా అడుగుతున్నారు. పేరుకు ప్రభుత్వ ఆసుపత్రి... ఏం ప్రభుత్వమో! కళ్ళు మూసుకుని నడుస్తుంటే... ఇక్కడ వీళ్లు వార్డు బోయ్‌ల ద్వారా... మింగేస్తుంటారు...''

''ఎవరి కివ్వాలి?'' ఆలోచనలు అణుచుకుంటూ అడిగేడు సోమరాజు.

''వందరూపాయలు రడీగా వున్నాయా?''

''లేవు. వెళ్లి ఎవరి కాళ్ళయినా... పట్టుకుని తేవాలి. వందకు తక్కువయితే పని జరగదా ?''



మనవం ప్రభుత్వం

"జరగటానికి... మానటానికి నా చేతిలో వనా? 'సర్జరి వార్డులో బెడ్ వందా!' అని బయట బోర్డయితే లేదుకాని అందరికీ తెలుసున్నదే."

సోమరాజు క్షణం ఆలోచించేడు. అతని కంటికి బాధతో మూలుగుతున్న భార్య కన పడింది.

"సరే. తెచ్చి ఎవరికివ్వాలి" అడిగేడు.

"తీసికొచ్చి నాతో చెప్పండి."

"అంతవరకు... ఆదొక్కటే..."

"ఏదో బ్రదర్లీగా మీరు మాట్లాడేరు కన్క, మీ రొచ్చేదాకా నేను చూస్తూ వుంటాను. ఆమె నిద్రపోతున్నారుగా...మీరు వెళ్లిరండి."

సోమరాజు తలూపి థాంక్స్ చెప్పి, భార్య నోసారి చూసి రిక్షా ఎక్కేడు.

గంటన్నర తర్వాత కాని సోమరాజు మళ్లా ఆసుపత్రికి చేరలేకపోయేడు. అవసరాలకు ఆదుకునే మిత్రుడు విశ్వనాథరావు ఊళ్లో లేడు. ఒకళ్లిద్దర్ని అడిగి లేదనిపించుకుని, ఆఫీసు హెడ్‌క్లర్క్ ఇంటికెళ్లి రెండొందలు సంపాదించి ఆసుపత్రికి చేరేడు.

ఆ వేళకు కాజువాలిటీలో ఇందాక ఉన్న పి. యమ్. ఒ. అయితే ఉన్నాడు కాని లోపల గదిలో పేషంటు లేదు. సోమరాజుకి గుండె ఆగినంత పనయింది.

"సార్! నా వైఫ్..."

"ఆమె...మీ భార్యా!"

పెదాలు తడి ఆరిపోతుంటే తలూపేడు.

"మీరెక్కడికెళ్లారు. ఆమెను ఆపరేషన్ థియేటర్‌కి తీసుకెళ్లారు. వెళ్లి థియేటర్ దగ్గర కాని, సర్జికల్ వార్డులో కాని అడగండి."

సోమరాజుకి గుండెలెవరో పొడిచి పడుతు న్నట్లుగా అన్పించింది. 'ఆపరేషనా? ఏం కాలేదు కదా?'

"డోంట్ వర్రి. షి విల్‌బి ఆల్‌రైట్. మేడమీదకు వెళ్లండి" అన్నాడు పి.యమ్.ఒ.

సర్జికల్ వార్డు దగ్గరకు ఎలా నడిచొచ్చాడో సోమరాజుకే తెలియదు. వచ్చి వార్డులోకి తొంగి చూశాడు. మధ్యనున్న మొదటి మంచం మీద భార్య స్పృహలేకుండా ఉంది. కాజువాలిటీలో ఆమెను పరీక్షచేసిన డాక్టరు ఇంజక్షన్ ఇస్తున్నాడు.

రెండు అంగుళాల అంచులున్న సార... న్నాడు.

"ఉష్" అంది నర్సు.

డాక్టరు ఇంజక్షను యిచ్చి వెనక్కి తిరిగి, సోమరాజును చూసి,

"ఎక్కడికెళ్లేరూ?..." అడిగేడు.

"ఏమైంది..." ఆత్రుతగా అడిగేడు.

"ఆపరేషన్ చేయాల్సి వచ్చింది... షి ఈజ్ ఆల్ రైట్... కాస్సేపటిలో తెలివి రావచ్చు" అంటూ డాక్టరు తన గదిలోకి వెళ్లేడు.

సోమరాజు తన భార్యకేసి చూశాడు ఆమె ప్రశాంతంగా నిద్రపోతోంది. 'ఆపరేషన్ అనగానే ఎంత కంగారు పడిందో... తను సమయానికి దగ్గర లేకుండా పోయేడు...'

అయిదు నిమిషాలు అక్కడే నిలబడ్డాడు.

"ఎవరినైనా ఆడవాళ్లని పంపండి మీ రిక్కడ ఉండకూడదు. దయచేసి వెళ్లండి" అంది నర్సు.

సోమరాజు నిట్టూర్చి... వెనక్కి తిరిగేడు 'అత్తగారికి టెలిగ్రాం ఇస్తే బెటర్... అంత వరకు పని మనిషి...' ఆలోచిస్తూ నడుస్తున్నాడు.

డాక్టరు గదిలో కూర్చుని ఎక్స్‌రే ఏదో చూస్తున్నాడు. సోమరాజు గదిలోకి నడిచేడు.

"రండి. కూర్చోండి" డాక్టరు ఆహ్వానించేడు.

"సార్! ఆపరేషన్..."

"బాగానే జరిగింది. ఎపెండిసైటిస్... మీరెటు పోయేరో తెలియదు. ఎనీ హౌ...షి విల్ బి ఆల్ రైట్."

"థాంక్...యు డాక్టర్..."

సోమరాజు జేబులో చేయిపెట్టి, ఒక వందనోటు తీసి టేబిల్‌మీద ఉంచి "నేను వచ్చేలోపునే... బెడ్..." నసిగేడు.

డాక్టరు కనుబొమ్మ లెగరేశాడు.

'సరిపోదా... ఆపరేషన్... చేశాడు కన్క మరో వంద ఇవ్వాలా... వార్డుబోయ్... ఎక్కడకు పోయేడో' అనుకుంటూ మరో వంద కూడా తీసి టేబిల్ మీదుంచి "ఆప-రేషన్‌కి..." ఆగేడు సోమరాజు!

డాక్టరు రెండు వందనోట్ల మీద పేపర్ వెయిట్ ఉంచి "వార్డుబోయ్ చెప్పేడా? అడిగేడు.

సోమరాజు తలూపేడు

13–2–1981 శుక్రవారం మొదలు
19–2 1981 గురువారం వరకు

వారఫలం

మేషం : సజ్జన సాంగత్యం, సహజంగా ఆలోచనం, సమయానికి తగిన పద్ధతులు అవలంబించటంచేత, ఆదాయం, అనుకూలత, ఆశించిన ధనం అందటం, విలువగల వస్తు సేకరణ, రాజకీయ రంగాన వృద్ధి ఈ వార ఫలంగా గ్రహించండి. స్త్రీలకు:— కళారంగంలో, సంఘంలో; విద్యా వైజ్ఞానిక విషయాలలో మంచి రాణింపుగల వారం.

వృషభం : రాశికి పంచమ స్థానంలోగల, గ్రహాలు, అన్నివిధాలా మేలు చేకూర్చగలవు. అయితే ఆరోగ్యలోపం కనిపించటం, రాజకీయంగానో, వ్యాపార విషయంలోనో అనుకోని, ఆశించని ఇబ్బందు లెదురవుతవి. స్త్రీలకు:— అనుకున్నట్లు ధనం అందుతుంది. ఉద్యోగ విషయంలో ఆశించిన ఫలం, క్రీడావనిలో విశేషానుకూలత లభించుట నిశ్చయం.

మిధునం : మీకన్న పై అంతస్తులో ఉన్న వారు, మిత్రులు, బంధువర్గీయులు సమయానికి ఆదుకోనగలరు. ఆరోగ్య లోపం కనిపించినా పెద్దగా బాధాకరంగాదు. ధన సేకరణకు, ధాన్య సేకరణకు, విలాస వస్తు సేకరణకు అవకాశ మున్నది. స్త్రీలకు:— నగలు కొనటం, వ్యాపారం చేసేవారికి లాభించటం, ఉద్యోగంలో చాలమందికి అనుకూలత సంభవించనున్నది.

కర్కాటకం : మీకు, అనుకోకుండా ధన లబ్ధిగలదు. వ్యాపారం సర్వానుకూలంగా సాగనున్నది. వైద్య వృత్తిలోని వారికి, రచనావ్యాసంగం సర్వానుకూలత చేకూర్చనున్నది. మిత్ర సహాయం, శుభ కార్య ప్రస్తావనలకు, ఒకవేళ కార్యనిర్వాహణకు అనుకూలవారం. స్త్రీలకు:—తమ ఉద్యోగంలో ఆనందం, అనుకూలం, ఆదాయం, అవసరాలకు ధనం చేతికందగలమార్గం గలవారం.

సింహం : క్రీడా రంగంలో, రాజకీయ రంగంలో, వ్యాపార రంగంలో, ఒడిదుడుకులు తట్టుకోవటం, గౌరవానికి ప్రయత్నించటం, సాటి వారికి సహాయంచేసిపేరు తెచ్చుకోవటం, పుణ్య కార్య నిర్వహణం, ఈ వార ఫలంగా మీరు గ్రహించాలి. స్త్రీలకు:—శత్రువర్గీయుల వలనబాధ, ఇరుగు పొరుగువారితో మాటపట్టింపులు, స్వల్పంగా ధన లబ్ధికి అవకాశం గలవారం.

కన్య : మీ వ్యాపారోద్యోగాలు ప్రశాంతంగా జరిగిపోతాయి. మీరు విలువగల వస్తు సేకరణ చేయగలరు. మానసికంగా అసంతృప్తి మాత్రం వెన్నాడుతుంది. అన్నీ ఉన్నా, ఏదోపోగొట్టుకొన్నట్లు బాధపడుతారు. స్త్రీలకు :—వృత్తిలో అభివృద్ధి, నూతనోద్యోగాలు చాలమందికి ప్రాప్తించటం వారం విశేషంగా భావించి కృషి చేయండి. మేలున్నది.

తుల : రచనా వ్యాసంగంగాని, పత్రికా వ్యాసంగంగాని, నిరాటంకంగా లాభ దాయకంగా, అనుకూలప్రదంగా కొనసాగేమార్గ మున్నది. మీకు పరపతి పెరగటం, అనుకున్నంతకంటే అధికంగా ధనం లభించటం, వ్యాపారస్థులకు నిరాటంకంగా క్రయవిక్రయాలు సాగటం గమనించండి. స్త్రీలకు:—విద్యారంగంలో సాంఘికంగా, నూతన వస్తు సేకరణకు అనుకూలదాయకం.

వృశ్చికం : ధనం అందుతుంది. అవసరాలు తీరుతాయి. కుటుంబంలోని వారికి అనారోగ్య సూచనలు, అంచనాలాన తొందర కనిపించటం,ఇటు అటు పరుగెత్తటం జరిగేమార్గ మున్నది. జాగ్రత్త వహించటం అవసరం గదా ! నూతన వ్యాపారారంభానికి ప్రయత్నించటం, ఈ వార లక్షణంగా భావించి, కృషి చేయండి. స్త్రీలకు:— గోచార గ్రహస్థితి అన్ని విధాలా అనుకూల దాయకం. ధన లబ్ధికి అప్రయత్నసుమార్గము లేర్పడనున్నవి.

ధనుస్సు : ఆలోచించి, చేసిన మీ ప్రయత్నాలకు అంతరాయాలుండవు. ధనలబ్ధి, మనశ్శాంతి, సాటివారి సహాయం, సంఘంలో పేరు అభివృద్ధి చెందటంలాంటి, అనుకూల పరిస్థితులుండగలవు. స్త్రీలకు:—క్రీడారంగంలో, సాహిత్య కళా రంగాలలో అభివృద్ధి సూచక ఫలితములందగలవు. బంధువులతో, మీ ఇంట జరుగగోవు శుభ కార్య విషయంగా గోష్ఠి జరుపగలరు.

మకరం : ఆదాయం వ్యాపార మూలంగానో, కళారంగంవలననో, ఉద్యోగ రీత్యా అయినను అందుకోగలవారం. దూర దేశాన్నుండి, వ్యాపార సంబంధంగా, సుముఖమైన వార్తలందనున్నవి. అధికారులవలన లాభమున్నది. ప్రయత్నించండి. స్త్రీలకు:—రాజకీయంగా అనుకూలత, విలువగల వస్తు సేకరణ, నూతన విషయాలు లాభదాయకమైనవి తెలిసికోవటం సంభవం.

కుంభం : వ్యాపారంలో స్తంభన ఏర్పడనున్నది. అనుకున్న కార్యాలకు విఘ్నాలు కలిగింపనున్నవి. అనుకోకుండా వాదోపవాదాలలో తలదూర్చవలసివస్తుంది. జాగ్రత్త ! ఏదో విధంగా అంటే ముఖ్యంగా, వ్యాపార విషయంలో స్వల్పంగా ఆదాయం సంభవం. స్త్రీలకు:—కుటుంబ భారం, ఉద్యోగంలో యిబ్బందులు, ఆశించిన ఫలం అందక పోవటంలాంటి అనానుకూల విషయాలు చెప్పదగిన వారం.

మీనం : ప్రయత్నాలు సాగుతాయి. మిత్రులు, బంధువుల, అధికారుల ఆదరణ లభించగలదు. వ్యాపార వ్యవహారాలలో అనుకూలత గలదు. ధనం అంది యిబ్బందులు తీరుతాయి. స్త్రీలకు:— ప్రయాణ సూచన కొందరకు, ఉద్యోగప్రాప్తి కొందరకు, క్రీడారంగావకాశాలు కొందరకు చెప్ప దగినవారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

మనమే ప్రభుత్వం

''అది సరే, మిమ్మల్ని ఎక్కడో చూసి నట్లుందే'' అడిగేడు డాక్టర్.

''అవునండీ, నేను ఇందాకట్నించి అదే ఆలోచిస్తున్నాను. గుర్తురావటంలేదు సార్!''

''పోనీ, ఇందాకా మీతో మాట్లాడిన వార్డుబోయ్ గుర్తు ఉన్నాడా ?''

సోమరాజు తల అడ్డంగా ఆడించేడు.

''నాకు మిమ్మల్ని ఎక్కడ చూశానో గుర్తుంది.'' అన్నాడు డాక్టరు.

''ఎక్కడా ?''

''మీ ఆఫీసులో. ఆరుసార్లు మీ ఆఫీసు చుట్టూ, మీ చుట్టూ తిరగటం గుర్తుంది. తిరిగి తిరిగి మీ చేత చీదరింపు చేసుకోవటం గుర్తుంది. ఆ తర్వాత వార్డుబోయ్ 'ఎందుకు సార్ ! నే తెస్తానుగా' అంటూ వెళ్లి ఇరవై రూపాయలు మీకిచ్చి పంచదార కార్డు తీసుకు రావటం గుర్తుంది.''

సోమరాజుకి నోటమాట రాలేదు.

'అవును. ఈ డాక్టరు పదిసార్లు తిరిగితే, పదిరూపాయలైనా ఇవ్వకుండా, పదిసార్లు తిరుగుతున్నాడు' అని అనుకోవటం గుర్తొచ్చింది.

''అందుకే బహుశా మా వార్డుబోయ్ అలా చెప్పేడేమో! మిమ్మల్ని చూడగానే మీకు పాఠం చెప్పమన్నాడు, వద్దన్నాను. అయినా చెప్పేడవ్వమాట. అతని మీద తగినచర్య తీసుకుంటాను. మీరు కాగితం రాసివ్వండి. ఇదిగో, డబ్బు ఉంచండి. కాగితం రాసివ్వండి.''

''వద్దులెండి'' తలొంచుకొని నోట్లు అందుకున్నాడు సోమరాజు.

''వెళ్ళిరండి'' అన్నాడు డాక్టర్.


సోమరాజు వెనక్కి తిరిగేడు.

''వన్ మినిట్. మీరు కొన్ని సెకన్ల క్రితం ఈ హాస్పటల్ని, ప్రభుత్వాన్ని ఎంత తిట్టుకుని ఉంటారో నేను ఊహించగలను. ఆరోజు నేనూ అలాగే అనుకున్నాను. అయితే ప్రభుత్వం అంటే అదేదో యంత్రం కాదు. 'నువ్వు + నేను=మనం.' ఆ విషయం మనం గ్రహించాలి'' అన్నాడు డాక్టర్.

సోమరాజు బిగుసుకుని నిలబడిపోయేడు

నెస్టమ్ శిశువు జీర్ణానికి మంచిది





మీ పాపకు 4 నెలలు వచ్చినప్పటి నుంచి నెస్టమ్ బేబీ సిరియల్ రైస్ ఇవ్వండి. ఇందులో 11 విటమిన్లు, ఇనుము సమృద్ధిగా ఉన్నాయి.

బియ్యం నుంచి తయారయిన సీరియల్ జీర్ణం చేసుకోడానికి సులభమయినది.

నెస్టమ్ ప్రయోజనాలు అనేకం పాలతో నెస్టమ్ యివ్వడం ప్రారంభించండి: పాప పెరుగుతూ వుంటే, ఆహారంలో నెస్టమ్ ఉడకబెట్టిన పండ్లు, పండిన మరియు మెత్తగా చేసిన కాయగూరలు, పప్పులతో పలురకాలుగా ప్రవేశపెట్టండి.

నెస్టమ్®
బేబీ సీరియల్
రైస్

తయారు చేయడం సులభం



ముందుగ మరిగిన వెచ్చని పాలు పోయండి	నెస్టమ్ చేర్చండి కలపండి	తినిపించుటకు తయారు

NESTLÉ

SAA/FSL/N/1863 TEL

సీరియల్

స్పందన

— మంథా వెంకట రమణారావు —

33

(గతసంచిక తరువాయి)

ఓడకి చుక్కాని వంటిది ఇంటికి ఆడది.

ఆ చుక్కాని విరిగిపోయాక కాని దాని విలువ తెలీదు. అమ్మ బతికున్నన్నాళ్ళూ అమ్మ అన్నది ఒక నిజం. ఆ నిజం ఎప్పుడూ ఉంటుంది. ఎక్కడికీ పోదు అనిపించింది చంపాకి— అంతేకాని ఆమె విలువ తెలిసిరాలేదు ఎవరికీ.

అమ్మ తెల్లవారు జామున లేచి పొయ్యి రాజేసి ప్రారంభించేది పని—కాఫీలు, టిఫిన్లు, భోజనాలు, భర్తని ఆఫీసుకి, పిల్లల్ని బడులకీ పంపడాలూ, భర్త ఆర్జించిన దానితో ఇల్లు గడుపుకోడం, అతడి కష్టసుఖాల్లో మెలగడం, కష్టసుఖాలలో తొణకకుండా ఉండి సమభావం కలిగించడం, ఇంట్లో ఎవ్వరికి అస్వస్థత చేసినా ఆత్రంగా, ప్రేమగా వారికి పరిచర్యలు చెయ్యడం...ఇవన్నీ అమ్మ కాక ఎవరు చెయ్యగలిగేవారు? అటువంటి అమ్మ మరి లేకపోయేక తను మాత్రం బతికుండి ఏం లాభం అనిపించింది చంపాకి

కాశీపతి పిచ్చివాడిలా అయిపోయేడు—చంటి పిల్లాడిలా ఏడ్చేడు. తండ్రిని చంపా ఓదార్చ వలసి వచ్చింది. ఈ ముసలి కాలంలో వదలి పెట్టి పోయింది—ఈ వయసులో ఆమె సాహచర్యం ఎంతయినా అతడి కవసరం! యవ్వనంలో భార్య విలువ పురుషుడికి తెలీక పోవచ్చు. ఆమెనొక విలాస వస్తువుగా, పిల్లల్ని కని పెంచే యంత్రంగా, వండివడ్డించే వంట మనిషిగా చూసి ఉండొచ్చు. కాని యాభై ఏళ్ళ వయసు దాటేక, పిల్లలకి పెళ్ళిళ్ళయి ఒక్కరొక్కరూ వెళ్ళిపోతున్నప్పుడు, స్నేహితులు ఒక్కరొక్కరూ దూరమవుతున్నప్పుడు, అన్నదమ్ములూ, బంధువులూ ఎవరి సంసారాలతో వారు కూరుకుపోయి మరి తనని పట్టించుకోనప్పుడు, కొత్త స్నేహితులు, స్నేహాలూ మరిచేసుకుందుకి ముసలితనం అడుగోడగా నిలిచినపుడు భార్య సంజీవినీ పర్వతంలా పక్కని నిలుస్తుంది మగాడికన్న నిజం పురుషుడికి తెలుస్తుంది. ఆమె సహచరిగా, అతడిని అన్ని కోణాలనించీ అర్థంచేసుకున్న మానసిక వైద్యురాలిగా, అతడి గోడు వినే స్నేహితురాలిగా, అతడ్ని ప్రాణప్రదంగా ప్రేమించే ఒకే ఒక వ్యక్తిగా మిగిలిన ఆమె కూడా పోయినప్పుడు ఇంక అతడికి మిగిలిందేమిటి? [illegible] నుంచి లేవడగడానికన్నా, కూతురి ముందయినా, మొహమాటం మనిషి [illegible] ఏదన్నా తినాలని కోరికున్నా చెప్పలేడు [illegible] వేగం వడ్డించేయ్ అని ఎవరికి చెప్తాడు? తనొక ముసలివాడిగా, ఎవరి [illegible] అవమానం పడే వంటివాడిగా [illegible] అనుక్షణం మరొకరికి ఇబ్బంది కలిగిస్తున్న భావం మనసులో వుంటుంది! కాశీపతి పిచ్చివాడిలా అయిపోయేడు. ఆమెను తప్ప మరే స్త్రీ [illegible] ఏనాడూ చూడలేదు. [illegible] భావాలు ప్రదర్శించినా వాటిని ప్రేమ చిహ్నాలుగా స్వీకరించేడు— ఒక్కనాడు [illegible] ఆమెను పరుషంగా ఒక్క మాటన్నా అనలేదు [illegible] [illegible] ఆమె [illegible] [illegible] అంతా [illegible] అటువంటి ఆమె మరి లేదు!

శ్రీను వచ్చేడు. రామం రాలేక పోయేడు కాని వంద [illegible] [illegible] ఖర్చులకని. శ్రీను మొత్తం [illegible] [illegible] కర్మకని రెండు వందలు తండ్రికిచ్చేడు [illegible] [illegible] ఏపాటి? ఇల్లంతా [illegible] [illegible] పోయింది. చంపా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చేసేరు. మిగిలిన [illegible] వచ్చేరు. [illegible] చిన్నాన్నలూ వచ్చేరు [illegible] [illegible] [illegible] ఓదార్చడానికి [illegible], [illegible] వచ్చేరు. [illegible] [illegible] [illegible] దానికి [illegible] [illegible] [illegible] వచ్చింది. ఇంటికి కావలసిన పని, [illegible] [illegible] భారం చంపా [illegible] [illegible] అందరూ [illegible] ఇచ్చేవారూ, ఓదార్చేవారే కాని, ఒక్క [illegible] [illegible] [illegible] చేసేవారు లేరు. డబ్బు [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] చేసేరు కనక?

ఇటువంటి దినాన్నలో [illegible] [illegible], ఒకడే ఒకడు... [illegible] "చంపా [illegible] గారు పోయారు" [illegible] [illegible] [illegible] [illegible] రాగానే లారీ [illegible] [illegible] [illegible]. ఏడుస్తున్న కాశీపతిని, [illegible] తనకి సాధ్యమైనంత [illegible] [illegible]. దహన కాండకి ఏర్పాటు చేసేడు తన స్వంత ఖర్చుతో. శవాన్ని మొయ్యడానికి మనుష్యులు లెరు బంధువులలో. ఉన్న వారికి వయసు మళ్ళడంవల్ల శక్తి లేదు. కులం మనుష్యులని

జరిగిన కథ—14 : చంప నాన్న కాశీపతి చాలీ చాలని జీతంతో ఆ ఇంటిని అలానే నెట్టుకొస్తుంటాడు చంప నాన్నమ్మకి ఓపిక ఉన్నంత కాలమూ చాకిరీ చేయించుకొన్న కొడుకులూ, కూతుళ్ళూ ఆమెకు ఓపిక తగ్గడంతో ఆమెను పోషించటానికి వంతులు వడ్డారు. గతంలో తన కంపాస్ బాక్స్ దొంగిలించిన అప్పారావ్ని తన పుట్టినరోజు అని చెప్పి తన ఇంటికి నాన్న చెప్పగా ఆహ్వానిస్తుంది చంప. అనుకోకుండా అనేకమైన ఖర్చులు నెత్తిన పడడంతో ఇల్లు అమ్మగా వచ్చిన తన వాటా మొత్తం ఖర్చు పోతుంది. ఈలోగా చంపా పెద్దమనిషయి కూర్చుంటుంది. రామంని వైజాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పిస్తాడు నాన్న. చంపా కాలేజీలో చేరుతుంది. తాము చేసుకున్న పెళ్ళి ఒప్పందం ప్రకారం లాయర్ ప్రకాశరావు శ్రీనుని మెడికల్ కాలేజీలో చేరేట్లు చేస్తాడు. రామం, లక్ష్మీలు ప్రేమించుకొంటారు. రామం, లక్ష్మిల పెండ్లి అయిన తరువాత వాళ్ళు హనీమూన్ యాత్రకి వెళ్ళి తిరిగి వస్తారు. తను చదువుకున్న స్కూల్లోనే ఉపాధ్యాయినిగా చేరుతుంది చంప. శ్రీను, మీనాక్షిల పెండ్లి ఆడంబరంగా జరిగి పోతుంది. లక్ష్మి రామం దగ్గరికి చేరుకొంటుంది. రామం లక్ష్మిని పెళ్ళి చేసుకున్నాడన్న నిజం తెలిసిన అమ్మ నిద్ర మాత్రల ప్రభావంతో ప్రాణం పోగొట్టుకోగా, చంపా కుమిలి పోతుంది.

అప్పారావు తీసుకొచ్చేడు. కట్టెలు లారీలో వడేంచి మోయించేడు ఇంటికి బంధువులు రావడం ప్రారంభించగానే కావల్సిన వస్తువులు తనే కొనితెచ్చి వారి ఇంట పడేసేడు

చంపా అంది దహనకాండ ముగిసిన మర్నాడు.. "అప్పారావ్! నీ కెంతో శ్రమ కలిగిస్తున్నాం . కాని తప్పదు !"

"అదేమిటి చంపా ! స్నేహితులుండి మరి లాభం ఏమిటి ?"

"మవ్వు మా గురించి చేసిన ఖర్చు ప్రతీ ఐటమూ కాగితం మ్మీద రాసి ఉంచు. ఇటు వంటి సమయాల్లో అయ్యే ఖర్చంతా మేమే భరించాలి !"

"సరేలే చంపా ! మాష్టారి పరిస్థితి గమనించు ! ఏమీ బాగోలేదు అతని సంగతి!"

"అమ్మ లేకపోతే నాన్న క్షణకాలమన్నా స్థిమితంగా ఉండలేరు!"

"మీరింక శ్రీను దగ్గరికి, విశాఖపట్నం వెళ్ళిపోతారా ?"

"నాన్న ఎవరింట్లోనూ ఉండలేరు. ఈ యింటికీ, స్వతంత్రంగా ఉండడానికీ అలవాటు పడిపోయేరు. కోడళ్ళ అజమాయిషీలో ఉండలేరు !" విచారంగా అంది చంపా.

కర్మకాండ ఆఖరి రోజునాడు సంతర్పణ అన్నీ ముగిసే వరకూ రోజూ అప్పారావు వచ్చి శ్రీనుతో సంప్రదించి కావల్సిన సహాయం చేస్తూనే ఉన్నాడు. అప్పారావు ఇంతగా కలగ జేసుకోడం శ్రీనుకి ఇష్టం లేకపోయినా, అతడు చంపాతో అంత చనువుగా మాట్లాడ్డం రుచించక పోయినా, దహన కాండ ముగిసాక తప్పుకున్న మామగార్ని ఊతగా తీసుకుందుకి మొహమాటం వేసి అప్పారావుని వాడుకోవలిసి వచ్చింది.

బంధువులంతా ఒక్కరొక్కరే వివరి ఊళ్ళు వారు పోయేరు – శ్రీను ఒకనాడు, ఎంతో అయిష్టంగా అన్నాడు "నాన్నా ! నువ్వూ చంపా ఇంక నా దగ్గర ఉండండి !" అని – దగ్గరే ఉన్న మీనాక్షి ముఖం వర్ణ బడింది. ఆమె ఏమీ అనలేదు.

కాశీపతి ఏ భావమూ లేకుండా చూసి ... "ఎందుకురా మీ కిబ్బంది ! ఈ ఊరూ, ఈ ఇల్లూ వదిలి ఎక్కడికి పోగలనురా ? ప్రతి క్షణం మీ అమ్మ అడుగుల సడి నాకీ ఇంట వినిపిస్తూనే ఉంటుంది – దాని మాటలు వినిపిస్తూనే ఉంటాయి !" అన్నాడు.

మరి శ్రీను ఒత్తిడి చెయ్యలేదు – ఆ రాత్రి శ్రీనుని మీనాక్షి దుయ్యబట్టింది – "చూడండీ ! ఆ ముసలాయన్ని తెచ్చి నా నెత్తిమీద కెక్కించకండి ! నేను చాకిరీ చెయ్యలేను ! అంతేకాదు నాకు స్వతంత్రం ఉండదు – ఇంట్లో ఒక పోలీసు ఇన్స్పెక్టరు కూర్చున్నట్టే ఉంటుంది ! మీ కంత తండ్రి ప్రేమ ఉంటే నెలకో పదో పాతికో పంపండి? ఎవడో గంతకి తగ్గ బొంత అని ఓ గుమాస్తానో, టైపిస్టునో మూడు నాలుగు వేల కట్నంతో చూసి మీ చెల్లికి పెళ్ళి చేసేండి – ఆ ఇల్లు కాస్త బాగుచేసి అమ్మితే ఇరవై వేలు వస్తుంది – అందులో కొంత పెళ్ళికి ఖర్చుచేసి మిగతాది మీరు కారు కొనడానికి వాడండి...మీ తండ్రి, కూతురు దగ్గరే ఉండేలా చూడండి !"

శ్రీనుకి ఆమె మాటలు బాధ కలిగించ లేదు సబబుగానే తోచేయి. మర్నాడు తండ్రి ఒక్కడూ ఉండగా ఇంటి సంగతి ఎత్తేడు ... "నాన్నా ! చంపాకి సంబంధం చూస్తాను బాధపడకు ! విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఓ అబ్బాయున్నాడని విన్నాను– బి ఏ పాసై – క్లర్క్‌గా పనిచేస్తున్నా మంచి సాంప్రదాయమైన కుటుంబంలోని



వాడు — మూడు నాలుగువేలు కట్నం సరిపోతుంది — పెళ్ళికి రెండువేలు ఖర్చు — ఈ ఇంటికి కాస్త మరామత్తులు చేయించి అమ్మేసే ..."

"ఈ ఇల్లు అమ్మే ప్రశ్నేలేదురా శ్రీనూ వేము బతికున్నన్నాళ్ళూ! వీధిలో అడుక్కుంటాను కాని ఈ ఇల్లు అమ్మను!"

"మరి నాన్నా ... చంపా పెళ్ళి ?"

"చంపా పెళ్ళికి ఈ ఇల్లే అమ్మాలా శ్రీనూ ? ఇంత ప్రయోజకులయ్యేరు ఈ ఇంటినీడనే! ఈ నీడని పోగొట్టుకుంటే మా కింకేం మిగుల్తుందిరా ? చెట్టునించి పుట్టిన విత్తనం మళ్ళా చెట్టయి నీడ నిస్తుంది. తండ్రికి కొడుకులూ అంతే — వారికా శక్తి లేకపోతే తప్పుకోవాలి తప్ప తమకి నీడనిచ్చిన చెట్టునే కూల్చేస్తాం అనడం సబబు కాదురా బాబూ! చంపా పెళ్ళి అదే ఔతుంది! నువ్వు చింత పడకు!" అన్నాడు కాశీపతి.

ప్రకాశరావు భార్య రాధమ్మ ఒకనాడు రాత్రి ఏకాంతంగా భర్తతో అంది ... "నక్షత్రదోషం ఉండగా పుట్టేడు మనవడు! తల్లిగండం అంటే బెంగ పడ్డాను! ముసలమ్మని పట్టుకపోయింది! మన రెండో పిల్లకేమన్నా సంబంధాలు చూడండి!"

"అంత సులభమనేం ? మీనాక్షి కనుక తే చవగ్గా డాక్టరు దొరికేడు కాని ... మరో డాక్టర్నో, ఇంజనీర్నో సంపాదించాలంటే కట్నం, పెళ్ళి ఖర్చులూ కలిపి ముప్ఫయి వేలపైనే ఔతుంది!"

"ఔతుంది మరి! ప్రాక్టీసు ఏమీ లేకపోయినా మన పెద్దవాడి పెళ్ళికి పదిహేను వేలు కట్నం మనం పుచ్చుకున్నాం కామా?"

"వాళ్ళు ప్రాక్టీసులేని ప్లీడరుకి పిల్లనిచ్చేరంటే ? నా ప్రాక్టీసు చూసి మన ఇంటికి కోడల్నిచ్చేరు!"

"మీరు మరీ చెప్తారు! రెండోవాడికి మంచి సంబంధం చూడండి ... కాస్టింగ్ పాసయ్యేడు...బికాం ... బిఎల్...ఇరవైవేలు కళ్ళకద్దుకొని ఇస్తారు...ఆ కట్నం ఇక్కడ ఒప్పగించ వచ్చు!"

"సరే చూద్దాం! ... కాశీపతి అట్టే కాలం బతకడు...ఆ చంపా మన శ్రీను మెడకి చుట్టుకొనేలా ఉంది చూడగా! ఆ పెళ్ళిఖర్చు పది పదిహేనువేలు అల్లుడెక్కడ్నించి తెస్తాడో ?"

స్పందన

"ఇల్లుందిగా ?"

"దానిమీద అంత అప్పుంది! అల్లుడు నన్ను అడుగుతే ఏం చెప్పమంటావు ?"

"అల్లుడూ...అల్లుడూ అంటూ ఎంత ఖర్చు చేసేరో లెక్క వెయ్యండి — చదువు ఖర్చు మీదే ... చదువయ్యాక ప్రాక్టీసుకి సామాన్లకి మదుపు మీదే...వెయ్యో రెండు వేలో ఇచ్చి మరిలేదని చెప్పేస్తేపోయె! ఇంక మీనాక్షి గురించి పట్టించుకోకండి ... తక్కిన పిల్లల సంగతి గమనించండి!"

"సరే! నీ ఇష్టమే కానీ!"

* * *

కృషీవలుడు!

కాగితం నా పొలం
కలం నా హలం
భావం నా బీజం
లేఖనం జలం
ఆవేదన ఎరువు
మస్తిష్కం ఋతువు
కవిత నా పంట
జనం నా కుటుంబం.

— పెదగాడి సూర్యప్రకాశరావు

ఇల్లు బోసిగా ఉంది — కళా కాంతులు పోగొట్టుకున్న అమావాస్య ముందు చంద్రుడిలా ఉంది. చంపా స్కూలుకి వెళ్తోంది వస్తోంది. ఇంట్లో పనులన్నీ తనే చేసుకుంటోంది. తెల్లవారుఝామునే లేవడం, స్నానం చేసి కాఫీ కలిపి నాన్న కివ్వడం, తరవాత వంట ప్రారంభించి, పూర్తి చేసి నాన్నకింత పెట్టి, తను తిని స్కూలుకి వెళ్ళడం—సాయంత్రం తిరిగి వచ్చేక టీ కాచి తండ్రికిచ్చి, మళ్ళా వంట ప్రయత్నం—రాత్రి భోజనం ముగిసేక హరికేన్ దీపం ముందు క్లాసు పిల్లల పుస్తకాలు దిద్దడం — అలసిపోయి పడుకోవడం...నిద్ర పట్టినంతసేపు పట్టదు తెల్లవారిపోడానికి! మళ్ళాఅదే పని...

34

డొనేషన్ కడితే సీటు దొరికే ఒక మెడికల్ కాలేజిలో, పదివేలు డొనేషన్ కట్టి తమ్ముడు రంగడికి సీటు సంపాదించి పెట్టి జాయిన్ చేసి అప్పారావు తిరిగి వచ్చేసరికి రాత్రి పది గంటలయింది. కారుంది కాబట్టి అమ్మనీ చెల్లెళ్ళనీ కూడా ఆ ఊరు తీసుకెళ్ళేడు అక్కడొక మంచి సంబంధం చెల్లెలుకుందని విని. ఆ కుర్రవాడికి చదువు అబ్బలేదు. నాలుగో ఫారంతో సరి — కాని వ్యవసాయంలో మంచి ప్రావీణ్యత ఉంది. ఆ కుటుంబానికున్న యాభై ఎకరాల పొలాన్ని చూసుకుంటున్నాడు — అది ఉమ్మడి కుటుంబం—అమ్మా, నాన్నా, అన్నదమ్ములూ, ఇద్దరు చెల్లెళ్ళూ...ఇలా ఆ ఇంట డజను మందున్నారు- తమ కులంలో చదువుకున్న అబ్బాయి దొరకడం కష్టం అని తెలిసిన అప్పారావు ఈ సంబంధం సెటిల్ చేద్దామనుకొని వెళ్ళేడు—కాని ఆ ఉమ్మడి కుటుంబాన్ని, ఆ ఇంట్లో పనిని చూసాక మనసు మార్చుకొని వచ్చేసేడు.

"ఇంతకన్న తనంతట తాను ఏ ఫ్యాక్టరీలో నన్నా పనిచేసుకుంటున్న కుర్రాడి కివ్వడం నయం!" అన్నాడు తల్లితో. తమకి దూరపు చుట్టాలక్కడుంటే వారింట బస పెట్టేరు.

కట్నం ఇరవైవేల వరకూ తను ఇవ్వగలడు—బాగా పెళ్ళిచెయ్యగలడు—బెంగెందుకు అనుకున్నాడు. కాని తల్లి రోజూ ముందు కూతురు పెళ్ళి, తరవాత అప్పారావు పెళ్ళి గురించీ కొరుక్కుతింటూ ఉండడం వల్ల, తన పెళ్ళి ఏమయితేనేం ముందు చెల్లెలు పెళ్ళి చేసెయ్యాలని అనుకున్నాడు.

ప్రయాణం నించి తిరిగి వచ్చాక స్నానం చేసి, భోజనం చేసి పడుకొనేసరికి నిద్ర పట్టేసింది. రాత్రి పన్నెండు గంటలకి అదే పనిగా ఎవరో తలుపు కొడుతున్నట్టు అనిపించి, వీధి గదిలో పడక గది ఏర్పరుచుకున్న అప్పారావుకి తెలివొచ్చింది. మద్రాసు లోడుతో వెళ్ళిన డ్రయివరు తిరిగొచ్చి డబ్బు తనకి అప్పగించడానికి తలుపు కొడుతున్నాడేమో అనుకున్నాడు. లారీలతో లోడ్లు మోసినందుకు అద్దెని పార్టీలనించి చెక్కురూపంలో కాక నగదు రూపాన తీసుకుంటాడు



డాక్టరుగారూ! మా బొమ్మ పాపాయికి వంట్లో బాగాలేదు. కొంచెం చెక్ చేసి చెప్పండి సార్.
జ్వరంలాంటిదేంకాదు. కడుపులో నేట్రబుల్. ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ ఇవ్వండి. తగ్గిపోతుంది
ఇది వర్షాకాలం కదా డాక్టర్. ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ ఇవ్వవచ్చా?
దానికేం? ఎండాకాలమైనా, వర్షాకాలమైనా చలికాలమైనా ఏకాలమైనా సరే, పిల్లలకు కడుపులో ఎలాంటి ట్రబుల్ వచ్చినా ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ ఇవ్వండి.
IMPORTANT TO MOTHERS
WOODWARDS CELEBRATED
"GRIPE WATER"
INFANTS' PRESERVATIVE,
FOR THE DISORDERS OF CHILDREN VIZ:
100 ఏళ్ళుగా మాతృలోకం విశ్వసించినది
ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్

స్పందన

అప్పారావు. అందువల్ల ఇన్‌కమ్ టాక్స్ చాలా మిగుల్తుంది. వచ్చే ఆదాయంలో యాభై శాతం మాత్రం రిటర్న్‌లో చూపడం జరుగుతుంది. ఈ కిటుకులన్నీ చూసుకుందుకి ప్రకాశరావు ప్లీడరు రెండో కొడుకు కృష్ణ ఉన్నాడు.

తలుపు తెరవగానే ఎదురుగా నిల్చున్న చంపాని చూసి కంగారు పడ్డాడు. చంపా ముఖంలో ఆందోళన, భయం, బెదురు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అప్పారావుని చూడగానే ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"ఏమయింది చంపా ?" ఏదో ఆకస్మాత్తుగా జరిగిందని గ్రహించి అన్నాడు అప్పారావు.

"ఉన్నట్టుండి నాన్న అదోలా అయిపోయేరు ! భోజనం చేసి నిద్రపోయిన మనిషి ఒక్కసారి లేచి కూర్చొని 'చంపా ! ఊపిరి ఆడ్డం లేద'న్నారు. నేను గుండె రాసేను... లాభం లేకపోతోంది ... నాన్నని విశాఖపట్నం తీసుకవెళ్దాం వెంటనే నీ కారులో ... నీకు శ్రమిస్తున్నాను అప్పారావ్ ... కాని నాన్న పరిస్థితి అలా ఉంది ... !"

అప్పారావ్ వెంటనే లోనికి వెళ్ళి బట్టలు మార్చుకున్నాడు. తల్లిని పిలిచి సంగతి చెప్పి తలుపు వేసుకోమని కారు స్టార్ట్ చేసేడు. "డాక్టర్‌ని కేకేసేవా ?" కారులో చంపా కూర్చున్నాక అడిగేడు ...

"లేదు ! ఏం చెయ్యడానికీ తోచలేదు. పక్కింటి వాళ్ళని లేపి, నాన్నని చూస్తూ ఉండమని ఇలా పరుగెత్తుక వచ్చేను !" కన్నీరు కారుస్తూ చంపా చెప్పింది.

"డాక్టర్ సూర్యారావుని కేకేసుక వెళ్దాం చంపా ! వెంటనే వైద్యం జరిగాక కాని వైజాగ్ తీసుకెళ్ళడాని కవదు ..." అంటూ డాక్టర్ సూర్యారావు మేడ ముందు కారాపి తలుపు కొట్టేడు అప్పారావు. అర్థరాత్రి పిలుపులకి అలవాటుపడ్డ డాక్టర్ సూర్యారావు ఎప్పుడూ పూర్తిగా నిద్రపోవడం అంటూ ఉండదు. వినుక్కోకుండా, పిలుపు రాగానే నిముషాలమీద పేషెంటుని చూడ్డానికి వస్తాడు కాబట్టే, ప్రాక్టీసు పెట్టిన ఐదేళ్ళలో ఊళ్ళోని డాక్టర్లందరిలోకీ ప్రథముడయ్యేడు.

"ఏం అప్పారావ్ ? ఏమయింది ?" అని అడిగాడు...అప్పారావుని, అతడి పక్కనిల్చున్న చంపానీ అయోమయంగా చూస్తూ -

"కాశీపతిగారికి బాగులేదండీ. ఉన్నట్టుండి ఊపిరి తీసుకోడం కష్టమయింది - చంపా అంటోంది అవసరం పడితే వైజాగ్ తీసుకవెళ్దామని.. "

"అక్కడ శ్రీను అన్నయ్య అన్నీ చూసుకుంటాడు డాక్టర్‌గారూ! నాకేం చెయ్యడానికీ పాలు పోకుండా ఉంది...!" చంపా ఏడుస్తూ అంది.

"ఏం ఫరవాలేదు...నే చూసుకుంటాను అప్పారావ్...! శ్రీనుకీ మధ్య ఫోన్‌లో చెప్ప కూడదూ ? శ్రీనుకి ఫోనుంది కదమ్మా ?"

"ఉంది డాక్టర్‌గారూ! కాని అన్నయ్య ఇక్కడికి వచ్చేలోగా మనం నాన్నని అక్కడికి తీసుకవెళ్ళి పెద్దాసుపత్రిలో జాయిన్ చెయ్యొచ్చు !"

"అదీ పాయింటే ! ముందు ఆయన పరిస్థితెలా ఉందో చూశాక నిర్ణయించ వచ్చు ఏం చేసేదీ !"

అప్పారావు కారులో చంపా ఇంటికి చేరేసరికి ఇరుగు పొరుగు వారంతా ఇంట్లో ఉన్నారు. ఊపిరాడక కాశీపతి మంచంమీద కొట్టుకుంటున్నాడు.

డాక్టర్ సూర్యారావు వచ్చిరాగానే, అందర్నీ గదిలోంచి బయటకు వెళ్ళమని చెప్పి, తన బ్యాగ్‌లోంచి ఇంజక్షన్ తీసి, సిరంజ్‌లో ఎక్కించి పొడిచేడు - గుండెమీద రెండు చేతులతోనూ నొక్కి, ఎముకలు విరిగిపోతాయా ! అన్నంత బలంగా ఆర్టిఫిషల్ మసాజ్ ఇచ్చాడు అలా పది నిముషాలిచ్చాక కాశీపతి కాస్త కుదుట పడ్డాడు.

"అప్పారావ్ ! వెంటనే నా క్లినిక్‌కి వెళ్ళి ఈ చీటీ చూపి నర్సుని ఆక్సిజన్ సిలిండర్‌తో రమ్మను నీ కార్లో !" ఆదేశించేడు డాక్టర్ సూర్యారావు.

అప్పారావు పది నిముషాల్లో సిలిండర్ తోనూ, నర్సుతోనూ వచ్చేడు. ఆక్సిజన్‌ని రబ్బరు ట్యూబ్ ద్వారా ముక్కులోంచి కాశీపతికి తగిలించేరు. అతడి స్థితి కొద్ది సేపట్లో మెరుగు పడ్డట్టు కనిపించింది. ఊపిరి తీసుకుందుకి ఆయాసం తగ్గింది. నర్సుని అక్కడుంచి, ప్రస్తుతానికి ఫరవా లేదని, ఉదయం ఏడు కల్లా తాను వచ్చి మళ్ళా చూస్తానని చెప్పి డాక్టర్ సూర్యారావు వెళ్ళిపోయేడు.

సామాన్యుని సణుగుడు

యావద్భారత వివిధ్ భారతీ...

ఆకాశవాణి మీద
మళ్లీ పడకతప్పటం లేదు
గుంటూరు విజయవాడ
అక్కడ జంట నగరాల

జనాలకి మాత్రం చెవిన
పడే ంబా వివిద్భారత
వాణి లో యావద్భారత
వాణిజ్య ప్రకటనల
రద్దీ చూస్తుంటే ఎవడన
గలడు ? దేశంలో
అధిక ధరల మూలంగా
వ్యాపారం సాగటం

లేదని ? అనిపిస్తుంది —
పాటకీ పాటకీ మధ్య
పదికి మూడో, నాలుగో
తక్కువగా ప్రకటన్లు
వీటికి అను పల్లవిగా
గవర్నమెంటోరి సొంత
ప్రవచనాల ప్రసారాలు
ఐనా చాలటంలేదు!

జనరంజని ప్రత్యేకం
అంటే 'చిత్రవధ'కి
చక్కని పేరు పెట్టి
ప్రసారం జేయడం అని అర్థం!

పాటల పిచ్చోళ్లు
తెనుగువాళ్లు — పాటల
బాణీల కన్నా వాటి వచ్చి
"సాహిత్యం!" వినాలని
ఉవ్విళ్లూరే
సాహిత్య పిపాసువులు
అఖిలాంధ్ర జనులు

అందుకే కొన్ని సూచన
లిద్దాం వివిద్భారతి
ఆంధ్ర కేంద్రాల వాళ్లకి —
ఈ ప్రకటనల హోరంతా
ఇంచక్కా "ఏ"
కేంద్రాలకి 'షిఫ్టు'
చెయ్యండి — అప్పుడు
ఈ 'కికం కిక్కివ్ కిక్కివ్ ...'
'ట్రింగ్ ట్రింగ్ టింగ్‌గ్‌లు ...'
అందరు శ్రోతలు
ఎంచక్కా విని తరిస్తారు!

పైగా బిజినెస్సో...
మూడు పూలకి తొమ్మిది
లేదా సరి కాయుఽవుతుంది !!

ఇక వైజాగ్‌లో
కడపలో హైద్రాబాద్‌లో
మూడు కేంద్రాలున్నాయి
వాటిని 'బి' కేంద్రాలు
చేస్తే "ఏ" కార్యక్రమాలు
అన్ని 'బి' కేంద్రాల ద్వారా
అక్కడక్కడ వాళ్లకే
తాజాగా వినిపించొచ్చు!

దాంతో తలనొప్పి ప్రజా
స్వామ్య పద్ధతిన జనా
లంతా పంచుకోవచ్చు!

అయితే కొన్ని షరతులున్నాయి
సామాన్య శ్రోతల కోర్కెలున్నాయి
పాటకీ పాటకీ మధ్య
తలనొప్పి ప్రకటన్లు
ముచ్చటగా మూడుకన్న
ఎక్కువొద్దు —
అట్లా పెడితే 24
గంటలూ చాలదా? —
పర్వాలేదు ఆరు నుంచి
మర్నాటి ఆరు దాకా
పెట్టుకోండి మనో
రంజని కార్యక్రమాలు !
'రవి' అస్తమించని
ప్రసారాలని చెప్పుకోవచ్చు !
ఇంత వ్యాపారం కేవలం
ఆంధ్ర ప్రజానీకం చెవుల
ఓపికమీద చేసు
కుంటున్న ఏలినవారికో
చిన్న మనవి వుంది ! —

రేడియో లైసెన్సులను
పూర్తిగా రద్దు చెయ్యండి
రేడియో వున్న
వాళ్లందరికీ సగం
రేటుకే బ్యాటరీలు రేషన్
'కార్డు' పెట్టైనా సరే
సప్లయి చేయించండి !
అనౌన్సర్‌లకి బోనస్
లివ్వండి, లిజనర్స్‌కి
డైరీలు క్యాలండెర్‌లు
గ్రీటింగ్ కార్డులూ
అప్పుడప్పుడూ పంపండి !

ఏం ? ఎందుకు చెయ్యలేరు ?
వూపిరి సలపనన్ని
ప్రకటనలు — వాటిమీద
పులిమీద పుట్రలా
గవర్నమెంటువారి
సొంత డబ్బా
సెల్ఫ్ బాకాలు !

ఇవన్నీ ఎందుకు
వింటున్నాడు ? నగటు
ఆంధ్ర మహాజనుడు ?
'నా మీద నా చెవుల
శ్రమమీద నువ్వు
వ్యాపారం చేసుకుంటూ ?'
'నేను ఏమైనా ఇమ్మంటే
మూతి ముడుమకుంటూ'
అంటే శ్రోతలొప్పుకోరు ...

పాటకీ పాటకీ మధ్య
'ఎడం' యింతగా వద్దు
పిల్లకీ పిల్లకీ
మధ్య ఏలినవారు
విధించినంత "ఎడం" అంతగా
ఉంటూవుంటే "నైమంగా"

పాటకీ పాటకీ మధ్య
'ఎడం' ఎంత తక్కువుంటే
అంత మంచి వ్యాపారం
వస్తుందని యావద్భారత
వివిద్భారతి వాణిజ్య
ప్రసారాల వారికి ఇందు
మూలంగా తస్మాత్ జాగ్రత్త !
జాగ్రత్త !!

[పి రా జీ]

డాక్టర్‌ని పంపి వచ్చేక చంపాతోపాటే అప్పారావు కూర్చున్నాడు – పేషెంటుకి ఇబ్బంది కలిగించకుండా ముందు గదిలోకి వెళ్లేరు – "పొద్దున్నకి మెరుగుపడుతుంది చంపా!" ఓదార్చేడు అప్పారావు.

"మెరుగుపడాలనే వెయ్యి దేవుళ్లకి మొక్కుకుంటున్నాను! చిన్నప్పట్నించీ నాన్న నా జీవితంతో ముడిపడిపోయి ఉన్నారు!" చంపా కన్నీళ్లు తుడుచుకుంది.

"నా కింకా మాష్టారితో మొదటిసారి మాట్లాడడం జ్ఞాపకం ఉంది -- నీ పుట్టింరోజుకి పిలిచేవు గుర్తుందా ? కంపాస్‌బాక్స్ కథ ?"

"నాన్నెప్పుడూ అందరిలోనూ మంచినే చూస్తారు... ఎప్పుడూ ఒకరి గురించి చెడుగా అనడం నేను వినలేదు! తనకున్నది ఒకరికివ్వడం తప్ప తిరిగి వాళ్లదగ్గర్నించి ప్రతిఫలం కోరడమూ ఎప్పుడూ లేదు!" చంపా అంది.

"మాష్టారు చాలా పెద్దమనిషి!" కాస్త సేపూరుకొని అప్పారావు లేస్తూ అన్నాడు... "శ్రీనుని వెంటనే రమ్మని ఫోన్ చేసివస్తాను — ఎక్స్చేంజ్‌కి వెళ్లి అక్కడ్నించి చేసేస్తాను, వేగం లైన్ దొరుకుతుంది — ప్రకాశరావుకి చెప్పమంటావా ?"

"వాళ్ళు, నిద్రలోంచి లేపినందుకు విసుక్కుంటారు — తెల్లారేక పిలవొచ్చు..."

"రామంకి కేబిల్‌గ్రామ్ ఇచ్చేదా చంపా ?"

"ఏమని ?"

"వెంటనే రమ్మని ?"

చంపా ఆలోచించింది — నాన్న పరిస్థితి ప్రమాదకరమే కాని ఆశ ఏమాత్రం లేదనుకుందుకి ఆమె కిష్టంలేదు — అలా అని రామంకి తండ్రిని చూడాలని ఉంటే రావడం ఆపడమూ ఇష్టంలేదు— "రేపు ఒక రోజు చూసి, పరిస్థితి మెరుగుపడనప్పుడు కేబిల్ ఇవ్వొచ్చు..."

ఆ మాట ఇంకా చంప అంటూ ఉండగా నర్స్ పరుగున వచ్చి, "డాక్టర్‌గార్ని పిలుచుకరండి వేగం...! పేషెంట్ ఈజ్ కొలేప్సింగ్!" అంది.

చంపాకి కాళ్ళూ చేతులూ వణుకుపట్టుకుంది — కాళ్లకింద భూమే ఊడిపోతున్నట్టయి, తండ్రి ఉన్న గదిలోకి పరుగుతీసింది — అప్పారావు ఆమెని అనుసరించకుండా డాక్టర్ కోసం వెళ్లేడు — నర్స్ కాశీపతి గుండెని మేసేజ్ చెయ్యసాగింది ఆందోళనగా!

ఐదు నిముషాల్లో డాక్టర్ సూర్యారావు తిరిగి వచ్చేడు — అంతవరకూ అసలు సంగతి చెప్పని నర్స్ అంది... "డాక్టర్‌గారూ! ఊపిరి ఆగిపోయింది! ఆర్టిఫిషల్ హార్ట్ మేసేజ్ చేసినా లాభం లేకపోయింది!"

డాక్టర్ సూర్యారావు ఊరుకోకుండా తనూ ప్రయత్నించేడు పది నిముషాలు — ఆగిపోయిన గుండెని మళ్లా నడిపించడానికి — కాని అరవై ఏళ్లకి పైగా ఒక క్షణమన్నా నాగా లేకుండా పనిచేసిన గుండెకాయ ఆగిపోయాక మరి లేచి నడవలేక పోయింది.

డాక్టర్ సూర్యారావు తన ప్రయత్నాలన్నీ చేసి, లాభం లేకపోగా నిట్టూర్చి అన్నాడు... "సారీ చంపా! ఇంక మనిషి చెయ్యగలిగిందేమీలేదు!"

సర్స్ ఆక్సిజన్‌ని ఆపి, ట్యూబులు డిస్‌కనెక్ట్ చేసింది —

చంపాకి కాలం నిలిచిపోయినట్టయింది — ఒళ్లంతా ఒక్కసారి జూమాలుమని షాక్ తిని, చల్లబడిపోయినట్టయింది — తండ్రి పక్కని మంచం మీద కూర్చొని ఆ నిర్జీవమైన ముఖంలోకి స్థాణువులా చూస్తూ ఉండిపోయింది — అప్పారావు సానుభూతి వచనాలూ, డాక్టర్‌గారి మాటలు ఆమె చెవిని పడటంలేదు — ఆ శరీరంలో లేకపోయినా, ఆ గదిలో అక్కడే ఉన్న తండ్రి ఆత్మతో ఆమె స్పందన పొందడానికి ప్రయత్నించింది — తండ్రి తనకింక లేడన్న నిజం నమ్మశక్యం కాలేదామెకు — తనకింకా చెప్పవల్సిన ఎన్నో సంగతులు చెప్పకుండా, తను పోయాక ఎవరి ఊతతో, ఏ ఆత్మబలంతో తను బతకాలో ఆదేశించకుండా తనని అంతగా ప్రేమించిన నాన్న ఎలా పోగలరు?

చంపా పరిస్థితి గమనించిన డాక్టర్, ఆమె షాక్ తిన్నదని గ్రహించి, పంచీ విప్పి, వళ్లా సిరంజ్ తీసి ఇంజక్షన్ ఎక్కించి చంపాకి ఇచ్చి... "సర్స్! చంపాని పక్కగదిలో పడుకోబెట్టు! అప్పారావ్, నువ్వు వెంటనే శ్రీనుకి ఫోన్ చేసి ఉన్నపళాన రమ్మను... శాంతమ్మకీ, ప్రకాశరావుకీ కాశీపతి పోయినట్టు చెప్పు — చంపా షాక్‌లో ఉంది — సెడెటివ్ ఇచ్చేను... మూడు నాలుగ్గంటలు నిద్రలోంచి లేపకండి!" అంటూ బాగ్ పట్టుక బయటికి నడిచేడు.

35

విశాఖనించి శ్రీను కారులో వచ్చేడు కుటుంబంతోసహా — అతడు రావడం తండ్రికి దహన సంస్కారం అంత్యక్రియలూ చెయ్యడానికే ఉపయోగపడింది. అతడు చదివిన వైద్య విజ్ఞానం తండ్రికోసం ఒక పిసరైనా ఉపయోగపడలేక పోయింది — బతికుండగా తండ్రికి ఏవిధంగానూ సాయపడలేని కొడుకు, తండ్రి పోయాక ఆ కట్టెను పట్టుకొని ఏడ్చేడు చంటిపిల్లాడిలా — వచ్చినవారూ, ముఖ్యంగా మామగారైన ప్రకాశరావూ శ్రీనుని ఎన్నో విధాల ఓదార్చేరు — శ్రీను దుఃఖం తెచ్చిపెట్టుకున్నది కాదు... నిజమైనదే... తండ్రి మీద అతడికెంతో ప్రేమ — అలానే తండ్రికీ తనమీద ప్రేమ ఉందని భావించేడు — ఆ భావనవల్ల, తన బాగుకోసం తండ్రీ, తల్లీ తక్కిన కుటుంబం ఎన్ని కష్టాలయినా భరించక తప్పదన్న నమ్మకం అతడిలో ఏర్పడింది — ఆ నమ్మకంలో అతడికి తప్పు కనిపించ లేదు! ఎన్ని వేలు వచ్చినా, అన్ని వేలుకి తగ్గ ఖర్చూ ఉండగా తండ్రికి ఎర్రని ఏగాణీ పంపలేనందుకు ఎన్నోసార్లు తన బాధని వ్యక్తంచేసేడు శ్రీను... "ఫరవాలేదురా! నువ్వూ, నీ భార్యా పిల్లలూ సుఖంగా ఉండండి! అంతే చాలు!" అన్న కాశీపతి మాటలు ఎంతో సంతోషం కలిగించేవి శ్రీనుకి — మనసులోంచి బరువు, గిల్టీ ఫీలింగు పోయేది — "నాన్న అర్థం చేసుకోగల మనిషి! నాన్నకి తనంటే ఎంతో ఆపేక్ష!" అనుకొనేవాడు!

స్పందన

అందువల్ల వచ్చిన బంధుమిత్రులందరూ ఎన్నిసార్లు పరామర్శించినా అన్నిసార్లూ కన్నీరు ధారాళంగా కార్చేడు శ్రీను —

కట్టెమీద తండ్రిని తీసుకపోయే సమయానికి ఆరు గంటల నిద్ర తరవాత లేచింది చంపా — చంపాని చూడగానే శ్రీను మరింత ఏడ్చేడు — ఆమె కన్నీరు తుడుచుకుంటూ... తిరిగి అన్నని ఓదార్చ వలసివచ్చింది — "ఏంచేస్తాంరా చిన్నన్నా! అమ్మ పోయాక మరి నాన్న గుండె దెబ్బతింది! ఏ క్షణం మనల్ని వదిలిపోతారో అని ప్రతి క్షణం నాకు బెంగగానే ఉండేది!" కాని తండ్రిని తీసుకపోయే సమయానికి ఆమె మరి అదుపులో దుఃఖాన్ని ఉంచుకోలేక, కట్టెమీదపడి తండ్రి శవాన్ని వదల్లేదు — వెక్కి వెక్కి ఏడుస్తూ మరి ఇక్కడ లేని తండ్రిని తిరిగి వచ్చిమని పదే పదే కేకపెట్టింది —

ప్రేయసీ!

ప్రేయసీ! నీ కను సైగలు
రా చిలుక పిలుపులు
తలపుకొచ్చిన
ఎదలో వలపు విమ్మను
ఆనంద ఝురులు చిమ్మును

పరవశపు తెరలు కమ్మును
నీవు దోబూచులాడిన పొదలలో
నా మనసు చిక్కువడెను.

నీ చిరునగవుతో
మది చివురులు దాల్చెను
ఎదలో మల్లెలు విరిసెను
సిగ్గుతో నీ మోము దిరిగితే

సిగ గులాబీలు గుబులు పెట్టెను
కొమ్మ కోయిల కంఠమెత్తితే
నీదు పిలుపని కలయజూచితి.
పదే పదే పలవరించితి!

— ఎమ్. నాగేంద్రప్రసాద్

ఆమెని విడిపించి, ఆమె దుఃఖానికి ఉపశమనం కలిగించడం అక్కడికి వచ్చిన స్త్రీ జనానికి కష్టం అయింది.

తమ్ముళ్లూ, మేనత్తలూ వచ్చేరు. ఎక్కడెక్కడి బంధువులూ వచ్చేరు. ఊరు ఊరంతా వచ్చి పరామర్శించేరు. కాశీపతి బతికి ఉన్నన్నాళ్లూ అతడు తింటున్నాడో, పస్తులుంటున్నాడో, అతడి కష్టసుఖా లేమిటో తెలుసుకుందుకి ముందుకిరాని వీరంతా వచ్చి అతడి గుణగణాలని వల్లెవేసేరు — అతడు గొప్ప జ్యోతిష్య శాస్త్రవేత్త అన్నారు. అతడు తమకు రాసిచ్చిన జ్యోతిష్య ఫలితాలు తూచా తప్పకుండా జరిగేయి, జరుగుతున్నాయి అన్నారు — ఏదేమయినా, "మనిషి బతికున్నన్నాళ్లూ అనుకున్నది కాదు, మనిషి పోయేక అతడి గురించి అనుకున్నదే అతడి వ్యక్తిత్వానికి అర్థం!" అన్న ఉవాచ ప్రకారం కాశీపతి జీవితం ధన్యజీవితం! ఒకనాడన్నా అబద్ధం ఆడడంకాని, పరస్త్రీని కాముకతతో చూడడంకాని, తాగడంకాని, ఒకర్ని హింసించడంకాని, స్వార్థంగా ఉండడంకాని చేసి ఎరగని కాశీపతి కర్మయోగిలా బతికేడు, తనువు చాలించేడు — కొడుకులు తనని సుఖపెట్టలేకపోయేరని అతడేనాడూ విచారించలేదు — వారు పెద్ద చదువులు చదివి, పెద్ద ఉద్యోగాలు చేస్తున్నందుకు ఆనందించేడు — వారి ఇష్టాయిష్టాలని తన ఇష్టాయిష్టాల ప్రకారం మలుచుకుందుకి ఏనాడూ ప్రయత్నించలేదు — వారికి మంచి జరిగే మార్గాలే అనుసరించేడు — కాని చంపా గురించే అతడి బెంగ ఉండిపోయింది — ఆమె జాతకం, అందులోని గ్రహాలూ అతడికి ఏం చెప్పాయో, మానేయో కాని ఆమె గురించి విచారంతోనే కాశీపతి కుంగిపోయేడు — ఆఖరికి ఆడపిల్ల ఆర్జనమీద తను బతకవల్సి రావల్సి రావడం అనుక్షణం అతడి మనసుని క్షోభ పెట్టింది —

కాశీపతి మరణంతో మరో తరం ఆఖరయింది. అతడి తల్లీ తండ్రీ వారి తరం పంధొమ్మిదవ శతాబ్ది లోని మనుష్యులు — తెల్లవాడు దేశాన్ని పాలించడం మన అదృష్టం అని నమ్మినవారు — వర్ణాశ్రమ ధర్మాలు మానవ శ్రేయస్సుకోసమే ఏర్పరచబడ్డాయి అని నమ్మినవారు — పాలకులు చేసిందల్లా మన మంచికే అని నమ్మినవారు — రూపాయి పెడితే పది కుంచాల బియ్యం, రెండు కానులకి వీశెడు నవనవలాడే వంకాయలు, వెన్న కాచిన నెయ్యి, గడ్డపెరుగు, పంచభక్ష్య పరమాన్నాలతో కాకపోయినా తత్తుల్యమైన భోజనాలూ నిత్యం అనుభవించిన వారు. వారి పిల్లల పెళ్లిళ్లు మంచికో, చెడుకో పిల్లలు పుట్టగానే నిర్ణయం అయిపోయేవి — మరింక చింత ఉండేదికాదు — ఆ చిన్ననాడు పెళ్లి చేసుకున్న భర్త తాసీల్దారయినా, అతడికింద బంట్రోత్తయినా అతడ్ని కట్టుకున్న ఆడదానికి అతడిమీద ప్రేమాను రాగాలు చిన్నతనంనించీ ఏర్పడడంవల్ల పోయేవి కావు — అలానే ఆమెకి వైధవ్యం ప్రాప్తిస్తే ఆమెకు ఆశ్రమంలా పుట్టిల్లుండేది... అన్నదమ్ములుండే వారు... ఈ జరుగుతున్నది సవ్యమా, అపసవ్యమా అన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు...

కాశీపతిది గాంధీయుగం — స్వతంత్ర భావాలు తల ఎత్తేయి — తెల్లవాడు మనల్ని బానిసలుగా చేసేడన్న నమ్మకం, వాడు పోవాలన్న నిశ్చయం పేరుకున్నాయి ప్రజల భావాలలో — రెండు ప్రపంచ యుద్ధాలు నడిచి ధరలని మీదకెత్తడమేకాక సామాజిక కట్టుబాట్లలో, నమ్మకాలలో, విలువలలో మార్పులు తెచ్చేయి — స్వాతంత్ర వీరులు భారతీయుల వెన్నుతట్టి నిద్ర లేపేరు — కులమత తత్వాలూ, వర్ణాశ్రమ ధర్మాలూ ఇవన్నీ ప్రజలని బానిసత్వంలో ఉంచే కట్టుబాట్లు... ఇవన్నీ రూపుమాసిపోవాలన్న ఊహలకి ప్రాణం పోసేరు నాయకులు — విధవా పునర్ వివాహం జరగాలి... బాల వివాహాలు బహిష్క రించాలి అన్నారు సంస్కర్తలు — ఈ స్వాతంత్ర భావాలనీ, సంస్కరణ భావాలనీ అకళింపు జేసుకొని జాతి జీవనానికి జీవనాడిగా తమ రచనల ద్వారా నిలిచేరు రచయితలు, కవులు — దేశానికి స్వతంత్రం వచ్చేక కాశీపతి తరం ఆఖరయింది — వారు జీవితపు ఆఖరి పడిలో పడ్డారు — రాజకీయాలలో ఉన్నవారు స్వాతంత్రం వచ్చేక పదవులు చేపట్టేరు. దేశాభివృద్ధీ,

తమ అభివృద్ధి కూడా ధ్యేయంగా పెట్టుకున్నారు – వారిలో ఇంకా నైతిక విలువలు అడుగంటలేదు – తమ బాగు చూసుకున్నా, ప్రజల బాగూ అవసరమే అనుకున్నారు తప్ప, తమ బాగే ప్రజల బాగు అనలేదు! కాశీపతి తరంనాటి రాజకీయ నాయకులూ కాటికెళ్ళిపోయిన తరువాత, కాలానికి ఎదురీదలేక ఒక్కరొక్కరూ కాలానికి ఎర అయ్యేరు... పాత నాయకులనీ, వారి త్యాగాలనీ మరిచిపోయే రోజులు ప్రారంభమయిన కాలానికి, స్వార్థమే ఈ సమాజానికి మూలస్తంభం అని రాజకీయులు నమ్మే రోజులు వచ్చేయి – మనిషి జీవనంలో, ప్రజల జీవనంలో, రాజకీయ ప్రక్రియలలో, ప్రభుత్వ కార్యకలాపాలలో, డబ్బే ప్రథమ స్థానం వహించడం ప్రారంభమయి నీతినిజాయితీలు మూలని పడే కాలానికి కాశీపతి కళ్ళు మూసేడు! ధన్యుడు!

(ఇంకా ఉంది)

మనసుకు నచ్చిన పిల్లే మరి పెళ్ళికూతురు
ప్రేయసి మెచ్చిన చీరే మరి చీర

మేనక
చీర





న్యాయం నవ్వుతుంది!

వడ్లమన్నాటి కుటుంబరావు



ఫ్రెండు మేరీజీకి వెళ్ళాలని ఆదరా బాదరాగా ఆఫీసు పని ముగించాడు మధు కుర్చీలోంచి లేచి బద్ధకంగా వళ్ళు విరుచుకున్నాడు.

డ్రాయరు తాళాలు వేసి, ఆఫీసుకు గుడ్‌బై కొట్టేసి బజారులో పడ్డాడు. వాచీ చూసుకున్నాడు. టైం అయిదుంపావయింది. ముహూర్తం సరిగ్గా రాత్రి తొమ్మిది గంటలకి. బస్‌స్టాండ్‌కేసి చకచకా నడిచాడు. అక్కడంతా కలర్ ఫుల్‌గా ఉంది. శనివారమేమో చాలా రద్దీగా ఉంది. కాంటీనులో టీ తాగి పుస్తకాల షాపుదగ్గిర కాసేపు కాలక్షేపం చేశాడు. ''అలా పుస్తకాలన్నీ చూసెయ్యటం మీకు న్యాయంగా ఉందాసార్ !'' షాపు అతను మృదువుగా మందలించాడు.

''భలేవాడివయ్యా ! నేను పనీ పాటా లేకుండా నీ పుస్తకాలన్నీ తిరగేస్తున్నాననుకుంటున్నావా ? నాకు కావాల్సిన ''జూనియర్ సైన్స్ డైజస్ట్'' — ఎక్కడుందా అని వెదకుతున్నాను'' — పరువు నిలబెట్టుకోవటం కోసం అడ్డంగా కోసేశాడు మధు.

మీక్కావలసిన పుస్తకం కోసం మిగతా పత్రికల పేజీలు ఒకటి నుంచి ఎక్స్ దాకా తిప్పటం ఎందుకు అనబోయిన షాపువాడు ''సర్లే ! ఓ సినీ హెరాల్డివ్వు'' అంటూ పర్సు తీసిన మధుని చూసి ప్రసన్నవదనంతో ఊరకుండిపోయాడు.

ఏమీ తోచక... సినీహెరాల్డ్‌లోని సినిమా బొమ్మలన్నింటినీ గిరగిరా తిప్పేశాడు. కొంపలు ముంచుకుపోతున్నట్టుగా జనం చిన్నసైజు పరుగు లాంటిది తీస్తుంటే ఏమిటా ? అని ఆవేపు కుతూహలంగా చూశాడు మధు. కొంపలు మునగటం లేదుగానీ... గుంటూరు వెళ్ళే బస్సు... ప్లాట్‌ఫారమ్ దగ్గిరకి వస్తోంది. చేతిలోని పత్రిక మడిచి తనూ బస్సు దగ్గరకి చేరుకున్నాడు. సినిమాహాలు దగ్గర జనం మూగినట్టుగా ఉందక్కడ పరిస్థితి. ఆడా, మగా తేడా లేదు. ఎవరి తొందర వారిది. ఊరికే అక్కడ నిల్చున్న మధు... ఆ ఒత్తిడికి... బస్సు డోరు దగ్గరికి నెట్టివేయబడ్డాడు 'ఐసవ్ !' అనుకుంటూ అతిప్రయత్నంమీద బస్సు లోపలికి వెళ్ళగలిగాడు. ఏదో అనుమానం వచ్చి పాంటుజేబు తడుముకున్నాడు. పర్సు భద్రంగానే ఉంటం గమనించి విజేతలా నవ్వుకున్నాడు. కాసేపటిలో బస్సు... ఇసుకబస్తాలా నిండిపోయింది. అయాచితంగా లభిస్తున్న అతివల శరీరస్పర్శను అలవోకగా ఆనందిస్తూనే ఉన్నాడు. బస్సు బయలుదేరింది... కండక్టరు మహాశయుడు టిక్కెట్లు కొట్టగానే. ఇంతాకటినుంచీ ఉక్కిపోయిన శరీరాలకి చల్లని గాలి తగలగానే హాయిగా ఉందనిపించింది. జనం లోకాభిరామాయణాన్ని పారాయణం చేస్తున్నారు. అయ్యవార్లంగారి గుర్రబ్బండీలా ప్రతిచోటా ఆగుతూ వచ్చిన బస్సు... ఎట్టకేలకు... చిట్టచివరి స్టాపు గుంటూరు చేరుకుంది. ఈసారీ మధు ఎక్కువగా కష్టపడిందిలేదు. జనం నెట్టివేసి మరీ దింపారు బస్సులోంచి.

రిక్షాలవాళ్ళు... ఆటోడ్రైవర్లు... జోరీగల్లా చుట్టుముట్టారు మధుని. చిరాగ్గా ఉన్నా వాళ్ళతో బేరమాడక తప్పలేదు. పండరీపురం... ఫలానా చోటుకి వస్తావా అనడిగాడు ఓ రిక్షావాణ్ణుద్దేశించి. ఒకడికి పదిమంది జవాబు చెప్పారు... రెండు రూపాయల దగ్గరనుంచి మూడు రూపాయల వరకు ఛార్జి చేస్తూ. మూడు రూపాయల వాళ్ళని.. వద్దని... ఎలిమినేట్ చేశాడు మధు. రెండు రూపాయల వాళ్ళతో బేరమాడటం మొదలు పెట్టాడు... రూపాయిన్నర ఇస్తానంటూ. ''గిట్టదు బాబూ !'' అంటూ చల్లగా జారుకున్నారు వాళ్ళు 'డామిట్ !' విసుక్కున్నాడు మధు.

''రండి బాబూ !'' అంటూ పిలిచాడు అతనికేసి చూశాడు మధు. వాలకాన్నిబట్టి రిక్షావాలా అని తెలిసిపోతూనే ఉంది. కండలు తిరిగిన బలమైన శరీరం. కారు నలుపురంగు. ముఖం భయంకరంగా ఉన్నా... పీడని చిరునవ్వు మనిషి మంచివాడనే నమ్మకాన్ని కలిగిస్తోంది.

''ఎంత ?'' అన్నాడు మధు.

''మీ యిట్టం బాబూ.''

''విన్నావుగా ! రూపాయిన్నర ఇస్తాను.''

''అట్టాగేలే బాబూ ! ఎక్కండి.''

ఎక్కి కూర్చున్నాడు మధు.

''బొత్తిగా బుద్దిలేదు బాబూ !'' అన్నాడు రిక్షావాలా ... జోరుగా తొక్కుతూ.

''ఎవరికి ?'' ఉలిక్కిపడ్డాడు మధు.

''మా రిచ్చావోళ్లకే బాబూ.''

''అమ్మయ్య !'' అనుకున్నాడు మధు.

''రిచ్చా అంటే అన్నం పెట్టే కన్నతల్లి గందా! బేరం పోగొట్టుకుంటే...కంచంలో కూడు పోగొట్టుకున్నట్టు కాదాంట ? పైగా ... మీరెళ్లే సోటుకి రూపాయిన్నర సరయిన బేరం బాబూ. మా రిచ్చావోళ్లకి ఆశ ఎక్కువ. ఒక్కోడికి రెళ్ళు ... మూళ్ళు కావాలంట పన్నాసులు !'' అంటూ రోడ్డుమీద తుపుక్కున ఉమ్మేశాడు.

రిక్షావాడిమీద ఎంతో సదభిప్రాయం కలిగింది మధుకి. రిక్షావాలా అంతా ఇంత మంచిగా ఉంటే ఎంత బాగుణ్ణు అనుకున్నాడు.

రిక్షా స్పీడుగ పోతోంది. అతనేదో చెప్తుకు పోతూనే ఉన్నాడు. ఆ ! ఊఁ ! అని సమాధానాలిస్తూ ... ఆసక్తిగా వింటూనే ఉన్నాడు మధు. గుంటూరు టౌన్ లైట్లకాంతితో మిలమిల మెరిసిపోతోంది. ''పెళ్ళికానుక కొనాలి. ఓ అయిదు నిముషాలు ఆపుతావా రిక్షా'' అన్నాడు మధు.

''దాన్దేముంది బాబూ ! అట్టాగే''—అంటూ ఆపాడు రిక్షావాలా.

అయిదు నిముషాలనుకున్నది – ప్రెజెంటేషన్ కొంటం పూర్తయ్యేసరికి పదిహేను నిముషాల పైన పట్టింది. రిక్షావాడు సణుగుతాడేమో అనుకున్నాడు మధు. అలాంటిదేమీ లేదు. ''ఎల్దామా బాబూ?'' అన్నాడు చిరునవ్వుతో. ''ఊ'' అంటూ రిక్షా మళ్ళీ ఎక్కి కూర్చున్నాడు మధు. పండరీపురం రానే వచ్చింది. కొంచెం దూరంలో మధు ఫ్రెండు ఇంటి ముందు షామియానా కింద మిరుమిట్లు కొలిపే లైట్లకాంతిలో జనం హడావుడి – పెళ్ళి సందడి గురించి చాటి చెపుతూనే ఉంది.

''ఇక్కడ ఆపెయ్యి ! నీ డబ్బిలిచ్చి పంపేస్తాను'' అన్నాడు మధు.


మంగళకరమైన వెన్నెల మోమును
మెరుగు పరచటానికి
ఐటెక్స్
మాట్ ఫినిష్ తిలకం
దేశమంతటా నాగరిక యువతులు కోరి ధరించేది ఐటెక్స్ తిలకం. నారీమణుల పుష్ప విధానాన్ని అద్భుత సౌందర్యాన్ని ప్రస్ఫుటం చేసేటందుకే కమ్మలకింపైన 14 రంగులలో దొరుకుచున్నవి. శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు ఐటెక్స్ తిలకం చర్మానికి ఎటువంటి హానియు కలుగజేయదు
DELUXE KUMKUM
EYETEX
EYETEX
ఐటెక్స్
38 సంవత్సరములుగ మీ నమ్మకానికి
పాత్రమైన ఉన్నతమైన చిహ్నం
అరవింద్ లాబొరేటరీస్ మద్రాసు 600 033

న్యాయం నవ్వుకుంది!

రిక్షాకి బ్రేకు పడింది. దిగాడు మధు. పర్సు తీసి ఓ రూపాయి కాగితం అర్ధరూపాయి బిళ్ళ ఇచ్చాడు మధు. చిరునవ్వుతో స్వీకరించాడు రిక్షావాలా. వాడి మంచితనం చూసి ముగ్ధుడయిపోయిన మధు... మర్యాద కోసం "వెళ్ళొస్తానోయ్!" అన్నాడు — పర్సు తిరిగి జేబులో పెట్టుకుంటూ. "అట్టాగే బాబూ! మాలాంటి వోళ్ళు బాగుపడాలంటే ... మీలాంటి మారాజులు సల్లగా ఉండాలి." మధుకు దాని భావం అర్థం కాకపోయినా ... తనూ ఓ చిరునవ్వు పారేసి చేతిలో కానుకతో ... పెళ్ళిపందిరి (షామియానా) కేసి బయలుదేరాడు.

పెళ్ళివారు తనని సాదరంగా రిసీవ్ చేసుకున్నారు. పెళ్ళి పీటలమీద కూర్చున్న అనిల్ తనని చూసి... కొండంత సంతోషాన్ని కళ్ళతోనే వ్యక్తం చేశాడు. "ముహూర్తానికింకా చాలా సేపుంది. ఈలోపుగా భోంచేద్దురుగాని రండి" అంటూ ఆహ్వానించాడు ఓ మధ్యవయస్కుడు. సరేనని ఆయనతో బయలుదేరాడు మధు. "భోజనశాల ఆవేపుంది. వీధిలోంచి వెళ్ళాలి మనం" అంటూ దారితీశాడాయన. షామియానా కిందుగా నడిచి వెళ్తున్న మధుకి "బాబుగారూ!" అన్న కేక వినిపించింది. ఆశ్చర్యంగా ఆవేపు చూశాడు. రిక్షావాలా! అతని ముఖంలో అదే చిరునవ్వు.

"ఏమిటోయ్" పలకరించాడు మధు.

చిరునవ్వే సమాధానంగా ఇచ్చాడు రిక్షావాలా.

"ఈ రాత్రికి ఇక్కడే ఉంటానోయ్. రిక్షా అక్కర్లేదు" అన్నాడు మధు.

"అదేంటి బాబూ! అలాగంటారు" అన్నాడు రిక్షావాలా. ఈసారి ఆశ్చర్యపోవటం మధు వంతయింది.

"ఏమిటోయ్!" రెట్టించాడు.

"నా బాడిగ ఇవ్వలేదుగా మీరు? మరిసి పోయారేమో పెళ్ళిగోలలో పడి అని గురుతు సెయ్యటానికి వచ్చాను" అన్నాడు రిక్షావాలా నెమ్మదిగా.

షాక్ తిన్నట్టయిపోయాడు మధు. "ఏమిటీ? నీ బాడుగ డబ్బులివ్వలేదా నేను!" అన్నాడు గట్టిగా.

"అలా దబాయిత్తారేం బాబూ? నేనేమన్నా అబద్ధం ఆడతన్నానంటారా? సిల్లరలేదు — పెళ్ళి వారిదగ్గర ఎవరి దగ్గరన్నా తీసుకొచ్చి ఇత్తా నుండవోయ్ కాసేపు అని మీరేగా అన్నారు."

నెత్తిన పిడుగు పడ్డట్టయింది మధుకు. ఎంత ధైర్యంగా కోసేస్తున్నాడు రిక్షావాడు?!

"ఒక రూపాయి ... అర్ధరూపాయి బిళ్ళ ఇవ్వలేదూ నీకు?" జారిపోతున్న శక్తిని కూడ దీసుకుంటూ అన్నాడు మధు.

"బాబూ! సదువుకున్నోరు మీరు! ఇలా అబద్ధాలాడకండి. బాగోదు" — ఈసారి కటువుగా అన్నాడు రిక్షావాలా - తన భారీ శరీరాన్ని అటూ ఇటూ కుదుపుతూ.

ఈ చోద్యం చూట్టానికి ... అప్పుడే చాలా మంది పెళ్ళి జనం పోగయ్యారు. ఆ పరిస్థితి మధు కెంతో బాధగా తయారయ్యింది.

"ఇదుగో! రిక్షావాలా! ఆఖరుసారిగా అడుగుతున్నాను. నిజం చెప్పు. నేను నీకు రూపాయిన్నర ఇవ్వలేదూ?" అన్నాడు.

పకపకా నవ్వాడు రిక్షావాలా. "కనీసం మూడు రూపాయలయినా లేందే... ఇక్కడికొచ్చే ఎర్రిబాగుల రిచ్చావోడు ఎవరు బాబూ? నాతో రెండున్నర బేరం కుదురుసుకున్నారు. ఇప్పుడేమో... రూపాయిన్నర ఇచ్చానంటున్నారు. ఇది సాలదా బాబూ! మీరెలాంటివాల్లో తెలుసుకోటానికి."

"షటప్" గట్టిగా అరిచాడు మధు అసహనంగా.

"బాబుగారూ!" రిక్షావాలా కూడా గట్టిగానే అరిచాడు. జంకాడు మధు.

"నేను నా పెల్లాంమీద పిల్లలమీద పెమానం సేసి సెపుతున్నాను. మీరు నాకు నయాపైసా కూడా ఇవ్వలేదు. మీ కిట్టమయితే, మీకు నీతి అనేది ఉంటే ఇవ్వండి. నేదా మా రెక్కల కట్టం ఉసురు కట్టుకోండి, వెళ్లిపోతాను. అంతేగాని.. అలా ఇంగిలీసులో తిట్టారంటే ఊరుకునేది నేదు. మీకు బాస వత్తే మాకు బూతులు వచ్చు. అయినా ఈ పూట ఇట్టాంటి సెత్తబేరం తగులుతుందనుకోలేదు" విసురుగా అన్నాడు రిక్షావాలా.

నిశ్చేష్టుడయిన మధుకి నోట మాట రావటం లేదు. అంతకన్నాబాధకలిగించే విషయమేమిటంటే.. జనం రిక్షావాడిమీదే సానుభూతి చూపించసాగారు.

"పెళ్ళి హడావుడిలో మర్చిపోయారేమో సార్! ఓ సారి గుర్తు తెచ్చుకోండి" — ఒకాయన సలహా

"భార్యా పిల్లలమీద ప్రమాణం చేసి మరీ చెపుతున్నాడు — కాస్త ఆలోచించు నాయనా! పొరపాటనేది ఎవరికయినా జరగొచ్చు" ఓ పెద్ద తలకాయ అనునయం.

"వాణ్ణి చూస్తేనే భయమేస్తోంది. అలగా జనంతో అల్లరి పనికి రాదు" — ఓ నడివయస్కుడి గుసగుస.

"ఆ రెండున్నర వాడి మొఖాన కొట్టేస్తే వాడే పోతాడుగా? ఎందుకొచ్చిన రభస?" — తనని భోజనానికి తీసుకెడుతున్నాయన —, తేల్చి పారేశాడు

పరిస్థితిని గమనించిన మధు మారు మాటాడకుండా పర్సుతీసి రెండున్నర ఇచ్చేశాడు.

విసురుగా అందుకున్న రిక్షావాలా "తప్పు జెక్క ... మా బాడుగ డబ్బులు మా కివ్వటానికి... పేసం ఓ పట్నాన ఒప్పదు...ఈ సదువుకున్నోల్లకి" అంటూ వెళ్ళిపోయాడు.

మధుకు తల కొట్టేసినంత పనయింది. అవమానం భరించలేకపోయాడు. అప్పుడే హడావుడిగా వస్తున్న ఓ యువకుడు "ఏమైంది!" అన్నాడు - అక్కడున్న వారి నుద్దేశించి. మధు పక్కనున్నాయన విషయం అంతా వివరించి చెప్పాడు.

పడీపడీ నవ్వసాగాడా యువకుడు. ఆశ్చర్యంగా చూశారు అందరూ అతనికేసి. వెంటనే అతను మధు చెయ్యి అందుకుని షేక్ హాండిచ్చాడు. అయోమయంగా ఉంది మధుకి.

"మిమ్మల్ని గింగిరాలు తిప్పి ... ఆటాడించిన రిక్షావాలా ... నే వొస్తుంటే ఎవరు పడ్డ నల్ల ఎలుగుబంటిగాడే కదూ" అన్నాడు.

అవునన్నారు గుంపులోంచి ఎవరో.

చిరునవ్వుతో చెప్పాడతను. "మీరేం బాధపడకండి సార్. వాణ్ణి చూడగనే అనుకున్నాను - పిడివ్వాళ ఎవర్నో ముంచి వస్తున్నాడని. వాడిపేరు రిక్షా సింగన్న. అతి తక్కువ బాడుగకి ఒప్పుకుంటాడు ముందు. తరవాత ఈ రకమైన పేచీ పెడతాడు. ఆ ఒట్లు... గట్లు... అంతా అబద్ధమే! అసలు వాడికి పెళ్ళే కాలేదు. ఇక కాదుకూడా."

జనం నోళ్ళు తెరిచేశారు ఆశ్చర్యంతో. మధు ప్రాణం కుదుటబడ్డట్టయ్యింది. "ఇదంతా మీకెలా తెలుసు?" ఒకాయన అడిగాడు.

"భేష్! నేను చెప్పాలనుకుంటున్న విషయాన్నే మీరు ప్రశ్నగా అడిగారు. నేనూ ఓసారి ఈ సింగన్నగాడి పాలబడి ఇలాంటి అవమానాన్నే పొందాను." అన్నాడు.

"ఆఁ!" అన్నారు జనం నిర్ఘాంతపోయి.

"ఇందులో మీ తప్పేమీ లేదుసార్! టేకిట్ ఈజీ" అంటూ మధు భుజంతట్టి వెళ్ళిపోయాడాయువకుడు.

అతనికి మనసులోనే ధన్యవాదాలర్పించుకుంటూ భోజనశాలకేసి నడిచాడు మధు. అతని మనస్సిప్పుడ ఆనందంతో తేలిపోతోంది. ★



24—12 1980న బొంబాయి విమానాశ్రయానికి వచ్చినప్పుడు మలేసియా ఆంధ్రసంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. అప్పారావును సన్మానించారు. ఈ చిత్రంలో లింగన్నపూజారి, మండలి వెంకటకృష్ణారావు, పి.అప్పారావు, బొంబాయి తెలుగు ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ఆర్.వి. నాథ్, డాక్టర్ వి. యస్. రావు, శ్రీ పమూర్తిరావు, శ్రీ నాగరాజా, శ్రీ గండిశంకర్, శ్రీ నాగరాజాగారలున్నారు.
—ఫొటో : మాస్టర్ రచ్చభూషేశ్వర్



సినిమా

—జి. వి. జి.

ఎన్. టి. ఆర్. దర్శకత్వంలో తాజా చిత్రం

రామకృష్ణా స్టూడియోస్ త్వరలో ప్రారంభించే "శ్రీమద్ విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర" చిత్రంలో దర్శకత్వం వహించే ఎన్. టి. ఆర్‌తోపాటు బాలకృష్ణ, సత్యనారాయణ, రతి ప్రధాన పాత్రధారులు.

అబల

దీప, జగ్గయ్య, విజయచందర్, గిరిబాబు, రాజసులోచన, శ్రీలక్ష్మి, రతీదేవి, బేబీ తులసి, బేబీ రమాదేవి నటించే రైడింగ్ హుడ్ ప్రొడక్షన్స్ వారి పై చిత్రం రెండవ షెడ్యూల్ జనవరిలో జరుగుతుందని ఈ చిత్ర నిర్మాత, దీప తల్లి అన్నీ ఉమాదేవి చెప్పారు. రవీంద్ర దర్శకుడు.

ఫుల్ ఫిబ్రవరి

ఈ ఏడు 'పరిపూర్ణ'మైన ఫిబ్రవరి. అంటే, ఆదివారంతో ప్రారంభమై, శనివారంతో అంతమొందుతుందన్న మాట. ఇలా 1979లో వచ్చింది. 1987 ఫిబ్రవరిలో మళ్ళీ వస్తుంది. ఈ ఏడు 'ఫుల్ ఫిబ్రవరి'లో కూడా చాలా చిత్రాలు విడుదలయ్యేలా ఉన్నాయి.

జోకర్ బాబు

"ఫిబ్రవరిలో షూటింగ్ మొదలెడుతున్నాం," అన్నారు కె. ఛటర్జీ. ఈయన వి. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మించే పై చిత్రానికి జనవరి 1న జాలాది గీతం రికార్డయింది. శోభన్‌బాబు హీరో. చక్రవర్తి సంగీతం, వెంకట్ ఛాయ, ఎస్. కృష్ణారావు శిల్పం, అంకిరెడ్డి కూర్పు నిర్వహిస్తారు.

కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించే చిత్రాల పేర్లు

ఎ. ఎన్. ఆర్., ఎన్. టి. ఆర్., శ్రీదేవి, సత్యనారాయణలతో డాక్టర్ డి. వెంకటేశ్వరరావు నిర్మించే ఈశ్వరీ క్రియేషన్స్ చిత్రం పేరు "సత్యం శివం"; ఎన్. టి. ఆర్., చిరంజీవి, రతి, జయలక్ష్మితో కె. దేవీవరప్రసాదరావు నిర్మించే దేవీ ఫిలిమ్స్ ప్రొడక్షన్స్ చిత్రం "తిరుగులేని మనిషి".

శ్రీ వారాహి ప్రొడక్షన్స్ చిత్రానికి దాసరి

"ఆగస్టులో మొదలెట్టి, అక్టోబర్‌కు పూర్తి చేస్తాం," అన్నారు అడుసుమిల్లి లక్ష్మీకుమార్. ఈయన నిర్మించే చిత్రానికి దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ భారాలను వహిస్తారు.

1980లో చిత్ర పరిశ్రమ తీరు

1980 సంవత్సరంలో పరిశ్రమ చాల వత్తిడులతో పెంపొందింది. భారత దేశం అటు నిర్మాణంలోను ఇటు ప్రదర్శనశాలల నిర్మాణంలోను ప్రథమ స్థానాన్ని పొందింది. 1979 లో 121 చిత్రాలు విడుదలయితే 1980 లో 135 చిత్రాలు వరకు విడుదలవుతున్నాయి. ఇంకా ఎన్నో చిత్రాలు విడుదలకు సద్ధమవుతున్నాయి. అంటె సగటున 3 రోజుల కొక చిత్రం విడుదలయ్యింది. 1980 సంవత్సరం అన్ని శాఖలలోను ఒక ఉన్నత స్థాయికి చేరుకొంది. చిత్రాలు విడుదల జరగటానికి మొవలి పద్ధతుల కారణంగాను వారపు అద్దెలు పెరగటం మూలంగాను విడుదల కార్యక్రమాల్లో వడిదుడుకులు పెరిగాయి.

వారపు అద్దెలు తట్టుకోలేక విడుదలవుతున్న చిత్రాల సంఖ్యకు అనుగుణంగా థియేటర్ల సంఖ్య పెరగనందున మధ్యాహ్నం ఆటలలో సుమారు 10 చిత్రాలు విడుదల చేయబడ్డాయి.

ఈ సంవత్సరంలో ద్విపాత్రాభినయ చిత్రాలు 17 పైగా విడుదలయ్యాయి. సంవిధానాల సామాన్యత చాల ఎక్కువగా అగుపడుతుంది. నృత్యాలు, పాటలు, మాటలు చాల సన్నిహితంగా ఉన్నట్టు కనపడ్డాయి.

సినిమాహాలులలో ప్రవేశ రుసుం

సినిమా థియేటర్లలో క్రింది క్లాసులు తగ్గించి పై క్లాసులలో సీట్లు సంఖ్య పెంచడం గమనార్హం. ఎక్కువ ఆదాయం వస్తుందని చూపి వారపు అద్దెలు వసూలు చేయాలన్న కాంక్షలు మూలంగా సామాన్యునికి సినిమా వినోదం అందుబాటులో లేకుండా పోతోంది. ప్రవేశ రుసుములు కూడా పెరుగుతున్నాయి. జంట థియేటర్ల పై పెట్టుబడులు పెరిగాయి. నగరాలలో థియేటర్ల అభివృద్ధి ఎక్కువగా ఉంది. వికేంద్రీకరణతో కూడిన కేంద్రీకరణ అనగా ఒకే ప్రాంతంలో రెండు లేక మూడు థియేటర్లు, జంట థియేటర్లు వచ్చాయి.

ఒకప్రక్క పెద్ద బడ్జెటు చిత్రాలు, రెండవ ప్రక్క కొత్తదనం కలిగిన కామెడి చిత్రాలు విజయవంతమయ్యాయి. ఇంకొక ప్రక్క సంవిధానంలో కళాత్మక విలువలు కూడిన చిత్రాలు మధ్యాహ్నం ఆటలతో విడుదలయిన విజయవంతమయ్యాయి.

తెరపై ఒంటరి తనంతో సతమతమయ్యే పాత్రలతో కూడిన చిత్రాలు, జీవిత భారంతో నలిగి పోయిన స్త్రీ పాత్రలు, అశ్రద్ధ చేయబడిన జీవితాలు, నమ్మకాలు, ఆచారాలు అలవాట్లుకు లొంగిపోయిన శాపగ్రస్తులు, కుట్రలకు లోనైన చరిత్రకారులు కట్టుబాట్లు, కన్‌పర్‌విష్ట ఆదర్శాలు నిండిన సంవిధానాలకు ప్రాముఖ్యత పెరిగింది. అదేవిధంగా దోపిడి ఎదుర్కొనే సంవిధానాలకు కూడా ప్రాముఖ్యం పెరిగింది.

ముడిఫిల్ము ధర పెరుగుదల

రా ఫిల్ము ధర పెరగటంతో కలర్ 35 మి. ప్రింట్లు ఇరవైవేలు అవుతోంది. 16 మి. మీ. ప్రింట్లతో చిన్న కేంద్రాలలో చిత్రాల ప్రదర్శన హాలులు పెంచాలన్న ధోరణి అగుపడుతోంది. అయితే పర్మిషను లేకుండా జరుగుతున్న ప్రదర్శనలకు గుర్తింపు పెరిగే అవకాశం ఉంది. ప్రింట్లు ఖరీదు పెరగటంతో వారపు అద్దెలు పెరగటంతోను, ప్రథమ విడుదలలో ప్రింట్లు ఖరీదు కూడా రాని పరిస్థితులు, ప్రచారంలో గుర్తింపు కంటె, జిల్లా కొనుగోలు దారులను ఆకర్షించాలనే ధోరణి పబ్లిసిటీ పద్ధతుల వలన పబ్లిసిటీ ఖర్చులు కూడా రాని విచిత్ర పరిస్థితి ఈ సంవత్సరంలో చూడవచ్చు. 135 చిత్రాలలో సుమారు 70 చిత్రాలకు పై పరిస్థితి అగుపడుతోంది. విడుదల ప్రింట్లు సంఖ్య తగ్గడం కూడా గమనార్హం.

హైదాబాదు పరిశ్రమ

హైద్రాబాదు పరిశ్రమలో పెట్టుబడులు పెరిగినా పారిశ్రామిక ప్రాథమిక నిర్మాణం రాలేదని, సబ్సిడీ తీసివేస్తే పరిశ్రమ అభివృద్ధి కాదనే భయం చాలామందికి ఉంది. సబ్సిడీ కోసం ఆంధ్రప్రదేశ్‌లో మద్రాసు దగ్గర ఉన్న ప్రాంతాలలో చిత్రాలు నిర్మించడం గమనార్హం. సబ్సిడీలవలన తెలుగు సినిమారంగంలో సాంఘిక బాధ్యతలు కల చిత్రాలు రాలేదని సామాజిక వాదులు భావిస్తున్నారు.

దక్షిణ భారత చిత్రాలతో పోల్చితే వెరైటీ కంటె డాబుసరికి, ఒకే మూసలో పోసిన చిత్రాలకు తెలుగు పరిశ్రమ ప్రాముఖ్యతనిస్తోంది.

రీమేక్స్‌కి అంటే ఇతర భాషా చిత్రాల ఆధారంగా చిత్రనిర్మాణం పెరిగింది. ప్రముఖ తారాగణం టెక్నీషియన్లతో కూడిన చిత్రాలు విజయవంతమయ్యాయి. చిన్న బడ్జెటుతో హాస్యాన్ని మేళవించి సమకాలీన జీవితానికి దగ్గరగా ఉంటే రొమాంటిసిజంతో కూడిన చిత్రాలు విజయవంతమయ్యాయి. కళాత్మక విలువలతో కూడిన చిత్రాలు విజయవంతమయ్యాయి. సమాంత ధోరణి ఈ సంఘటనలు చక్కని ఉదాహరణ. తెలుగు చిత్ర నిర్మాణంలో "కాంప్రమైజు" సర్దుకుపోయే ధోరణి ఎక్కువగా ఉంది. దక్షిణ భారతంలో యువ దర్శకులు గ్రామాల జీవితాన్ని పెత్తందార్లు ఎలా కలుషితం చేసేది, అమాయకులైన యువతరాన్ని, సున్నితమైన మనస్సులను నాశనం చేయాలన్న ధోరణిని కల సంవిధానాలలో చిత్రాలు నిర్మించ సాగేరు. అలాంటి చిత్రాలు విజయవంతమయ్యాయి. సినిమా స్కోపు చిత్రాల సంఖ్య తగ్గింది. పోరాటాలు, పాటలు, మాటలలో సెక్సు ప్లాయిటేషను చిత్రాలు, సామాన్యత ఉన్న చిత్రాలు క్రమంగా దెబ్బతిన్నాయి. యాక్షన్ చిత్రాలలో మార్పులు ఆర్టు నైపుణ్యం లేకుండాను, వెరైటీ లేని చిత్రాలు దెబ్బతిన్నాయి. సమాంతర ధోరణి పరిశీలన అభివృద్ధి కావాల్సినంతగా పెరగలేదు.

— కొటగడ్డ నరసయ్య

బస్సు కదుల్తోంది

చెట్ల శిగసుల మీద
సాయంకాలం ఎండ సన్నని వానలా రాల్తోంది.
బస్సు కదుల్తోంది.
నగర మేమో
కవచమూ శిరస్త్రాణమూ ధరించి
యుద్ధానికి సన్నద్ధమైన భటుడిలా వుంది.
కోమాలో వున్న చీకటిలా కొండలు.
కొండల మధ్య లోతైన లోయలు
శబ్ద వృక్షాలు ఎదగని మూగనోళ్ళు –
సువిశాల సుదీర్ఘ ఆలోచనా పరంపరల్తో
చే చేరువలో ఆకాశం
చేత్తో జుట్టు దువ్వుకుంటుంది.
బస్సు జల్లిస్తుంది
తొడమీద చిటికేసి ఏడ్పించి ఉగ్గు పోస్తుంది.

దారి కేరు కేరు నేడుస్తూ
బస్సు దాటగానే వెక్కిళ్ళతో
నిదరలోకి జారుకుంటుంది.
గాలి నదిలో కొట్టుకుపోతున్న
చెత్తా చెదారాల శబ్ద పరంపరలు.
పొలాలు దాటీ ఇళ్ళు దాటీ శాల్టీలు దాటీ
ఫ్యాక్టరీలు దాటీ ఆగీ సాగీ సాగీ ఆగీ
ఆగుతూ సాగుతూ తూగుతూ వూగుతూ
జోగుతూ
వంపుల్ తిరుగుతూ కళ్ళు తిరుగుతూ
కక్కుకుంటూ


కాలు మడతపడి కుంటుకుంటూ
బస్సు కదుల్తోంది – నదిలోని నావలా
మదిలోని మొలకలా –
రెల్వే బ్రిడ్జీలు దాటుతోంది
మూసీనది వంతెనలు దాటుతోంది
కొట్లు దాటుతోంది – కోటి కోటి పాదాల
పద సముద్రాల్ని దాటుతోంది.
పదం వెనక పదమే
ముందుకే ముమ్ముందుకే –
నా హృదయంలా దూసుకెడుతోంది
బస్సు సూటిగా చూపులో – ముందుకే –

— కె. శివారెడ్డి


(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]


స్త్రీ మనోభావాలకు
అందమైన
భాషలు ఎన్నెన్నో!
అందులో విమల్ ఒకటి.





'చందమామ'లో ఒక దృశ్యం

సినిమా

హీరో కృష్ణంరాజు చిత్రాలు

"ఈ ఏడు కూడా నాకు విశిష్ట, విభిన్నమైన కథా చిత్రాలలో విభిన్నమైన నాయక పాత్రలు లభించాయి," అన్నారు కృష్ణంరాజు. ఈయన పాల్గొన్న "పులిబిడ్డ, అగ్నిపూలు" చిత్రాలు ఫిబ్రవరిలో విడుదల కానున్నాయి. "శివమెత్తిన సత్యం" అనంతరం జి. సత్యనారాయణరాజు నిర్మించే రాధాకృష్ణ మూవీస్ కొత్త చిత్రం షూటింగ్ జనవరి నెలలోనే ప్రారంభమవుతుంది. జయసుధ నాయిక. ఆత్రేయ మాటలు, పాటలు రాశారు. జె. వి. రాఘవులు, పి. ఎస్. ఆర్. స్వామి, భాస్కర రాజు, జి. జి. కృష్ణారావు ప్రభృతి సాంకేతిక వర్గంతో కె. వాసు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు.

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో టి. త్రివిక్రమరావు నిర్మించే విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ షూటింగ్ మార్చి ఏప్రిల్ మాసాల్లో జరుగుతుంది. సత్యానంద్, చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్ రచన, సంగీతం, ఛాయ నిర్వహిస్తారు. టి. ప్రద్యుమ్నరావు నిర్వహణలో తయారవుతుంది.

వడ్డే కిశోర్ సమర్పణలో వడ్డే శోభనాద్రి నిర్మించే విజయమాధవీ పిక్చర్స్ 5వ చిత్రంలో శ్రీదేవి నాయిక. సత్యానంద్, జె. వి. రాఘవులు, భాస్కరరాజు, జి. జి. కృష్ణారావుల సాంకేతిక సహకారంతో కె. వాసు దర్శకుడు. నిర్వహణ : వడ్డే రమేష్.

ఇవికాక బాలయ్య సమర్పించే అమృతా ఫిలిమ్స్ చిత్రం, జి. సి. శేఖర్‌బాబు రూపొందించే చిత్రం, రాఘవేంద్రరావు దర్శకత్వంలో గోపీకృష్ణ మూవీస్ చిత్రం, దాసరి రచన, దర్శకత్వంలో కుమార్జీ నిర్మించే లక్ష్మీదేవీ ఫిలిమ్స్ చిత్రాలు ఉన్నాయి. వై. వి. రావ్ నిర్మించే రవి చిత్ర ఫిలిమ్స్ చిత్రానికి స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది.

"పాత్రలమీద మనసునంతా కేంద్రీకరించి పరిపూర్ణ న్యాయం చేయాలన్న తపన మూలంగా సాలుకు ఎనిమిది చిత్రాలకన్నా ఎక్కువ నటించే ఉద్దేశ్యం లేదు నాకు. సాధారణంగా జనవరి – మే నెలల మధ్య 3 చిత్రాలకు, జూన్ – డిసెంబర్ నెలల మధ్య 4 చిత్రాలకు అంగీకరిస్తుంటాను. మధ్యన గాప్ దొరికితే ఇంకో చిత్రానికి పనిచేస్తాను. 40 కాల్‌షీట్లకు తక్కువగా ఏ చిత్రానికీ పనిచేయకూడదని నా అభిప్రాయం," అన్నారు కృష్ణంరాజు.

1982లో "ఆడవాళ్ళూ మీకు జోహార్లు" చిత్ర నిర్మాత టి. విశ్వేశ్వరరావు కె. బాలచందర్ దర్శకత్వంలో తయారుచేసే చిత్రంలో, "టాక్సీ డ్రయివర్" అనంతరం దాసరి రచన, దర్శకత్వంలో జి. ఆర్. కె. రాజు నిర్మించే విశ్వ చిత్ర సిని ఎంటర్‌ప్రైసెస్ చిత్రంలో, బాపు దర్శకత్వంలో హాస్య నటుడు సారథి నిర్మించే చిత్రంలో కృష్ణంరాజు నటించనున్నారు.

తెలుగు నుంచి హిందీకి

"కోడళ్ళొస్తున్నారు జాగ్రత్త" చిత్రాన్ని కట్టా సుబ్బారావు దర్శకత్వంలో జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి హిందీలో నిర్మిస్తారు. "కలియుగ రాముడు" చిత్రాన్ని హిందీలో రాజ్‌కుమార్ కోహ్లి నిర్మిస్తాడట. రెండిటిలోనూ అమితాబ్‌బచ్చన్ హీరో.



'కోడికూసింది'లో మాధవి





సినిమా



'కొత్త నీరు'లో దీప

ఊటీలో టాక్సీ డ్రైవర్

"ఇక ఔట్‌డోర్‌లో కొన్ని ఫైట్స్ తీస్తే, షూటింగ్ అంతా పూర్తయినట్లే," అన్నారు నిర్మాత జి. ఆర్. కె. రాజు. ఎస్. పి. చిట్టిబాబు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో విశ్వచిత్ర సినీ ఎంటర్‌ప్రైసెస్ వారి "టాక్సీ డ్రైవర్" చిత్రానికి జనవరి 6 నుంచి 10 వరకు ఉదకమండలంలో కృష్ణంరాజు, జయప్రదలపై మూడు యుగళ గానాలు చిత్రీకరింపబడ్డాయి. (1) "నీనిసా తెలుసునా – సరిసరి నీ సరి" (2) "హాటు హాటు హాటు అందగాడ", (3) "ఎదలో ఎన్ని కథలో – ప్రేమ సుధలో" అనే మూడు గీతాలలో వేటూరి పదాల పొందిక, సత్యం సంగీత అమరిక, శ్రీనివాస్ నృత్యాల తీరు ఒకదాని కొకటి పోటీపడినట్లున్నాయి. గోల్ఫ్ క్లబ్, పైకారా డామ్, బొటానికల్ గార్డెన్, బోట్ క్లబ్‌లలో ఆ నృత్య సన్నివేశాలు ఎంతో మనోహరంగా చిత్రీకరింపబడ్డాయి. కపిల నాగేశ్వరరావు, జగదీశ్, రవిశేఖర్ నిర్వహణ బాధ్యతలు వహించారు. ఎస్. ఆర్. కృష్ణ, టి. వి. నరసింహారావు సహకార దర్శకులు. పి. దిలీప్‌కుమార్ సహాయ దర్శకుడు. విలియమ్స్ ఛాయాగ్రాహకుడు. ఎం. డి. సుందరం కథకు కాశీ విశ్వనాథ్ సంభాషణలకర్త.

తాంబూలం

బాపు దర్శకత్వంలో చిత్రకల్పన ఫిలిమ్స్ నిర్మించే పై చిత్రానికి ముళ్ళపూడి వెంకటరమణ, కె.వి. మహదేవన్, బాబా ఆజ్మీ ప్రభృత సమ్మేళనం.

గజదొంగ

"ఇప్పుడే మిక్సింగ్ పూర్తిచేసుకొని వస్తున్నాం. జనవరి ఎండింగ్‌లో రిలీజ్", అన్నారు చలసాని గోపి. ఈయన, కె. నాగేశ్వరరావు నిర్మించిన విజయదుర్గ ఆర్ట్ పిక్చర్స్‌వారి పై చిత్రంలో ఎన్. టి. ఆర్., జయసుధ, శ్రీదేవి, సత్యనారాయణ, రావుగోపాలరావు, గుమ్మడి, అల్లురామలింగయ్య, చక్రవర్తి పాత్రధారులు. సత్యానంద్, చక్రవర్తి, వేటూరి, కె. ఎస్. ప్రకాష్, భాస్కరరాజు, సలీమ్, నరసింహారావు, నాగేశ్వరరావు, పి. ఎస్. రెడ్డి ప్రభృత సాంకేతికవర్గంతో కె. రాఘవేంద్రరావు దర్శకుడు. జి. వెంకటరత్నం సహ నిర్మాత.


గురుశిష్యులు

"జనవరి నెలాఖరులో విడుదల చేయాలనుకుంటున్నాం," అన్నారు అశ్వనీదత్. ఈయన ఎ. ఎన్. ఆర్, కృష్ణలు హీరోలుగా కె. బాపయ్య దర్శకత్వంలో నిర్మించిన పై చిత్రంలో శ్రీదేవి, సుజాత, సుభాషిణి, జగ్గయ్య, సత్యనారాయణ, గిరిబాబు, అల్లు రామలింగయ్య, నాగభూషణం, కాంతారావు, హలం, ఎస్. వరలక్ష్మి, అంజలీదేవి, కృష్ణవేణి ఆదిగా గలవారున్నారు. ఆత్రేయ, మహదేవన్, పి. ఎల్. రాయ్, సుబ్బారావు, గౌతమ్, రాజు, కె. మురళీమోహన్, శ్యామ్‌బాబు, జి. రామారావు, బి. సత్యనారాయణ తెరవెనుక కృషి చేశారు.



కొత్త మలుపు

డి. కామేశ్వరి నవల "కొత్త మలుపు"ను ఎస్. పి. రాజారాం దర్శకత్వంలో పింజల సుబ్బారావు త్వరలో తెరకెక్కించబోతున్నారు.



'గురుశిష్యులు'లో కృష్ణ, శ్రీదేవి, అక్కినేని



అమావాస్య చంద్రుడులో దర్శకులకు దర్శకుడు

1950లో ''పెంపుడు కొడుకు''లో నటించాక ముప్పై ఏళ్ళ అనంతరం కమలహాసన్ నిర్మించే తొలి తెలుగు చిత్రం ''అమావాస్య చంద్రుడు''లో నాలుగు తరాలను చిత్ర పరిశ్రమలో చూసిన విఖ్యాత దర్శక నిర్మాత ఎల్. వి. ప్రసాద్ నటిస్తున్న విషయం పాఠకులకు విదితమే. ఈ చిత్ర దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు ''నేను కె. వి. రెడ్డిగారి శిష్యుడ్ని. ఎల్. వి. ప్రసాద్‌గారి వద్ద పనిచేసే అదృష్టం లేకపోయినా వారి ఏకలవ్య శిష్యుడ్ని. వారి చిత్రాలన్నీ చూశాను. వాటి నుంచి ఎంతో నేర్చుకున్నాను. 'అమావాస్య చంద్రుడు'లో వారు పాల్గొనే తొలి సన్నివేశం ... నేను సీన్ మాత్రం వివరించాను. 'బావుంది. కాని, మీరు డైరెక్టరు. మీకు ఎలా కావాలో చెప్పి చేయించు కోండి,' అని ఆ దర్శక ప్రముఖుడు మందహాసంతో అనేసరికి ఉక్కిరిబిక్కిరి అయిపోయాను. అది మరపురాని అనుభూతి. ఈ మహదవకాశం నా పూర్వజన్మ సుకృతం. షూటింగ్స్ మధ్య విరామ సమయంలో ఆ 'డైరెక్టర్స్ డైరెక్టర్' నుంచి ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నాను. నాకీ అదృష్టం కలిగించిన హాసన్ బ్రదర్స్ వారికి ఎంతైనా కృతజ్ఞుడ్ని,'' అన్నారు. ''ఈ అదృష్టం మీ ఒక్కరికే కాదు; మా అందరికీనూ,'' అన్నారు ఈ చిత్రంలో ఎల్. వి. ప్రసాద్‌గారి భార్యగా నటించే నిర్మల, కొడుకుగా నటించే కాంతారావు మనమడుగా నటించే కమల్, కమల్ ప్రేయసిగా నటించే మాధవి. మూడు హిందీ చిత్రాలలో, తమిళంలో శివాజీగణేశన్, కమల్‌హాసన్, రజనీకాంత్, విజయన్‌ల సరసన మాధవి నటిస్తోంది. ఈ ''అమావాస్య చంద్రుడు'' చిత్రంలో హీరో వయొలినిస్టు. అంచేత సంగీతం విషయంలో ఇళయరాజా ఎన్ని ప్రయోగాలు చేశాడో చూపించి వినిపించి, ''మార్చి ప్రాంతంలో విడుదల చేయాలను కుంటున్నాం,'' అన్నారు కమల్.

డైరెక్టర్ కె. ఎస్. ఆర్. దాస్ కొత్త చిత్రాలు

''కృష్ణ హీరోగా ఒక చిత్రం మే నెలలో ప్రారంభమవుతుంది. ఆయన కొడుకు రమేష్ హీరోగా ఒక చిత్రం పూర్తిగా ఔట్‌డోర్‌లో జూన్, జూలై మాసాలలో తయారవుతుంది,'' అన్నారు కె. ఎస్. ఆర్. దాస్. మొదటి చిత్రం పేరు ''అగ్నిజ్వాల''. దీన్ని ''ఆడదంటే అలుసా'' చిత్ర నిర్మాత బాబూరావు నిర్మిస్తారు. ఆత్రేయ మాటలు, పాటలు రాస్తున్నారు. జె. వి. రాఘవులు సంగీత దర్శకుడు.

రిజిస్టర్ చేయబడిన చిత్రాల పేర్లు

జె. జె. ఆర్ట్స్ ''పిడికెడు ఆకాశం'', శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్ పిక్చర్స్ ''గృహప్రవేశం'', అనసూయా ఆర్ట్స్ ''పూజకు అందని పుష్పము'', జీనస్ ఫిలిమ్స్ ''దేవదాసి, ప్రేమకు మరణము లేదు'', ప్రభు చిత్ర ఇంటర్నేషనల్ ''జానీ'', జీవనసుధా మూవీస్ ''గ్రామాయణం'', హేమ ఇంటర్నేషనల్ ''ప్రేమ నక్షత్రం'', సత్యమాతా సినీ క్రియేషన్స్ ''అనగనగా ఓ అమ్మాయి'', ఎస్. ఎల్. మూవీస్ ''అందరూ మాయగాళ్ళే'', శ్రీ అన్నపూర్ణ ఇంటర్నేషనల్ ''భగవాన్ శ్రీకృష్ణ'', లక్ష్మీదేవి ఫిలిమ్స్ ''త్రాచుపాము'', లక్ష్మీజ్యోతి ఫిలిమ్స్ ''సతి పతి అతిథి'', యామినీ ప్రొడక్షన్స్ ''భార్య లేని బ్రతుకు'', సామ్రాట్ ప్రతాప్ రుద్రా ప్రొడక్షన్స్ ''ఒక రూపాయి'', సరిగమ ప్రొడక్షన్స్ ''గంగులు'', శ్రీ కుమారస్వామి మూవీస్ ''వంశ గౌరవం, సిసింద్రీ'', ఈశ్వరీ క్రియేషన్స్ ''సత్యమ్—శివం, సహోదరులు'', విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ ''అడవి రాజా'', విశ్వరంజని ఆర్ట్ ఫిలిమ్స్ ''న్యాయము చట్టము'', కవిరత్న మూవీస్ ''జగపతి''.

★




కమ్మదనం... సంతృప్తి — వీటి అరుదైన కలయిక...
GOLD
FILTER
EXPORT QUALITY
గోల్డ్
దీనికి పోటీ మరొకటి లేదు
CHARMINAR
GOLD
పొగాకు కొనడానికి ఎన్నో రకాల సిగరెట్లు ఉన్నాయి. కొన్ని కమ్మదనాన్ని మరికొన్ని తృప్తిని యివ్వవచ్చు కాని యీ రెంటిని యిచ్చేది గోల్డ్ ఒక్కటే. కమ్మదనం, సంతృప్తి - ఈ రెంటి అరుదైన కలయిక గోల్డ్. గోల్డ్‌కు పోటీ మరొకటి లేదు.
EXPORT QUALITY
CHARMINAR
GOLD
FILTER



బాధ్యత

పొణ్ణాటి విజయలక్ష్మి

బుజ్జిగాడు బడికెళ్ళటానికి సిద్ధమే ! కానీ వెళ్లాలనే లేదు !! అయితే ఎందుకు సిద్ధమైనట్టు ? వాళ్లమ్మే వాణ్ణి సిద్ధం చేసింది !

'ఇవ్వాళ బడికి వెళ్లను' అంటూ, వాడు రోజూ ఏడుస్తాడు.

'వాడికదే అలవాటు' అనుకుంటూ, తన ధోరణిలో తానుండిపోతుంది పద్మావతి – వాడి తల్లి!

ఒకనేళ బుజ్జి, వెళ్లనని మరీ మొండికేసి ఏడిస్తే, రెండంటించి, 'వెళ్లి తీరాల్సిందే'నని పద్మావతి మరీ బలవంతపెట్టేస్తుంది.

పిల్లలు మరీ అలా మొండికేస్తే, పెద్దలు లొంగకూడదు; లొంగి ముద్దుచేస్తే, వాళ్ళు నెత్తికెక్కుతారని ఆమె నమ్మకం !

అంతేకానీ – 'బుజ్జీ! ఎందుకురా బడికి వెళ్లనని మారాం చేస్తున్నావు ? చెప్పు బాబూ. నీకు బళ్లో బాగోలేదా నాన్నా ?' అని అనునయింగా, ఆప్యాయంగా ఒక్కనాడూ అడిగిన పాపానపోలేదు.

'నువ్వు బళ్లో ఏం నేర్చుకుంటున్నావమ్మా!' అని గోముగా అడిగనన్నా అడగదు.

తెల్లవారితే ఆదరాబాదరా తాను లేచి, నిద్రపోతున్న పసివాణ్ణి తట్టి తట్టి మరీ లేపుతుంది. బుజ్జిగాడి కది కొట్టేసినట్టుంటుంది ! ఏడుస్తూ లేస్తాడు.

పూర్తిగా మెలకువ తెచ్చుకుని, బద్ధకం తీర్చుకుని, మొహం కడుక్కుని వచ్చేలోగా, 'త్వరగా లే, త్వరగా మొహం కడుగూ!' అని ఓ డజను సార్లన్నా అరుస్తుంది పద్మావతి. నాడలాగే ఏడుస్తూ మొహం కడుక్కొస్తాడు. ఓ గ్లాసు పాలలో పంచదార కలిపి వాడి ముందు పెడుతుందా తల్లి. బుజ్జికి ఆ పాలు ఓ పట్టాన మింగుడు పడదు. అందువా, స్నానం, ఆ తర్వాత యూనిఫారం వేసుకుని, బూట్లు తొడుక్కుని, ఏదో కాస్త తిన్నానని తిని, బడికి బయులుదేరే 'క్లైమాక్స్' ఘట్టానికి యీ పాలు తాగటం నాందిగా నిలుస్తుందేమో – వాడికంతసేపూ గరళం మింగినట్టుంటుంది! అమ్మ కోసం అష్టకష్టాలు పడి, ఆ పాలంతా తాగేసినా, వాడి కళ్లు నిండివుంటాయి గానీ, బొజ్జ నిండినట్టుండదు !

బుజ్జిగాడికి బడికి వెళ్లాలంటే ఏడుపు ! ఆ దుఃఖం ఏదో భయం నుంచి పుట్టుకొచ్చిందని ఎవరికీ తెలియదు. ఆ భయమేమిటో ? ఎందుకో ? తెలుసుకోవాలని పద్మావతికిగాని, బుజ్జిగాడి తండ్రి 'ఏడుకొండల' వెంకటేశ్వరరావుకిగాని వుండదు. బడెగ్గొట్టానికి వాడేదో నాటకమాడుతున్నాడని, వాడి ఏడుపుని నిర్లక్ష్యం చేసేస్తారు.

కీలకమైన ఓ నట్టు వదులైతే, దాన్ని కనిపెట్టి బిగించేవరకూ ఒక యంత్రం పనివేయుట మెలా మానేస్తుందో – యిదీ అంతే !

ఆ నట్టులాంటి యీ తల్లితండ్రులు కాస్త మెలకువ తెచ్చుకుంటె, బుజ్జిగాడు ఓ యంత్రంలా రోజూ బడికి పరుగెత్తేనాడేమో !

ఆ పరికరమేదో వీళ్ల ముందరకు వచ్చే వరకూ యింతేమరి ! బుజ్జిలాంటి పసివాళ్లకు మోక్ష ముండదు ! కళ్లనీళ్లు నింపుకుని, దిగులుగా నిలబడ్డ కొడుకుని యిటు తిప్పి, అటు తిప్పి తయారుచేసి, బలవంతంగానైనా సరే బడికి తోలేయటమే తన బాధ్యత అని పద్మావతి అనుకుంటె,

'ఒరేయ్ బుజ్జిగా ! బాగా చదువుకోవాలిరా !' అని వారాని కొకమాటు గద్దించటం తన బాధ్యత అనుకుంటాడు వెం. రావు !

బుజ్జిగాడు మొదటిసారిగా తన 'ప్రోగ్రెస్ కార్డ్' తీసుకొచ్చి, తల్లికిచ్చాడు. పాపం! వాడికది, తన జాతకం లాంటిదని తెలియదు. 'మీ అమ్మ దగ్గరో, నాన్న దగ్గరో సంతకం చేయించుకు రండి' అని టీచరిస్తే, దాన్ని సంచీలోపెట్టి మోసుకొచ్చాడు. అంతే !

బుజ్జిగాడ మార్కులను తేరిపార చూసిన పద్మావతి చివరకు గుడ్లు తేలేసింది – 'యివేం మార్కులురా ?' అని. బుజ్జి తనకేం పట్ట నట్టుండిపోయాడు.

'మొద్దు వెధవా ! అన్నింటిలోనూ నాలుగూ, ఐదు మార్కులా. ఇందుకా నేను పొద్దున్నే లేచి రెక్కలు ముక్కలు చేసుకుంటున్నాను ? నువ్వేదో పెద్ద చదువు చదివి, మమ్మల్నుద్ధరిస్తావని అనుకుంటుంటె, యిదా నువ్వు వెలగబెట్టేది ? ఈ ఒకటో క్లాసులోనే యిలా అయితే, యింక పైపైన ఏం చదువుతావురా ?' బాగా మనసు నొచ్చుకుని, బుజ్జిగాడి వీపుమీద ఒక్కటి పెట్టింది పద్మావతి. అమ్మ ఎందుకు కొట్టిందో అర్థం కాక యేడ్చాడు – బుజ్జి.

'చూడండి. మీ సుపుత్రుడి మార్కులు' అంటూ, భర్తకు కుడిచేత్తో ప్రోగ్రెస్ కార్డిస్తూ, ఎడంచేత్తో ముక్కు చీదేసింది.

బుజ్జికి భయమేసింది. ఇందాక అమ్మ 'పెట్టిందే' యింకా నొప్పి తగ్గలేదు. ఇప్పుడు నాన్నేం చేస్తాడో ? స్కూలు కెళితే టీచరూ యిలాగే కొడుతుంది. ఇంత లావు బెత్తం తీసుకుని, చిన్నపిల్లలనైనా చూడకుండా, గట్టిగా కొట్టేస్తుంది. దెబ్బలంటె తనకు మహా భయం! అవును మరి, దెబ్బలు తిన్నవారికేకదా ఆ నొప్పి తెలిసేది. దెబ్బలు తినటానికి కారణమైన చదువంటె అసలే భయం. చదువుకోటానికి వెళ్లే స్కూలంటె అందుకే భయం. ఎలా తప్పించుకోవాలి ? – బుజ్జిగాడి పసిమనసులో ఆలోచనలివే.

'బుజ్జీ'–వెం. రావు కేక పిడుగు పడ్డట్టైంది.

తలుపుచాటున నక్కివున్న బుజ్జిగాడి పాదాల క్రింద నేల తడిసిపోయింది !

వెం. రావు తానే లేచి, వాడి దగ్గరకు వచ్చాడు. 'ఏం చేస్తాడో నాన్న' భయంగా, రెప్ప వేయకుండా చూస్తూ నిలుచున్నాడు బుజ్జి.

వెం. రావు, బుజ్జి చెవి పట్టి, మెలిపెట్టి, "సరిగా చదువుకోటంలేదా ? ఎందుకింత తక్కువ మార్కులొచ్చాయి ?" ముందంతా ఏమీ పట్టించుకోని తండ్రి, యిప్పుడు మార్కుల దగ్గర

మీ చర్మానికి
ప్రకృతిసహజమైన సౌందర్యం



వేప్

టాయ్‌లెట్ సోప్

వేప్ అంతర్గతంగా వెమ్మను కలిగిన సబ్బు. మీ చర్మం ఎండి బీటలువారకుండాను, ముడతలు పడకుండాను సంరక్షించి, అభ్యంగస్నానంవల్ల కలిగే సకల ప్రయోజనాలను సమకూర్చగలదు. దీని సువాసనలీనే పరిమళం మిమ్మావహించుతూ, చర్మాన్ని పరిశుభ్రపరచే దీని గుణం, ప్రకృతిసహజమైన కళ, కాంతులతో, రూప, సౌందర్యాలు వుట్టిపడేటట్టుగా మీకు తగిన సంరక్షణను సమకూర్చగలదు.

ప్రభుత్వ
సంస్థ యొక్క
ఒక విశిష్టమైన
తయారీ

మీ చర్మానికి అవశ్యమయ్యే
ప్రకృతిసహజమైన సంరక్షణకు- **వేప్**

కేరళ సోప్స్ & ఆయిల్స్ లిడ్.,
కాలికట్.

FDS KSO 3383A TEL

పట్టుకోటం, బుజ్జి మనసులో తెలియని అక్కసు లేపింది.

'నాకు చదువొద్దు' అన్నాడు తలవంచుకుని.

ఆ మాట పూర్తికాగానే, వాడి చెంప ఛెళ్లుమంది.

బుజ్జిగాడికి దుఃఖం యిక ఆగలేదు. పెద్దగా ఏడ్వడం మొదలెట్టేశాడు.

మళ్లీ చెయ్యెత్తబోయిన భర్తను ఆపింది పద్మావతి.

'వెధవ! మొద్దు వెధవ! బుర్రలేని వెధవ. బోడి ఒకటో క్లాసుకి అంతంత జీతాలు, అన్ని పుస్తకాలు, డ్రెస్సులు, బూట్లు, సాక్సులు అని అంతంత డబ్బు తగలేస్తుంటె, నీడు చేసే నిర్వాకం యిదా? ఇంటి పనులు చేయించు వెధవచేత.'

ఆ ఖర్చులకు పసివాడు కారణం కాదని తెలిసినా, విచక్షణ లేకుండా తిట్టాడు. వాడికి అంత తక్కువ మార్కులు రావటానికి కారణ మేమిటని ఆలోచించకుండా తిట్టాడు. తన తప్పేమిటో తెలుసుకోకుండా, కొడుకుమీద ఆగ్రహం చూపించాడు — వెం.రావు.

తండ్రి అంటున్న మాటలు తు.చ తప్పకుండా విన్నాడు బుజ్జిగాడు.



'స్కూల్లో టీచరు చెప్పేది నా కర్థం కావటం లేదు. ఇంట్లో నాకు తెలియంది నువ్వూ చెప్పవు, అమ్మా చెప్పదు. 'రాదు' అంటె మాత్రం అందరూ ఏకమై నన్ను కొడతారు. దెబ్బలు తింటె నా మనసు పాడై పోతుంది. అసలు మీరు చెప్పినది చేయాలనిపించదు. 'మొద్దు మొద్దు' అని అదే పనిగా అంటుంటె, నాకు చదువు రాదేమోనని భయమేస్తుంది. అలాంటప్పుడు నేను చదువుకునే దెలా? నాకు రాంది అర్థమయ్యేట్లు ఎవరు చెప్తారు? చెపితే, నేనూ చక్కగా చదువుకునే వాణ్ణే. ఇప్పుడు స్కూలొక నరకంలాగ, మీరందరూ రాక్షసుల్లాగ వున్నారు నాకు.' అనే భావంతో, భాష కందని ఆవేశంతో, బుజ్జిగాడి మనసు తండ్రికి జవాబుగా కొట్టుకోసాగింది.

ఆ మాటలు వాడి నోటి ద్వారానే రావాలంటె, వాడింకా ఎదగాలి!

రోజులు గడుస్తున్నాయి. బుజ్జిగాడి దిన చర్యలో మార్పులేదు.

పంపుదగ్గర నీళ్ళు పట్టుకుంటూ పద్మావతి, పక్కవాటా పంకజం గుసగుస లాడుతున్నారు.

'వదినగారూ, దగ్గర హాల్లో మంచి సినిమా ఆడుతూందిట. వెళ్దామా?'

'నిజంగానా? అయితే ఎప్పుడువెళ్దామంటారు?'

'ఎప్పుడేమిటి? యివ్వాళే.'

'సరే అయితే, యివ్వాళ మా బుజ్జికి మధ్యాహ్నం అన్నం డబ్బాలోపెట్టి పంపేస్తాను. ఈలోగా సినిమా చూసొచ్చేయొచ్చు!'

'అదే పద్ధతి మరి, అయితే యివాళ ఖాయమే కదా!'

'ఖాయమే.'

బిందెనిండా నీళ్ళు, మనసు నిండా సంతోషంతో ఎవరి వాటాలోకి వాళ్ళు వెళ్లిపోయారు.

బుజ్జిగాడికి అన్నం డబ్బా యిస్తూ, 'బుజ్జీ! యీ రోజు మధ్యాహ్నం యింటికి రాకమ్మా. అక్కడే తినేసి ఆడుకో. నీళ్ళు బళ్ళో వున్నాయిగా!' అంది.

బుజ్జిగాడు పసిగట్టేశాడు. ఇలాగే, యిదివరకు రెండుసార్లు చేసింది అమ్మ. తాను మాత్రం సినిమా చూసొచ్చింది. కానీ, యివాళ తనకూ సినిమా మీద మనసు పోయింది.

'అమ్మా, నేనూ నీతో సినిమా కొస్తానే' అన్నాడు.

నీరసపడిపోయింది పద్మావతి. 'నేను సినిమా కెళ్తున్నానని ఎవరు చెప్పారు. డాక్టరు దగ్గరికెళ్లి మందు తెచ్చుకోవాలి. అందుకని...'

అవసరానికి అలా అబద్ధం చెప్పొచ్చు కాబోలన్న కిటుకు తెలుసుకున్నాడు బుజ్జి.

'అమ్మా! నాకు కడుపులో నొప్పిగా వుంది. నేను బడికి వెళ్లను.'

'అయ్యబాబోయ్. బడికి వెళ్లకపోతే ఎలారా? కడుపునొప్పికి మందు వేస్తా రా. చిటికెలో తగ్గిపోతుంది.' నోట్లో ఏదో వేసి, నీరు పోసింది. ఇంకా అలా కూర్చున్న కొడుకుని గురించి, భర్తతో ఏదో చెప్పింది కాబోలు, 'బుజ్జీ! నిన్నివ్వాళ స్కూలుకి సైకిలుమీద దింపుతా రా' అని పిల్చాడు వెం. రావు సైకిలు పట్టుకుని.

అమ్మా, నాన్నా కలసి, తనని యింట్లోంచి బయటికి నెట్టే ప్రయత్నమే చేస్తున్నారనిపించింది బుజ్జికి. విధిలేక సైకిలెక్కాడు.

క్లాసులో టీచరు ఏవో రెండు ప్రశ్నలు వేస్తే జవాబు చెప్పలేదు. ఏదో చెబితే అన్నీ తప్పులే రాశాడు. టీచరుకు కోపం వచ్చి, అరిచేతిమీద పేంబెత్తంతో నాలుగు దెబ్బలు వేసింది. బుజ్జి చేయి చూసుకుంటూ ఏడ్చాడు. బాధతో ఏడ్చాడు. అమ్మ తనని వదిలి సినిమాకి వెళ్తుందన్న సంగతి మర్చిపోలేక ఏడ్చాడు. అందువల్ల, మధ్యాహ్నం భోజనం చేయాలనిపించలేదు. సంచినుంచి అన్నం డబ్బాను బయటికి తీయనేలేదు. పంపు దగ్గరకెళ్లి నీళ్ళు తాగి వచ్చాడు. కాసేపటికి, ఏదో నీరసంగా అయి, జ్వరం వచ్చినట్టు ఒళ్ళంతా వేడెక్కిపోయింది. క్లాసు రూం కొచ్చి పడుకున్నాడు. అలాగే నిద్ర పట్టేసింది. కాసేపటికి బెల్లైంది కాబోలు, నిద్రపోతున్న బుజ్జిని, బలవంతంగా లేపి కూర్చోబెట్టింది టీచరు. అలా సగం నిద్రలో లేచి కూర్చోగానే, ఆకలేసినట్టై, ఏడుపు లంకించాడు.

'ఏడుస్తే కొడతాను జాగ్రత్త' అని టీచరు బెత్తం ఝుళిపించింది. 'ఈ టీచర్లు అన్నిటికీ కొట్టటమే!' ఏడుపు మింగి వుసుక్కున్నాడు బుజ్జి.

బోలెడు హోం వర్క్ యిచ్చి, రాసుకోమన్నారు. 'ఇంటికి రాగానే కూడ పుస్తకాలతో తల బాదుకోవాలి' ఆ పుస్తకాలన్నీ కలిసి, తనని బంధించి, వూపిరాడ కుండా చేస్తున్నట్టనిపించింది బుజ్జికి.

'నాన్నలాగ తానూ త్వరగా పెద్దవాడైపోతే, యింక స్కూలుకి రావటం మానేయొచ్చు. ఆ రోజు లెప్పుడొస్తాయో' అన్నట్టుగా బెంగపడిపోయాడు.

సాయంత్రం, అమ్మ వచ్చేవరకూ పక్కింట్లో వున్నాడు.

ఐదు దాటిన తర్వాత పద్మావతి వచ్చింది. మ్యాట్నీ చూసొచ్చిన నీరసం, ఆమెలో కొట్టొచ్చినట్టు కనబడుతూంది.

తలుపు తీసి, తల్లీ కొడుకు లిద్దరూ లోపలి కెళ్లారు. 'అమ్మా, ఆకలే!' అన్నాడు బుజ్జి యింట్లోకి రాగానే.

'అబ్బబ్బ వుండరా. అప్పలాళ్ళలాగ మీది కొస్తున్నావు. నేను కనబడగానే ఆకలొచ్చింది. ఏం అన్నం తినలేదూ?'

'తినలేదు.'

'ఎందుకూ?'

'టీచరు కొట్టారు.

పించలేదు.'

'ఏం! చెప్పింది చదువుకు వెళ్లలేదా? లేక ఏమన్నా వెధవపని చేశావా? టీచరుమీద అలిగి అన్నం మానేస్తే, ఆకలూరుకుంటుందా? ఇప్పుడు తిను, ఆ అన్నాన్ని' అంది కోపంగా.

డబ్బా తెరిచాడు బుజ్జి. మజ్జిగంతా పీల్చేసి, మెతుకులు బిరుసుగా వున్నాయి. ఏదో వాసన కూడ! ఆ అన్నం బుజ్జిగాడికి సయించలేదు. పక్కన పెట్టేశాడు.

తలనొప్పిగా వుందని పద్మావతి కాఫీ చేసుకుంటూంది.

'అమ్మా! నేనూ కాఫీ తాగుతా'నన్నాడు.

'ఏదో ఒకటి ఏడు' అంటూ, వాడికీ ఓ గ్లాసులో కాఫీ యిచ్చింది.

రాత్రికి వంట మొదలెట్టింది.


'అమ్మా! యీ లెక్క చెప్పవూ.' అంటూ వచ్చాడు బుజ్జి.

'అబ్బబ్బ వుండరా! అసలే తలనొప్పితో చస్తున్నాను. పైగా యీ వంటొకటి' అంటూ విసుక్కుంది.

బుజ్జికి రేపటి సంగతి గుర్తుకొచ్చి, దుఃఖం పొంగింది. మాట్లాడకుండా అవతలకు పోయాడు. వాడి క్లాసులో చంద్ర, రాణి, భాస్కర్, నవీన్ – వీళ్ళు వాడి కంటి ముందు నిలిచారు. వీళ్లందరూ టీచరు ఏ ప్రశ్న వేసినా, జవాబు చెప్తారు. హోంవర్కంతా చేసుకొస్తారు. 'మా




ఆమధ్య అమెరికాలో తెనుగువారు డెట్రాయిట్‌లో వేసిన నాటకం 'వింతమనుషులు'లో పాల్గొన్న వారు. కూర్చున్నవారు (ఎడమనుంచి) శ్రీయుతులు జె. వి. రావు, జి. గాంధీ, వి. ఆర్. వడ్లమూడి, టి. ఆర్. కె. రెడ్డి, కుమారి సుమ, (నిలబడినవారు) శ్రీయుతులు ఈశ్వరరావు, వేణు, చోడేపూడి సుభద్ర, అయిగారి విజయలక్ష్మి, జి. సత్యనారాయణ, శశిధర్, స్వరూప, బంగారు, శ్రీమతి రెడ్డి.



ఈ అనుభవం ఈ అనుభూతి ఈ అనురాగం పెల్లుబికే ఆనందాన్ని వెల్లివిరిసేది

ఈ క్షణాలిక ఎంత మధురం రోజురోజూ


క్యాడ్‌బరిస్
చాక్లెట్లు
Cadbury's
MILK CHOCOLATE
DOUBLE DECKER
5 star
MILK CHOCOLATE COVERED
NOUGATINE AND CARAMEL BAR
అప్పుడప్పుడు మాటలతో తీరనిదది
క్యాడ్‌బరిస్ అందించేదది

అమ్మ నాకు రానివన్నీ నేర్పుతుంది' అంటుంది చంద్ర.

రాణికి కూడ అంతేట. భాస్కర్‌కి వాళ్ల తాతగారు లెక్కలు నేర్పుతారుట. నవీన్‌కు వాళ్ల నాన్నగారు చెప్తారుట. మరి తనకో? తాతగారు లేకపోయినా, అమ్మా, నాన్నా వున్నారుగా! ఎప్పుడడిగినా అమ్మ యిప్పుడు కాదంటుంది. సినిమాలకి వెళ్తుంది, పుస్తకాలు చదువుతుంది, పక్కింటి 'ఆంటీ'తో మాట్లాడుతుంది. తనకు పాఠాలు చెప్పమంటే విసుక్కుంటుంది. నాన్న యింట్లో వుంటమే తక్కువ. ఉన్నప్పుడు. 'ఎందుకు సరిగా చదూకోటంలే'దని చెవులు మెలేస్తాడు. టీచరు ఒకసారి చెబితే అర్థం కాదు. (ఇంకోసారి అడగాలని తెలీదు!) తనకెవరు రానివి నేర్పుతారు? కొట్టటానికి మాత్రం అందరూ సిద్ధం! ఇక దెబ్బలు భరించే ఓపికలేదు. ఎక్కడికన్నా పారిపోవాలి.

'ఇవ్వాళ అమ్మ హోంవర్క్‌లో సాయం చేయక పోతే అంతే యింక.'

వేయకుండ బడికెళితే టీచరు చచ్చేట్టు కొడుతుంది. బడికి వెళ్లకపోతే అమ్మ మెడపట్టి నెడుతుంది. ఇంట్లోంచి బయటపడి, యింకెక్కడికో వెళ్లిపోవాలి. ఇలాంటి ఆలోచనలు వాడి బుర్రలో తిరుగుతున్నాయి. వాడి మూగబాధకు మాటలు వ్రాయాలంటే అవే మరి! ఆ రోజు పద్మావతిగానీ, వెం. రావుగానీ బుజ్జికి ఏమీ చెప్పలేదు. అది తమ బాధ్యత అన్న ఆలోచనకు వాళ్ళు చోటివ్వనేలేదు.

మర్నాడు... ...

చిత్రం!

పుస్తకాన్ని చూడు
పుస్తకమే కనిపిస్తుంది

కలాన్ని చూడు
కలమే కనిపిస్తుంది

బొమ్మని చూడు
బొమ్మే కనిపిస్తుంది

దేన్నైనా చూడు
అదే కనిపిస్తుంది

కానీ

అద్దాన్ని చూడు
నువ్వే కనిపిస్తావ్!

— కొప్పర్తి వేంకటరమణమూర్తి

బాధ్యత

బడినుంచి ఎంతకీ యింటికి రాని బుజ్జి కోసం వెతకసాగింది పద్మావతి. తర్వాత బడికెళ్లింది. అక్కడా లేడు. ఆమెలో కంపన మేర్పడింది. క్లాసు టీచరింటికి వెళ్లింది. 'అసలివ్వాళ మీ బుజ్జి బడికే రాలేదండి' అందామె.

'ఆఁ' పద్మావతికి గుండెలో దిగులు పేరుకుంది దుఃఖం రాసాగింది.

'అయితే బుజ్జి ఏమైపోయాడు? పొద్దుట నుంచీ యిప్పటిదాక ఎక్కడ వున్నాడు? బుజ్జీ ఎక్కడున్నావురా?' అని ఏడ్చేసింది పద్మావతి.

చుట్టుపక్కలవాళ్లు పోలీసు రిపోర్టిచ్చి, వెం. రావుకి ఫోన్ చేశారు.

అతను వెంటనే బయలుదేరి వచ్చేశాడు జరిగింది వినేసరికి, అతని నవనాడులూ కృంగి పోయాయి. బుజ్జి కోసం పత్రికా ప్రకటనలు రేడియో ప్రకటన, మైక్ అనౌన్స్‌మెంట్లు — ఎన్నో చేశారు. వారం రోజులు గడిచాయి. బుజ్జి జాడలేదు ఏమైపోయాడో? ఎవరి చేతికి చిక్కాడో? ఎలా మారుతాడో? ఆ తల్లితండ్రుల్ని పిచ్చివాళ్లని చేసేసింది సంఘటన.

ఇప్పుడనిపిస్తోంది — వాళ్ళ తమ బాధ్యతని సరిగా గుర్తించలేదేమోనని.

తమ బిడ్డని తమకు దక్కించమని మొక్కని మొక్కుల్లేవు. ఎంతమంది వచ్చినాగానీ, ఒక్క బుజ్జి వస్తేనే ఆ దంపతులు కోలుకోగలరు. మరి బుజ్జి ఎప్పటికి కనిపిస్తాడో?

మీ కెవరికన్నా, బుజ్జిబాబు కనిపిస్తే మాత్రం, ఆ తల్లితండ్రులకు చేర్పించే బాధ్యత మీది సుమా! పాపం! బిడ్డలకన్న తల్లితండ్రులిలాట దుఃఖసాగరంలో మునిగిపోకూడదు కదా!


విసిల్ వాడండి
నోరువిప్పి కులాసాగా నవ్వండి
whistle
నోరు విప్పి కులాసాగా నవ్వడానికి రెండు ఉండాలి. మెరిసే తెల్లటి పళ్ళు, తాజాదనం చిందించే సువాసనగల శ్వాసాను....
ఈ రెండూ మీ వశమవుతాయి మీరుగనక విసిల్ పళ్ళపొడిని క్రమం తప్పకుండా వాడితే.
విసిల్ పళ్ళపొడి మీ పళ్ళని ఎంతో అప్యాయంగా శుభ్రపరచి వాటిని ముత్యాల్లా మెరిసేలాగ చేస్తుంది. దీనిలోగల పిప్పర మెంటు రుచి మీ శ్వాసని సువాసనా చిందేలా చేస్తుంది, మరి దీనిలోని పుష్కలమైన, ఎన్నో లక్షణాలుగల నురగ సంగతి- దీన్ని గురించి ఎంత చెప్పినా తక్కువే!
ఇది మీ పళ్ళలోకి సరాసరి చడీచప్పుడూ చెయ్యకుండా వెళ్ళి, అక్కడ దాగిన అన్న కణాలలోంచి వచ్చే దుర్గంధాన్ని వెనువెంటనే నాశనం చేసేస్తుంది. నోటిలో కరిగిపోతుంది, చల్ల చల్లగా, తాజా తాజా అయిన రుచి, ఎంత మజావస్తుందని యిక.
ఇక ప్రతి ఉదయం, ప్రతి సాయంత్రం విసిల్ పళ్ళపొడితో పళ్ళు తోముకోవడం మర్చిపోకండి.
గుర్తుంచుకోండి విసిల్ వాడండి. మరి మీరు తాజాదనం, వెల్లివిరిసే చిరునవ్వును ఆపుకోలేరిక!
TOOTH POWDER
విసిల్ పళ్ళపొడి
SIMOES/BOI/5A/80

సీరియల్

రాగలహరి

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

(గత సంచిక తరువాయి)

జరిగినకథ — 9 : ఆదర్శ దాంపత్య జీవితం సాగిస్తున్న చరణ్, పల్లవిలకు సంవత్సరాలు గడుస్తున్నా పిల్లలు కలగక పోవటంతో, బంధువుల దృష్టంతా వాళ్ళ మీదే వుండేది. కొంత కాలానికి పల్లవికి 'గొడ్రాలు' అన్న పేరు స్థిరపడి పోయింది. ఓ శుభ ముహూర్తాన ఆమె కడుపు తోందన్న వార్త ఆ దంపతులను ఆనంద పరచినా, బిడ్డ నెత్తుకునే వరకూ నమ్మకం లేదేమో! అన్న అనుమానం వాళ్ళని విచార సాగరంలో ముంచెత్తుతూ వుంటుంది. చరణ్ పల్లవిలకు పుట్టిన పాపకు 'శృతి' అని పేరు పెట్టుకొంటారు. చరణ్‌కి ప్రమోషన్ రావటంతో చాలా బిజీ అయి పోతాడు. డ్రామాలో బాగా యాక్టింగ్ చేసిందని శృతిని అందరూ మెచ్చుకుంటుంటే, ఆమె కన్నతండ్రి చరణ్ రాక పోవడం తీరని వ్యథకు గురి చేస్తుంది పల్లవిని. పల్లవి మళ్ళీ గర్భవతి అయిందని తెల్సిన చరణ్‌కి లోగడ డాక్టర్ చెప్పిన విషయం గుర్తుకు వస్తుంది. అతని మనస్సు పరి పరి విధాల ఆలోచిస్తూంటుంది. పాపను కన్న పల్లవి ప్రాణం పోవడంతో చరణ్ పిచ్చివా డవుతాడు. ఇక శృతి పరిస్థితి వర్ణనాతీతం. పల్లవి మరణానికి శృతే కారణంగా భావించిన చరణ్, ఆపాప ప్రసక్తి వస్తేనే మండిపడుతుంటాడు. చరణ్ ఇప్పుడిప్పుడే కోలుకొంటుంటాడు. శృతి తన పనులు తాను చేసుకోవటమే గాక పాప పనులన్నీ తనే చేస్తుంటుంది తమ ఎదురింట్లోకి క్రొత్తగా వచ్చిన గీతికతో పరిచయం పెంచుకొంటుంది శృతి. గీతికను ఆమె సవతితల్లి చాలా హీనంగా చూస్తుంటుంది. గీతిక మేనమామ సంజయ్‌తో ఆమె సంసార జీవితానికి పనికిరాదని లేనిపోని అభాండాలు మోపి, తనకూతురు చంద్రికను అతనికి కట్టబెటా లని చూస్తుంటుంది రత్తమ్మ.

"చూడు నాయనా! దిగులు పడకు ఏం చేస్తాం — రాసిపెట్టి లేదంతే. కానీ, మీ బావకి ఒకటేబాధ. నువ్వు అల్లుడు గాకుండా పోతావేమోనని! నాకూ అదే బాధ! అందులో మీ నాన్నగారు పోయిన దుఃఖం వింకా నువ్వింకా కోలుకోనేలేదు — మళ్ళీ ఈ బాధ. ఇట్లాంటి సమయంలో నిన్నొంటరిగా వదలడం — అసలు మా కిష్టంలేదు. నీకు అభ్యంతరం లేకపోతే — లేకపోతేనే సుమా!... మా చంద్రికను చేసుకుందువుగాని — అసలు చంద్రికకి ఇప్పట్లో పెళ్ళి చెయ్యాలని మాకు లేనేలేదు. అదింకా చాలా చిన్నపిల్ల. కానీ నీ మనశ్శాంతి కోసం, మా ఉపశాంతి కోసం, ఇది ఆలోచించాం — నువ్వు మా ఇంటి అల్లుడవైతే, మాలో ఒకడివైతే మా కింకేమి అక్కరలేదు నీకూ మీ బావ తప్ప ఎవరున్నారు ? కష్టానికీ, సుఖానికీ ఒకరి కొకరం అందరం కలిసే వుండచ్చు. మీ బావగారూ నీకు అండగా వుంటారు.

అందుకని నేనూ, మీ బావగారూ బాగా ఆలోచించి ఈ నిర్ణయానికి వచ్చాము. నువ్వూ బాగా ఆలోచించుకుని నీ నిర్ణయాన్ని తెలియజెయ్యి. నువ్వు కాదన్నా మేమేమను కోము. నువ్వు మా కాపు డి వే... నువ్వు సరేనంటే, సరేసరి !"

అతి తెలివిగా, మెలకువగా చెప్పిన రత్తమ్మ మాటలకి — చాలాసేపు మౌనంగా వుండిపోయాడు సంజయ్.

"నేనిప్పుడేం చెప్పలేనండీ —" అంటూ భారమైన మనస్సుతో బయటికి నడిచాడు.

20

రత్తమ్మ తన నాటకాన్ని అంతటితో ఆప లేదు. ఆ రోజు పిల్లలందర్నీ చంద్రికతో సహా బయటికి పంపేసింది. గదిలో కూర్చుని గీతికని పిలిచింది.

ఏందుకోనని గీతిక వచ్చింది. రాంగానే గీతికని అక్కున జేర్చుకుని కన్నీరు పెట్టు కుంది.

'ఎందుకా!' అని కంగారు పడంది గీతిక.

"నువ్వెంత దురదృష్టవంతురాలివే అమ్మా! చిన్నప్పుడే తల్లిని కరువు చేసి ఆ దేవుడు నీకు అన్యాయం చేశాడు. ఇప్పుడు నమ్మిన వాళ్ళే నీకు మోసం తలపెట్టారు— అసలు నీ కెట్లా చెప్పాలో నాకు తెలీడం లేదు. ఊహించు కుంటేనే నాకు కడుపు తరుక్కు పోతోంది. చెప్పడానికి నోరు రావడంలేదు."

ఆశ్చర్యంగా చూస్తోంది గీతిక.

"ఈ మగవాళ్ళు అంతేనే అమ్మా! వాళ్ళని అసలు నమ్మకూడదు. లేకపోతే... ఇంత అన్యాయం చేస్తాడా ?"

"ఎవరమ్మా! ఏమిటి నువ్వనేది ?"

అర్థం గాక అడిగింది గీతిక.

"అదేనే... ఆ సంజయ్... మీమామయ్య!"

"ఏం చేశాడు మామయ్య ?"

"ఇంకా ఏం చెయ్యాలి? నిన్ను చేసు కుంటానని ఇన్నాళ్ళూ అంటూ, నమ్మిస్తూ వచ్చాడా? ఇప్పుడేమంటున్నాడో తెలుసా?... నీ చెల్లెలు— చంద్రికని పెళ్ళి చేసుకుంటా డట. అసలు మనం ఇప్పుడు చంద్రికకి పెళ్ళి చేద్దామని కలలో కూడా అనుకోలేదే. ఇంకా అదేమో చిన్నపిల్ల. అప్పుడే దానికి పెళ్ళేమిటి ? అదీగాక నీకు గాకుండా దానికి చేస్తామా? ఏమిటో... ఎప్పుడు పుట్టిందో, ఎట్లా పుట్టిందో ఈ బుద్ధి?! దాన్నే చేసు కుంటానని ఒకటే పట్టు! ఎంత చెప్పినా వినందే? 'గీతికని ఎందుకుచేసుకోవు, అంటేగితే జవాబు చెప్పడే ! చివరికంటాడూ— 'రక్త సంబంధీకుల్ని చేసుకోకూడదట! దగ్గిరవాళ్ళ యితే అసలు పనికి రాదుట! చంద్రిక అయితే మేనమామ వరసకేగాని, రక్త సంబంధం లేదుగదా" అని! ఇంక మేమేం చెయ్యాలి— నువ్వే చెప్పు!"

తెల్లబోయి వింటున్న గీతికకి ముందు

ఏమీ బుర్ర కెక్కలేదు. క్రమంగా అర్థం కాగా- అమితమైన దుఃఖం వచ్చేసింది!

చేతుల్లో ముఖం పుంచుకుని, వెక్కి వెక్కి ఏడ్చేసింది !

"ఊరుకోమ్మా, ఊరుకో - నీ బాధ నేనర్థం చేసుకోగలను. అసలు చంద్రికను ఇవ్వను పొమ్మందామన్నంత కోపం వచ్చింది నాకు. కానీ మీ నాన్నకి అతడ్ని దూరం చేసుకోవడం ఇష్టంలేదు .. పైగా వెనకేసుకు రావడం... 'ఏ కూతురైతేనేం ... అతడే ఇంటల్లుడు కావల్సిందే ' అని! అంత ఇష్టం లేనప్పుడు బలవంతం చెయ్యకూడదంటాడు పైగా!

అయినా ఇన్నాళ్ళూ ఏమయిందీ బుద్ధి ? అప్పుడు తోచలేదేమో పాపం ఇవన్నీ నిన్ను వదిలేసి, దాన్ని చేసుకుని అసలు సుఖ పడతాడా, అని! ఇంత చపల మనస్కుడను కోలేదే, ఛీ-ఛీ - నేను తప్పుచేశానేమో... అసలు దాన్ని అతడి కంట పడనీయకుండా వుండాల్సింది! ఏదో అనుకున్నాను గానీ— ఇంతటి వాడనుకోలేదే— తండ్రిపోగానే— తనకేసర్వహక్కులూవచ్చేశాయనుకుంటున్నట్టు న్నాడు— అసలా తండ్రివుంటే ఇట్లాచేసే వాడా? చేస్తే ఆయన వూరుకుండేవాడా ? ఏమిటో! ఏంచెప్పగలం? ...పోనీ .. అతడు పెళ్ళాడకపోతే ... నీకింక పెళ్ళే అవదా? దీన్నిమించిన సంబంధం తెస్తారు - మీ నాన్న అతడి ముఖాన కొట్టినట్టు . ముందు నీ పెళ్ళే చేస్తాం ... తను పోగొట్టుకున్న దేమిటో తనకే తెలిసి రావాలి — " ఆపింది ఆవిడ కాసేపు

గీతికకి ఆవేదనగా వుంది !

కసిగా వుంది !

రోషంగా వుంది !

కచ్చగా వుంది ! అసహ్యంగా వుంది !

ఆడదానికి ఇంతకంటే అవమానమేముంది? తను నమ్మినవాడు— తనని కాదని ఇంకో స్త్రీని పెళ్ళాడుతుంటే — ఎట్లా సహించ గలదు ? అసలు ఎందుకు కాదన్నాడు—తనని?

తను అందంగా వుండదు, నిజమే! చంద్రిక ముందు తీసికట్టే, అయినా అనాకారికాదే !

చలాకీగా వుండదు, ముభావంగావుంటుంది. అతి చనువు ప్రదర్శించదు. తూచి తూచి మాట్లాడుతుంది సిగ్గు, మొహమాటం ఎక్కువ తనకి. ఈ పద్ధతులు అతడికి నచ్చ వేమో ? చంద్రికలాగా కలిసి తిరుగుతూ, కబుర్లు చెబుతూ, నవ్వుతూ వుండాలేమో !

ఏమో ..అట్లా వున్నా తననిమెచ్చేవాడా?

అసలాఊహే భరించలేకపోతోంది.

గుండెలు మండుతున్నాయి !

మామయ్య తనని కాదన్నాడు చంద్రికని చేసుకుంటాడు చంద్రికముందు తను పనికి రానిదయింది.

అబ్బ - ఎంత భయంకరమైన నిజం ! దీనికి తనెట్లా తట్టుకోగలదు ? తనకి దిక్కెవరు ? ఎవరితో చెప్పుకోగలదీబాధ ? ఏంచేస్తే ఈ మండేగుండె చల్లబడుతుంది ?

ఆ పెళ్ళి ... ఆ పెళ్ళి జరగకూడదు !

అప్పుడే తనకి హాయి !

మామయ్య తనను కాబోతే ఎవర్నీ పెళ్ళి చేసుకోకూడదు !

అసలు పెళ్ళే చేసుకోకూడదు, తను జరగనీయదు, ఆపేస్తుంది ! తను ఆపేస్తుంది తను కుళ్ళిపోతుంటే వాళ్ళు సుఖ పడాలా ? ఆ పెళ్ళిజరగడానికి వీల్లేదు, వీల్లేదు— 'వీల్లేదు-' అనే మాట పైకే అనేసింది గీతిక

"ఏమిటి వీల్లేదే, పిచ్చిదానా ? . వద్దన్న వాడిని చేసుకుని నువ్వేం సుఖ పడతావే ? ఇష్టంలేని పెళ్ళి ఎంత నరకమో నీకు తెలీదు ఇంక బతికున్నన్నాళ్ళూ ఏదో వంకన నిన్ను సాధిస్తూనే వుంటాడు.

అదీగాక, అంత మనసు లేనివాడు, బలవంతాన నిన్ను చేసుకున్నా, దానిమీద మనసు మళ్ళించుకోలేక ..వున్నాడంటే...అది మనకెంత అప్రదిష్ఠ ఆలోచించావా ?



అందుకని, ఏట్నాగో మనను దిటవు చేసుకో...లక్షణమైన సంబంధం, ఇంతకన్నా మంచి సంబంధం చూసి, ఘనంగా పెళ్లి జరిపిస్తారు- మీ నాన్న. మవ్వేం బెంగ పెట్టుకోవద్దు, సరేనా ?''

గడ్డం పట్టి ముఖం పైకెత్తి మరీ చెప్పింది రత్తమ్మ, బుగ్గలపై కన్నీటి చారికలు తుడుస్తూ!

ఆ తరువాత ఏడుస్తున్న గీతికనట్లా వదిలేసి, తను ఏదో పనిమీద వెళ్ళిపోయింది.

ఆ క్షణం నించీ గీతిక తల్లిని తల్చుకుని, ఏడవడం ప్రారంభించింది.

తన దురదృష్టాన్ని నిందించుకుంటూ, సంజయ్ దుష్టత్వాన్ని దూషిస్తూ, వెక్కి వెక్కి ఏడిచింది. కుమిలిపోయింది. కంటికీ

రాగలహరి

మంటకి ఏకధారగా ఏడ్చింది.

తిండీ నిద్రా మానేసి, దేనిమీదా ఆసక్తి లేకుండా కాలం గడపసాగింది చిక్కి శల్యమైంది.

ఎవ్వరితోనూ మాట్లాడడం మానేసింది, పూర్తిగా! తను ఆడిన నాటకం విజయవంతం కావడంతో రత్తమ్మ సంతోషానికి అంతులేదు. గీతికను పట్టించుకోడమే మానేసింది!

ఇంత నాటకమాడిన ఆవిడకి భర్తకి నచ్చచెప్పడం, వప్పించడం పెద్ద కష్టంకాలేదు. అది ఆవిడ చేతిలోవిపనే అయిపోయింది!

చంద్రికమీద ఆసక్తి చూపుతున్న సంజయ్, గీతికని చేసుకోనన్నాడనీ, తనెంత చెప్పినా వినలేదనీ, ఈ సంగతి తెలిసిన గీతిక అతడంటే మండిపడుతోందనీ, అతను తనను చేసుకుంటానని కాళ్ళదగ్గిరికి వచ్చినా, తనకు అక్కర్లేదనీ, తనసలు చచ్చినా అతడ్ని చేసుకోనని గీతిక అందనీ, ఇంక వాళ్ళు కలవరనీ, వాళ్ళ పెళ్ళి జరగడం కల్లఅనీ, గీతిక ప్రవర్తనతో మనసు విరుచుకుని, అతడు దూరంగా వెళిపోకముందే మనమన్నా మేల్కొని చంద్రిక నన్నా ఇచ్చి అతడ్ని దగ్గిర చేసుకోవాలనీ, బంగారంలాంటి పిల్లాణ్ణి వదులుకోకూడదనీ—చిలవలు పలవలు కల్పించి చెప్పి ఆయన్ని వప్పించింది.

ఆయన జరిగినదానికి ఎంతోవిచారించాడు. కానీ ఏం చెయ్యగలడు ? పైగా ఆవిడ మళ్ళీ సంజయ్‌ని ఆ విషయం అడగవద్దని మరీ మరీ చెప్పిందికూడా

ఆయన గీతిక పరిస్థితికి జాలిపడడం తప్ప ఏమీ చెయ్యలేక మాట్లాడకుండా వూరుకున్నాడు.

21

ముహూర్తం పెట్టుకున్నారు చంద్రిక పెళ్ళికి. అప్పటికి ఆర్నెల్లు జరిగాయి.

ఆర్నెల్లు ఏమీ మాట్లాడక ఊరుకున్నాడు సంజయ్.

రత్తమ్మకి భయం వేసిందా క్షణాన, చంద్రికను చేసుకోను పొమ్మంటాడేమోనని!

మనసులోనే కొట్టుమిట్టాడి బేరీజులు వేసుకున్నాడో ఏమో! చివరికి వప్పుకున్నాడు. కానీ గీతికను చూస్తూనే సానుభూతితో చలించిపోయేవాడు.

గీతిక ఈ మనోవేదనతో క్రుంగిపోయి, మరీ వరధ్యాన్నంగా తయారయింది. ఆ రూపంలో గీతికను చూసినవాళ్ళెవరయినా జబ్బు మనిషే అనుకుంటారు

అసలే కుష్టంగా మాటాడే గీతిక, ఇప్పుడు సంజయ్ అంటే వున్న అసహ్యం వల్ల అసలు మాట్లాడడం లేదు అతడి ముఖం వంక చూడడం కూడా మానుకుంది. ఆమె దృష్టిలో అతడో మోసగాడు, వంచకుడు!

సంజయ్‌కి కూడా ఆమెను పలకరించడానికి నోరు రావడంలేదు ఏదో తప్పు చేసినట్లు ఫీలవుతూన్న అతిడి నోరు మూతబడిపోతోంది.

చెయ్యాల్సిందేదో చెయ్యలేక పోతున్నాననే దుగ్ధ అతడ్ని పీడిస్తోంది

ఇంటికి సున్నాలు, రంగులు వేయిస్తున్నారు కొత్త కళవస్తోంది ఆరోజుకారోజు! ఇంటికి

శృతి తీరిక దొరికినప్పుడలా గీతిక వెంట చేరుతోంది

ఇంటికి సున్నాలు వేయడం, రంగులు వేయడం, అన్నీ చూస్తున్న శృతికి వేడుకలాగా వుంది.

చిన్న పాప కృతికి సంవత్సరం నిండింది. అడుగులు వేస్తోంది.

చరణ్‌కి పల్లవి మరపుకు రాకపోయినా—దాదాపు మనస్థిమితంగానే వుంది

కృతినిప్పుడు దగ్గిరికి చేర్చి ఎత్తుకోకపోయినా, ఆ పాపాయి ఆట పాటలు దగ్గిరుండి చూస్తున్నాడు. అక్కచెల్లెళ్ళు ఆడుకోవడం చూస్తుంటే అతడికి ఏదో హాయి కలగసాగింది.

శృతిని తరచు బయటికి తీసికెళ్ళడం, కావలసినవి కొనిపెట్టడం చేస్తున్నాడు. ఇప్పుడు మాటి మాటికీ పిల్లలెదుట పల్లవి పేరెత్తడం లేదు.

రాజమ్మ మాత్రం ఎంతో శ్రద్ధగా చూస్తోంది చిన్న పాపని.

దిక్కులేని వాళ్ళకి, ఏ ఆధారమూ లేని వాళ్ళకి, ఏదో వకవైపు నుండి, ఏదో ఒక ఆధారం చూపిస్తాడంటారు— దేవుడు.

ఆ విధంగా—

ప్రవాహంలో కొట్టుకుపోతున్న వాడికి ఏదో ఒక ఆసరా దొరికినట్లుగా వుంది, రాజమ్మ ఆ ఇంట వుండడం.

రాజమ్మకి ఈ మధ్యనే జీతం ఎక్కువ చేశాడు చరణ్.

అటా గే రామూకీనూ !

రం లు, సున్నాలూ, హడావిడి చూస్తూ శ్రుతి, గీతికని అడిగింది ఓనాడు–

"అంటీ! అవన్నీ ఎందుకుచేస్తున్నారు?" అని !

"పెళ్ళి — అందుకని చేస్తున్నారు–" విటో చూస్తూ విరక్తిగా అంది గీతిక.

ఎవరితో మాట్లాడకపోయినా శ్రుతితో మాత్రం మాట్లాడుతోంది గీతిక !

"ఎవరికి పెళ్ళి ? నీకా ?"

నవ్వొచ్చింది గీతికకి.

"ఊహూఁ — నాకు కాదు, మా చెల్లెలికి !"

"మీ చెల్లెలికా, అంటే చంద్రక్కకా ? నీ కయిపోయిందా ?"

ఒక్కసారి సూటిగా శ్రుతికేసి చూసి, తరువాత నవ్వు తెచ్చుకుంటూ, తల అడ్డంగా తిప్పింది గీతిక.

"మరి నీ పెళ్ళెప్పుడూ ?"

ఆ చిన్నారి మనసులో ఏవేవో అల్లిబిల్లి ఆలోచనలు.

"ఎప్పుడు కాదు. నేనసలు పెళ్ళే చేసుకోను !" అంటూనే ఇంకేమీ మాట్లాడ దానికి అవకాశం ఇవ్వకుండా, పాప ఏడుస్తోం దంటూ లోపలికి వెళ్ళిపోయింది గీతిక.

*   *   *

గీతికకి కావలసిన సంబంధం చెడగొట్టిన రత్నమ్మకి, ఏదో ఒక సంబంధం చూసి, గీతికకి కూడా ముడిపెడితే, ఇరుగు పొరుగుల వోళ్లల్లో పడకుండా వుండవ్చుననే ఆలోచన కూడా వచ్చింది. అసలు చంద్రిక పెళ్ళికి ముందే, దాని పెళ్ళి గుట్టుచప్పుడు గాకుండా చేస్తే, తన కూతురికి దాని పుసుడు తగల కుండా వుంటుందనీ, నలుగురూ నాలుగు మాటలు అనడానికి అవకాశం వుండదనీ, ఆవిడ తలంపు.

అందుకే ఒకరోజు భర్తతో ఎత్తింది విషయం–"ఏమండీ! సంజయ్ కాదన్నాడని, గీతిక చాలా బాధపడుతోంది. ఇంకేదన్నా సంబంధం చూడండి. దానికీ చేసివిద్దాం" అంది.

"ఇప్పటికిప్పుడు సంబంధాలేం కుదురు తాయే ?" అన్నాడాయన దిగులుగా.

కాసేపాగిందావిడ.

"మీరేమీ అనుకోనంటే...బంగారంలాంటి

రాగలహరి

సంబంధం కళ్లెదురుగా వుంది.''

''ఎవరికి, గీతికకా ?''

''అవును ...''

ఆశ్చర్యంగా చూశాడాయన.

''ఎక్కడ ?''

''అదే ఆ పిల్ల 'శృతి' అని మనింటికి రాదూ ? వాళ్లనాన్న, ఇద్దరు పిల్లలున్నారని పేరేగాని, ఇంకా చిన్నవాడే! భార్య పోయి ఏడాదే అయిందిట .. మన పిల్లనిస్తే లక్షణంగా వుంటుంది, పిల్ల ఎదురుగానే వుంటుంది. దానికీ వాళ్ల పిల్లలంటే మహా ఇష్టం. బాగా మాలిమి అయ్యారా పిల్లలు గూడా !''

ఉలిక్కి పడ్డారు వేదాంతంగారు. ఆయన ముఖం ఎరుపెక్కింది

''ఏం నీకేమన్నా మతి పోయిందా? రెండో పెళ్లివాడి కివ్వమంటావా, లక్షణమైన పిల్లని? నేను చచ్చినా ఇవ్వను ఎంత సవతి కూతురైనా కాస్త కనికరం ముండాలి. అదే నీ కూతురైతే ఇస్తావా? అసలా ఆలోచనే వస్తుందా? నేను మాత్రం చస్తే ఒప్పుకోను''

అక్కడ్నించి లేచిపోయాడాయన. గీతికని సంజయ్ చేసుకోవడం లేదని ఆయనకీ బాధ గానే వుంది

రత్నమ్మ ఆయన ప్రవర్తనకి నిర్ఘాంత పోయింది! భర్త ఇట్లా మాట్లాడతాడని ఆవిడ ఊహించలేదు.

ఇంకా గట్టిగా మాట్లాడితే సంజయ్‌తో చంద్రిక పెళ్లి కూడా చెడవచ్చు. అందుకే నోరుమూసుకుని వూరుకుంది ఆవిడ.

*　　*　　*

''అమ్మాయ్ గీతా! ఆ పసుపు కొమ్ములు నీళ్లల్లో పోసి, కడిగి ఎండబెట్టమ్మా. రేపు మంచిరోజు. పసుపు దంపించవచ్చు.''

బజార్నించి పెళ్లికి కావలసిన సరుకులు కొనుక్కొచ్చింది రత్నమ్మ.

రాంగానే గీతికకి పని పురమాయించింది.

పెళ్లి పన్లన్నీ దాదాపు గీతిక చేతిమీదు గానే జరుగుతున్నాయి.

అవన్నీ చెయ్యడం రంపపు కోతలాగావుంది గీతికకి.

బియ్యం, పప్పులు అన్నీ బాగుచేయించడం, ఊరగాయలు పెట్టడం, పొడులు దంపించడం, అప్పడాలు, వడియాలు పెట్టడం, అన్నీ గీతిక చేతిమీదుగానే జరుగుతున్నాయి. పసుపు కొమ్ములు కడిగి ఎండబోసింది గీతిక

''అమ్మాయ్ గీతీ! ఇటా. ఇదిగో ఈ చీర ఎట్లావుంది? చంద్రికకి పెళ్లి కూతుర్ని చేసి పెడదామని !''

వ్రిజ పట్టుచీర! దోసెడు బార్డరుతో ఎంతో బావుంది ఈర్ష్యతో భగ్గుమంది మనసు.

''బావుంది.'' అనేసి లోపలికి వెళ్లి పోయింది.

ఆ తరువాతి రోజు.

''గీతీ ... ఎదురింటి సుబ్బమ్మగార్నీ, పక్కింటి రామమ్మగార్నీ లక్ష్మమ్మగార్నీ... ఇంకా ఒక నాలుగు ఇళ్లల్లో పిల్చిరావే ... పసుపు దంపడానికి ... ఐదుగురన్నా ముత్తైదువులు కావాలి ...''

వళ్లు మండింది గీతికకి

''నేను పోను .. '' అని గట్టిగా అరు ద్దామనిపించింది. కానీ, నిస్సహాయత! చేసేది లేక, కుంకుమ భరిణ తీసుకుని బయల్దేరింది

''అటా గేనా ? ఆ చీరన్నా కాస్త మార్చుకో...తల దువ్వుకుని వెళ్లు.''

''ఆఁ! ఫరవాలేదులే . ఇక్కడికేగా !!''

అంటూనే వెళ్లింది.

ముత్తయిదువులొచ్చారు. రోకలికి తాడుతో బిగించబడిన పసుపుకొమ్ము కట్టి ముడేసి, పాటలు పాడుతూ పసుపు దంచారు

''రోకలెత్తలేను రోలెత్తలేను ఓయమ్మా! చేమంతి కడియాల చెయ్యెత్తలేను- ''

అంటూ పాడారు.

పసుపు దంపడం అయింది. అందరికీ చంద్రికచేత బొట్టు పెట్టి, తాంబూలాలు ఇప్పించింది రత్నమ్మ.

''అవునుగానీ రత్నమ్మా! నీ సవతి తమ్ముడికా నీ కూతుర్నిచ్చేది ? అసలా సంబంధం పెద్దపిల్ల కనుకుంది కదూ?''

వాళ్లల్లో వాళ్లు గుసగుసలు చెప్పు కుంటూ వున్నవాళ్లల్లో ఒకావిడ పైకే అనే సింది.

చటుక్కున గీతిక లేచి లోపలికి వెళ్లి పోయింది. చంద్రిక తల వంచుకుంది

''ఏం చెప్పమంటావు వదినా ! అదంతా ఒక పెద్ద కథలే... తీరిగ్గా చెబుతాను''

అంటూ దాటవేసింది రత్నమ్మ.

(ఇంకా ఉంది)

వంటలు

మెదా పూరీలు

కావలసినవి :— మైదా — 200 గ్రా., పాలు — 1 చిన్నగ్లాసు, చక్కెర—50 గ్రా., నెయ్యి — 50 గ్రా.,

విధానం :— పిండి జల్లించి, పాలు, కొద్దిగా నెయ్యి వేసి గట్టిగా కలుపవలెను చిన్న చిన్న వుండలు చేసుకుని, పూరీలు వత్తి సన్నని మంటమీద దోరగా వేయించవలెను. వేడిగా వున్నపుడే చక్కెర కొంచెం జల్లవలెను.

— ప్రభా మల్లి బాబు

వినోదాలు

కావలసిన వస్తువులు : కొబ్బరికాయ 1, పావుకిలో బెల్లం, గోధుమపిండి 200 గ్రా, సెనగపిండి 100 గ్రా, కొద్దిగా ఏలకుపొడి.

చేయు విధము : కొబ్బరికాయ కోరుకుని, పావుకిలో బెల్లం కలిపి పొయ్యిమీద పెట్టి గట్టిపడువరకు, అడుగు అంటకుండా త్రిప్పి లస్కోరా లాగ చేయవలెను చేతికి అంటుకోకుండా ఉండలాగ వచ్చువరకు ఉంచి దింపవలెను. అందులోనే ఏలకుపొడి కూడ వేసి కలుపవలెను.

తరువాత 200 గ్రా గోధుమపిండిని, 100 గ్రా. సెనగపిండిని కొద్దిగా నీళ్ళుపోసి పెరుగులాగ కలిపి ఉంచవలెను. స్టౌ మీద బాణలిపెట్టి నూనెగాని, డాల్డాగాని పోసి కాగిన తరువాత కొబ్బరి లస్కోరాను చిన్న చిన్న ఉండలుగా చేసి గోధుమపిండి, సెనగపిండి కలిపిన దానిలో ఈ ఉండలను ముంచి వేయవలెను. ఎర్రగా వేగిన తరువాత తీయవలెను ఈ పిండివంట ఎక్కువగా బెంగాలీలు చేసుకుంటారు. చాల రుచిగా ఉండును. ఎక్కువ కష్టపడనక్కరలేదు కూడా.

— కిళాంబి సత్యవతి

బొప్పాయి కూర

కావలసిన వస్తువులు :— బొప్పాయి కాయ — 1, కందిపప్పు 150 గ్రా. లు., కొబ్బరిచిప్ప — ఒకటి, ఆవాలు, మినప్పప్పు, పచ్చి సెనగపప్పు, జీలకర్ర, ఎండు మిరపకాయలు — తగుమాత్రం, ఉల్లిపాయలు — నాలుగు

కొబ్బరిచిప్ప ముందుగాతురిమి ఉంచవలెను. కందిపప్పు ఉడకబెట్టి, కొంచెం ఉడికిన పిదప, బొప్పాయి కాయ రెండు చెక్కలు చేసి, పైతోలు తీసి, రెండు మూడు తడవలు కడిగి, గింజలు తీసివేసి, కొబ్బరి తురిమినట్లుగా, కొబ్బరి కోరాంతో తురిమి, కొద్దిగా ఉడికిన కందిపప్పులో ఈ బొప్పాయి తురుము వేసి, పది నిమిషాలు ఉడకబెట్టి, తగినంత ఉప్పు వేసి, చిటికెడు పసుపు వేసి, నీరు వంచివేయవలెను. బాణలిలో 50 గ్రాములు నూనెవేసి, శనగపప్పు, మినపప్పు, మిరపకాయ ముక్కలు, ఆవాలు, జీలకర్ర తిరగబోత పెట్టి, ఉల్లిపాయలు తరిగి తిరగబోతలో వేయవలెను. కొంచెం వేగిన తరువాత, కొబ్బరి తురుము కూడా వేసి, రెండు నిముషములుంచి, ముందుగా వార్చి ఉంచిన బొప్పాయితురుము + కందిపప్పు, ఈ రెండు కూడ అందులో వేసి, కొద్దిగా కరివేపాకు వేసి, పది నిముషాలు మగ్గిన తరువాత దించవలెను

— ఎస్. మహాలక్ష్మి



హైదరాబాద్ నోట్ బుక్

విద్వత్కవి లక్ష్మణశాస్త్రి:


మురారి : మత్త గజేంద్ర దర్పదళనీ,
వాణీ వినోద ప్రియా,
వ్యాఖ్యా లేఖ కవిత్వ కౌశల కళా
పారంగతా, శేముషి,
శక్తి స్సంస్కృత భాషణేష్వనుపమా,
విద్వజ్జ నేషా దర:
శ్రీ మల్లక్ష్మణ శాస్త్రిణాం గుణగణా:
కేషాంనతోషావహా:!

అని భారత కోవిదోత్తముల మన్ననలు పొందిన విపశ్చిదగ్రేసరుడు, బహు భాషా వక్త, సంస్కృతాంధ్ర కవి తల్లజుడు శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి హఠాదస్తమయంతో ఆశువుగా పదాల పుట్టు పూర్వాలు పాణినీయ ప్రమాణాలతో వ్యాకరించగల భాషావిశారదుడు, గంభీరోదాత్త కంఠంతో గీర్వాణాది వాణులలో ఎలుగెత్తి ప్రసంగించగల వక్తృవతంసుడు జంట నగరాలలోనే కాక, ఆంధ్ర ప్రదేశ్‌లోనే కరువై పోయాడంటే అతిశయోక్తి కాదు. లక్ష్మణ శాస్త్రి ఏడేళ్ల నుంచే కర్నూలు, తిరుపతి, మద్రాసులలో మురారి వలె గురుకుల క్లిష్టుడై అలంకార, వ్యాకరణ, వేదాంత శాస్త్రాలలో ఆరి తేరాడు. వనపర్తి సంస్థానం ఆస్థాన విద్వాంసుడుగా కవి సహృదయాళ్యమైన సరస్వతీతత్త్వాన్ని ఆకళింపుకొని, వివిధ భాషలలో అపూర్వ వక్తృత్వాన్ని స్వాయత్తం చేసుకొన్నాడు. అతని ఉర్దూ వుడి కారానికి అలీఘర్ విశ్వ విద్యాలయాచార్యులు విస్తుపోయారు. తమిళ ప్రసంగాలకు తమిళులు ముగ్ధులయ్యేవారు. హిందీ ప్రసంగాలకు ఉత్తరాదివారు జోహార్లర్పించేవారు. అతని సంస్కృతోపన్యాసం ఒకప్పుడు హరిద్వారంలోని గంగపలెకలకలనాదంతో, మరొకప్పుడు కాశ్మీరు పద్మ గంగవలె సుందర గంభీర గమనంతో, వేరొకప్పుడు గద్దదనదద్గోదావరివలె త్రుళ్లింతలతో శ్రోతలను ఆశ్చర్యం గొలిపేది. అతని గొంతు మేఘ నిర్ఘోషం. అతని కవిత ప్రసన్నర. లక్ష్మణ శాస్త్రి వనపర్తి వదిలివచ్చిన పిదప కొంత కాలం నగరంలోని సి.టి కాలేజీలో తెలుగు ఉపన్యాసకుడుగా ఉండి, పోలీసు చర్య తర్వాత రాష్ట్ర ప్రభుత్వ సమాచార ప్రచురణల శాఖలో చేరాడు. పిదప విద్యాశాఖలో ప్రాచ్య భాషా విభాగానికి డిప్యూటీ డైరెక్టరుగా పని చేసి రాష్ట్రంలో సంస్కృతాంధ్ర విద్యావ్యాప్తికి తోడ్పడ్డారు. వేద విదులను ప్రభుత్వం సన్మానించే పథకం అమలుపరచారు. ప్రాచ్య కళాశాలోపాధ్యాయుల జీతనాతాలు ఇతర విషయాల కళాశాలోపాధ్యాయుల జీతనాతాలతో సమానం కావడానికి కృషి చేశాడు. దేశంలోని వివిధ సంస్కృత, సాంస్కృతిక సంఘాలలో వివిధ పదవులు నిర్వహించాడు. సురభారతీ సమితి స్థాపకాధ్యక్షుడు. గ్రంథాలయోద్యమంలో పాల్గొన్నాడు. బిల్హణుని విక్రమాంక చరిత్రను కర్ణ సుందరీ నాటకాన్ని నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథ ఫణితులలో తెలుగుచేసి, కవితను కదంతొక్కించారు. తెలుగు సంస్కృత నిఘంటువు రచించాడు. అలంకార, వేదాంతశాస్త్ర విషయాలపై పెక్కు వ్యాసాలు రచించాడు. దేశమంతటా పర్యటించి ఆంధ్ర హిందీ సంస్కృతాలలో అనర్గళంగా ప్రసంగించాడు. పెక్కు మహాసభలకు అధ్యక్షత వహించారు. పెక్కు ఆంగ్ల గ్రంథాలు అనువదించాడు. కాశీ సంస్కృత విశ్వ విద్యాలయంలో సమ్మానిత ప్రాచార్యుడుగా [ఎమెరిటస్ ప్రొఫెసర్] చివరి వరకు ఉన్నాడు. మదన మోహన విద్యా సంస్థల సమాఖ్యతో, సుధీంద్ర మవుళి, బిరుదాన్ని కాశీ విద్వత్పరిషత్తుతో, మహామహోపాధ్యాయ ఉపాధిని, తిరుపతి కవితా సమితితో 'ఆంధ్ర బిల్హణ' బిరుదాన్ని, గాయత్రీపీఠాధిపతులతో "బ్రాహ్మీ భూషణ" పట్టాన్ని పొందాడు. లక్ష్మణ శాస్త్రి ఇంతటి విద్యాంసుడైనా నిగర్వి. "సీతోఽ పని కానీ" అంటే నెత్తిన పెట్టుకొని పూర్తి చేసే నరళుడు. ఉత్తమ మిత్రుడు. అతని గంభీర కంఠం జనవరి 10వ తేదీ రాత్రి 8.30కు గుండె పోటుతో మూగపోయింది. "అనన్యత్రై గుణ్యావ శరణ శరణ్యాం"-అనే ప్రార్థన శ్లోకంతో ఆయన కంఠం ఇక వినిపించదు. ప్రతి కవి సమ్మేళనమూ అతను లేక చిన్నబోతుంది. భువన విజయం ఇక కొత్త భట్టుమూర్తిని వెదుక్కోవలసి వస్తుంది. వ్యాస భారతాన్ని యథా మూలంగా తెలుగు చేశాడు. అది అచ్చు పూర్తి కాలేదనే ఆవేదన అతనిని వెన్నాడింది. ప్రారంభించిన కృష్ణ దేవరాయ విజయ సంస్కృత కావ్యం సంపూర్ణం కాలేదనే చింత అతనిని తొలచి వేసింది. వాటితోనే గుండెపోటు వచ్చి కన్ను మూశాడు. లక్ష్మణ శాస్త్రి వయసు 70 సంవత్సరాలు. 1911 జూలైన వనపర్తిలో జన్మించారు. అతనికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ఒక కుమారుడు డాక్టర్ ప్రభాకర శాస్త్రి ఎం. ఎస్., ఎం. సి.హెచ్., రెండవ కుమారుడు కె. వి. కృష్ణమూర్తి అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడు. కుమార్తె శ్రీమతి కమలమ్మ ప్రాకృత సంస్కృతాలలో పి.హెచ్.డి. భార్య శ్రీమతి అన్నపూర్ణమ్మకూడా సంస్కృత విదుషి.

ఉపశ్రుతి:

ఏమిటిసార్? రాష్ట్ర మంత్రులందరూ మూకుమ్మడిగా రాజీనామా చేశారే! ఏమిటి పరిణామం? అనడిగారొకరు. "పాత సామెత లేదూ, నీవు కొట్టినట్టు చెయ్యి, నేను ఏడ్చినట్టు చేస్తాను—" అని అన్నారు పక్కన ఉన్న ఒక రాజకీయ ధురంధరులు.

— తిరుమల రామచంద్ర


స్త్రీ లోకానికి
భావ చైతన్యం!
దర్శకత్వం: తాతినేని ప్రకాశరావు
నవయుగ, శ్రీతారకరామ
VANI PUBS


కె. బాలచందర్
తప్పక చూడండి!
రంజిత్ ఆర్ట్స్
తొలికోడి
కూసింది
A
నిర్మాత: కనూరి రంజిత్ కుమార్
JEEKAY
శ్రీ ఫిలింస్

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

ఎం. పి. ఆర్. జైపల్లి

మీరు చాలా మంచివారని, ఎవరెలా ప్రశ్నించినా కోపం తెచ్చుకోరని. . . .

చిన్నప్పటినుంచి కీలెరిగి వాత వేయడం మా మేనత్త నేర్పింది! అనవసరంగా మండిపడిపోకూడదు. నవ్వుతూనే చురక వేస్తే ఎంతటి రోగమైనా టక్కున నయం అవుతుందనిమా పెద్ద మామయ్య నేర్పాడు. ఇకనోట్లోనాలుకలేకుండా మాఅమ్మచేసినా నోరెట్టుకు బ్రతకమని నూరిపోశారుమా నాన్నగారు. అంచేత నా కోపతాపాలు పై వారికి తెలియవు.

వి. సి. ఎమ్. రామతీర్థం

నేనూ ఒకమ్మాయినీ గాఢంగా ప్రేమించుకొన్నాం. నేను లేనిదే బ్రతకలేనని ఉత్తరాలు రాసింది. కాని యిప్పుడామెకు పెళ్ళి సంబంధం కుదిరింది. పెళ్ళి చేసుకుని హాయిగా వెళ్ళిపోతుంది. . . ఇలాంటిస్త్రీని ఏమంటారు? నాస్థితిలో మీరుంటే ఏం చేస్తారు?

నేను జెంటిల్‌మాన్‌లా ప్రవర్తిస్తాను. ఆమె ఉత్తరాలామెకిచ్చేసి గుడ్‌బై గుడ్‌లక్ చెప్పి. కొన్నాళ్ళు తెరిపిగా ఉండి. . . మళ్ళీ ప్రేమలో పడతాను.

ఆర్. ఆర్. సిహెచ్. అనలాపురం

మీరు ఎన్నికలలో పోటీ చేసి నెగ్గి మంత్రి అయితే నాకూ ఉద్యోగం యిప్పిస్తారా?

మిమ్మల్ని నిరాశపరచడం దేనికి? అలాగే ఇస్తానయ్యా! ముందు వోటు వెయ్యి. [ఏ మంత్రి నిలబెట్టుకున్నాడులే— ఎన్నికల వాగ్దానాలు!]

సుగుణ, సరస్వతి, మొగలపల్లి

మేము మీతో కలం స్నేహం చేయాలని ఆశ పడుతున్నాం. అలాగే మీ హాబీ ఏమిటో కూడా తెలుసుకోవాలని ఆరాటపడుతున్నాం.

నాకు కలం స్నేహం హాబీ కాదు. ఇక హాబీలంటూ చేతి సంచులు పూసల గొలుసులు కాగితంపువ్వులు, చెత్తా చెదారంతో ఉపయుక్తమైన వస్తువులు అంటూ ఏం చేతకావు నాకు. నా హాబీ పాతకాలపు నగలు సేకరించడం, పాత అలంకారాలు,వస్తువులు సేకరిస్తాను. అలాగే పాత కాలపు పట్టు చీరలు కూడా సేకరిస్తాను. ఇక. సాదాసీదా హాబీ— గప్ అండ్ గాసిప్ విత్ ఫ్రెండ్స్.

కబీరు. అనంతపురం

మీరు ప్రశ్నావళి ద్వారా మగవారిని కాల్చుకు తినేబదులు, వాళ్ళమీదనున్న కోపమంతా నవలరాసి పబ్లిష్ చేస్తే మాకు ఏ బాధా ఉండదు కదా?

అమ్మో ఆశ! ఒకేసారిచదివేస్తారా?! దాంట్లో థ్రిల్ ఏముంది? ఇలా వారం వారం కాల్చుకు తింటూ ఉంటే మీకు బాగుంటుంది—ఒప్పుకోరుగని

సర్వతోముఖాభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ పయనం



ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మార్గ దర్శకత్వంలో శ్రీ టి. అంజయ్య ఆంధ్రప్రదేశ్ సేవలో 100 రోజులు పరిపూర్తి చేశారు. శ్రీ అంజయ్య నాయకత్వాన రాష్ట్రం సంపదైశ్వర్యాలదిశగా ముందడుగు వేస్తోంది.



శ్రీమతి ఇందిరాగాంధీ (ప్రధానమంత్రి)

సాధించిన ప్రధాన విజయాలు :

శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)

ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని, సంజయ్‌గాంధీ 5 అంశాల కార్యక్రమాన్ని నిరాఘాటంగా అమలు జరిపారు.
5 ఎకరాల మాగాణి, లేదా 10 ఎకరాల మెట్ట భూమి గల రైతులను భూమిశిస్తునుంచి మినహాయించారు.
రుణాల చెల్లింపు వాయిదాలు పెంచడం, తగినన్ని ఎరువులను సరఫరా చేయడం, పంటల భీమా పథకం, ధాన్యోత్పత్తులకు మద్దతు ధర పెంచడం వగైరా చర్యలద్వారా రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చేందుకు పెక్కు ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ప్రకటించారు

- ★ ప్రకృతి వైపరీత్యాలను, ఉపద్రవాలను అధిగమించేందుకు వీలుగా ప్రతి జిల్లాకు ప్రత్యామ్నాయ పంటల కార్యక్రమంతో ఒక అత్యవసర పథకం రూపొందించారు.
- ★ వడ్డీపై వడ్డీ వసూలు చేయరాదని సహకార పరపతి సంస్థలను ఆదేశించారు.
- ★ 65 సంవత్సరాల వయస్సు పైబడిన వ్యవసాయ కార్మికులకు, అనాథలకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించారు
- ★ మీటరుపై ఆధారపడిన టారిఫ్ పద్ధతికి బదులు 'హార్స్‌పవరుపై ఆధారపడి ఒకే పద్ధతిలో విద్యుచ్ఛక్తి రేటుపై విద్యుచ్ఛక్తి టారిఫ్‌ను రైతులకు విధించాలని నిర్ణయించారు.
- ★ 1.3 లక్షల ఎకరాల మిగులు భూమి పంపిణీ కార్యక్రమాన్ని ఉధృతం చేశారు.
- ★ 1980-81లో రు. 5 వేలు ఖర్చు కాగల * ఒక్కొక్కదానికి * 50 వేల ఇళ్లకు తోడుగా బలహీనవర్గాలకు సుమారు 3 5 లక్షల ఇళ్ళను నిర్మించాలని సంకల్పించారు.
- ★ రాష్ట్రంలోని దుర్భిక్షపీడిత ప్రాంతాలలో ప్రజల సహాయార్థం ప్రభుత్వం ఇంతవరకు రు. 11 కోట్లు విడుదల చేసింది త్వరలోనే మరో 16 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తుంది.
- ★ రైతులకు సేద్యపు నీటి సౌకర్యాలను మెరుగు పర్చేందుకు కృష్ణానదిపైన రు. 76 కోట్లు వ్యయం కాగల జూరాల ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు
- ★ ప్రాజెక్టులను త్వరత్వరగా ఖరారు చేయడంలో పారిశ్రామికవేత్తలకు సహాయపడేందుకు ఒక ఉన్నతాధికార కమిటీని నిర్మించారు
- ★ రాష్ట్రప్రభుత్వ సంస్థ అయిన ఆల్విన్ సామాన్యమానవునికి ఉపకరించే వాచ్‌లను ఉత్పత్తి చేస్తోంది. ఈ వాచ్ ఫ్యాక్టరీకి ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు.
- ★ అనంతపురం జిల్లాలో 40 కిలోవాట్ల ఉత్పాదక శక్తి కల కొత్త జల విద్యుత్ ప్రాజెక్టులను నిర్మించనున్నారు.
- ★ ఎన్. జి. ఓ. ల పరిస్థితుల మెరుగుదలకుగాను ప్రభుత్వం రాయితీలను ప్రకటించింది.
- ★ అవినీతిని తొలగించేందుకు ప్రతిజ్ఞ పూనింది.

రాష్ట్ర సమాచార, పౌర సంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

DIPR No. 2063 Advt. I C3 81

ప్రశ్నావళి

ఎ. కె. జి ఆదోని

ప్రతి ఒక్కరూ మగ పిల్లవాడే పుట్టాలని కోరుకుంటారు! ఆడపిల్ల కల్గాలని ఎందుకు కోరు కోరు!

ఎవరూ కోరుకోకుండానే ఇంత మంది అమ్మాయిలూ పెరిగిపెద్దవారవుతున్నారని మీ ఉద్దేశ్యం?

రెండు కత్తులు ఒక వర ఇమడవంటారే మరి మీరిరువురు రచయితలెలా ?

మేం కత్తులంకాము. వ్యక్తులం. అందుకే సహజీవనం సగర్వంగా సాగించగల్గుతున్నాం.

వి. ఎస్ పాలకొల్లు

వినబడదు. మాట్లాడలేదు. ఇటువంటి వారికి ఏదైనా వైద్యం చేసే సంస్థ వైజాగ్‌లోగాని ఆంధ్రలో ఎక్కడైనాగాని ఉంటే చెప్పండి?

ఇలా ఎడ్రసులు వెతకడం కాదు. ముందు ఏ ఇ ఎన్ టి డాక్టర్‌లను సంప్రదించి వారిచ్చిన సలహా పాటించడం ముఖ్యం. నాకు తెలిసి ఆంధ్రలో స్పిచ్ అండ్ హియరింగ్ సంస్థ వున్నట్లు తెలియదు. సుప్రసిద్ధికెక్కిన ఒకటి మైసూర్లో ఉంది. ఈ విషయంలో ఏమైనా తెలిస్తే తప్పక మీకా సమాచారము అందచేస్తాను.

వాసు; ప్రసాద్. అండలూరు

నేటి స్త్రీలు సమాన హక్కుల కోసం పోరాటం సాగిస్తున్నారు కదా, వాటిని సంపాదించి ఏం చేద్దామని?

అన్ని హక్కులు పెట్టుకుని మీరేం చేస్తారు? చేస్తున్నారు? మాకూ కొన్ని ఏంచేస్తే— మీ భారం తగ్గుతుందని!

కట్టుకున్న మొగుణ్ని రాచి రంపాన పెట్టే స్త్రీలగురించి ఏమంటారు మేడమ్?

మేబి, దే డిజర్వ్ వాట్ దె గెట్!! అనుకోరాదా సార్?

యు. యు. ఎమ్మిగనూరు

జీవితంలో యింతవరకు ఏం సాధించారు ? ఏం సాధించాలనుకొన్నారు?

ఇప్పటిదాకా ఏళ్ళు దాటించాను! చచ్చినంత కోపం కదా అంటే ''ఐహేట్‌హర్‌గట్స్'' అనిపించుకునే పాటి మంచి కీర్తి సాధించా. ఇంకో రెండేళ్లాగితే, మిగిలినది చెప్తాను.

వి. ఏ. కరీంనగరు

మన తెలుగులో రచయితలకన్నా రచయిత్రులే సంఖ్యలో బాగా ఉన్నారు. కారణం చెప్పండి?!

పేర్ల బలమేగాని యివి వాస్తవబలాలు కావు. దొంగ పేర్ల ఆడ రచయితల సంఖ్య గత ఐదారు సంవత్సరాల్లో విపరీతంగా పెరిగిపోయింది. యిన్ని కొత్త పత్రికలూ, పిల్ల నవలలూ వచ్చాక . . . చాలా మంది విమర్శకులే వాపు చూసి బలుపనుకుని బెంగపడి ఆడ సాహిత్యమంతా వంటింటి సాహిత్యంగ సాంసారిక సాహిత్యంగా తోసి పారేస్తున్నారు అన్యాయం.



దిక్కుల మంచి చెడ్డలు

మనం పరిగణిస్తున్న దిక్కులలో ఎక్కువ తక్కువ భేదాలు లేకపోయినా వ్యత్యాసాన్ని పాటిస్తూనే ఉన్నాము. ఏ పూజకు కూర్చున్నా, ధ్యానానికి సిద్ధపడినా, తూర్పు ముఖంగా గాని, ఉత్తర ముఖంగా గాని కూర్చోవాలని అంటారు. ఇలా అనుకోవడం వట్టి చాదస్తమనీ, అర్థంలేని సంప్రదాయమనీ కొందరు తలిస్తే తలచవచ్చు. కాని అది సరికాదు.

అయితే పడమటి దిక్కూ, దక్షిణదిక్కూ చెడ్డవా? అని ప్రశ్న కలగవచ్చు. అవీ చెడ్డవి కావు. కొన్ని ప్రయోజనాలకు అవి సహకారంగా ఉంటాయి. ఆలోచించి చూస్తే దిక్కులు వేటిలోనూ చెడుపు లేదు. కొన్ని ప్రయోజనాలకు కొన్ని అనుకూలంగా ఉంటాయి.

మనం భూమిపైన నివసిస్తున్నాం. భూభ్రమణం వల్ల రాత్రింబగళ్లు ఏర్పడుతున్నాయి. మనం కాలానికి బద్ధులమయి ఉన్నాం. పగలు పనులు చేసుకుంటాము. రాత్రి నిద్రపోతాము. రాత్రి మేల్కొని వుండి పగలు నిద్ర పోవడం స్వభావం కాదు. సూర్యుని ప్రభావం మనమీద బాగా పని చేస్తుంది. నిద్రావస్థలో ఉండే ప్రాణికోటికి సూర్యుడు ప్రబోధం కలిగిస్తాడు. అజ్ఞానాంధకారం నుండి జ్ఞానజ్యోతి సూర్యుని వల్లనే లభిస్తున్నదన్న మాట! అందువల్ల తూర్పు దిక్కు ఉత్తమమైనదనే భావన ఏర్పడినది. భక్తి భావం కలవారికీ, విద్యను అభిలషించే వారికీ, తేజః ప్రాప్తికీ తూర్పు దిక్కు అనుకూలమైనది. తూర్పు ముఖంగా పూజలు, ధ్యానాదులు చెయ్యడానికి ఇదే కారణం.

తూర్పు దిక్కులో ఎలనే పడమటి దిక్కున కూడా సూర్యుని ప్రభావం లేకపోలేదు. తాము తలచిన పని నిర్విఘ్నంగా కొనసాగాలంటే పడమటి దిక్కుగా కూర్చుండి ధ్యానాదులు చెయ్యవలసి ఉంటుంది

మానవులపై సూర్యుని ప్రభావం పని చేస్తూ ఉన్నట్టే— ఉత్తర—దక్షిణ ధ్రువాల ప్రభావం కూడా పని చేస్తుందని చెప్తారు. అవి అందరి వెన్నుముకలోనూ చైతన్య వేగాన్ని పుట్టిస్తాయి. అందువల్ల ఉత్తర దిక్కుగా తిరిగి కూర్చోవడంవల్ల కూడా దైవ భావన కలుగుతుంది. ఆరోగ్యం కోరే వారు దక్షిణ దిక్కుకు తిరిగి కూర్చుండి సాధన చెయ్యవలసి ఉంటుంది.

ఈ విధంగా ప్రతి దిక్కుకూ ఒక్కొక్క ప్రత్యేకత కానవస్తున్నది. అందువల్ల ఒక దిక్కు మంచిదనీ, మరొక దిక్కు చెడ్డదనీ అనుకోకూడదు. తూర్పు, ఉత్తర దిక్కులే మంచివనీ, తక్కినవి చెడ్డవనీ భ్రాంతి పడకూడదు.

అయినా తూర్పు, ఉత్తరదిక్కూ తక్కిన రెండు దిక్కుల కంటే శ్రేష్ఠములనే ప్రసిద్ధి ఉన్నది. ఈ రెండూ భగవద్ధ్యానానికీ, దైవ చింతనకూ, పారమార్థికానికీ తగి ఉన్నందువల్లనే వీటికి ప్రఖ్యాతి కలిగిందని గ్రహించవలసి ఉన్నది. ఇతర ప్రయోజనాలకంటే ఇవే ముఖ్యములైనవని అందరికీ తెలుసును

ఈ అంశాలను వరల్డ్ టీచర్ ట్రస్టు యజమానులు, మహనీయులు మాస్టారుగారు ఇతరులు దిక్కుల మంచి చెడ్డలను గురించి అడిగినప్పుడు వివరించి వున్నారు.

ఉత్తరాలు

(7వ పేజీ తరువాయి)

క థ లు

16.1.81వ తేది ఆంధ్రుల అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించిన కథలన్నీ వెరైటీగా ఉండి, చాల బాగున్నవి. గుడ్డి పూలలో గడ్డి పూవు కథ వాస్తవమే. కథలో కండక్టర్ ఉద్యోగం చేస్తున్న ఒక్క రవియే గాక, మన సమాజంలో కూడా ఎందరో నిజాయితీగా పని చేసే ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్య ఇది. కొందరు ఉద్యోగస్తులు మోసాన్ని, లంచగొండితనాన్ని ఎదుర్కోనడానికి శక్తి లేక వారి కనుగుణంగా నడుచుకొంటున్నారు.

రాలిన కుసుమం కథలో సుందరికి చదువు మీద శ్రద్ధ ఉన్నా తండ్రి మాటలకు భయపడి పడి రోడ్డులో టీ అమ్ముకొంటుంది. తండ్రి లేనప్పుడు కిష్టయ్య వచ్చి అతను అన్న మాటలకు సుందరి బయపడుతుంది. సుందరిలో కిష్టయ్య అన్న మాటలు, సుందరిలో చెలరేగిన అనుమానాలు తల్లితోనైనా చెప్పకొని ఉంటే బాగుండేది. కాని సుందరి బావిలో పడి ఆత్మహత్య చేసుకోవడం మాకు బాధ కలిగించింది.

డి. చంద్రశేఖర్ దేశాయ్ [ఆదోని]

16.1.1981 సంచికలోని కథ చదివితిని. 'రాలిన కుసుమం' ఈ కథలో ఇతివృత్తం ఇంపుగా ఉన్నా ముగింపు సొంపుగా లేదు. ఎందుకంటే మానవుడు చావును జయించాలనుకుంటున్న ఈ నవనాగరిక ప్రపంచంలో ప్రతి సమస్యకు చావే పరిష్కారం అయినట్లు బోధించటం ఎవరికి మాత్రం రుచిస్తుంది? అది గాక— అలాంటిపరిష్కార మార్గాలు సూచించడం వల్ల సమాజానికి గాని, సాటి ప్రజానీకానికి గాని కలిగే మేలు ఏమిటి? ఇకమీదనైనా రచయితలు, రచయిత్రులు తమ తమ కథలలో ఎన్నుకొనే సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించేటప్పుడు నే చెప్పిన పై విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటే మంచిదని పత్రికాముఖంగా, నా పాఠకుడిగా నా మనవి.

కొయ్యాన యర్రన్నాయుడు (దీర్ఘాసి)

కార్టూన్లు

ఈ వారం 23—1—81వ తేదీ సంచికలో కరివేపాకు జీవితం అనే కథ నాకు నచ్చింది. కార్టూన్స్ మా కుటుంబ సభ్యులనందర్నీ కడుపుబ్బ నవ్వించాయి.

వందిగాపు మురళీమోహన్ కృష్ణ [హైదరాబాద్]

క వి త

24వ పేజీలో కె. సుధాకరరావుగారి సంక్రాంతి కవిత చాలా బాగుంది. కార్టూన్లు చాల గమ్మత్తుగా ఉన్నాయి. సీరియల్స్‌లో రాగలహరి చదువుతుంటే ఏదో తెలియని ఆనందం కలుగుతోంది.

పులేకార్ రమేష్, చంద్రశేఖర్ [ఆదోని]

అ వి-ఇ వి-అ న్నీ

మానసారణ్యం

యువకవి, తెనుగులెక్చరర్ అయిన మంతెన సూర్యనారాయణరాజు గేయాల సంపుటం 'మానసారణ్యం' మా కార్యాలయం చేరింది. 52 పుటలున్నాయి. పుస్తకంలో వివిధ సందర్భాలలో రచయిత రాసిన 36 గంభీరమైన కవితలున్నాయి. వెల 4.50. ప్రతులకి ఎం. వరలక్ష్మి—మాస్టర్ కుట్టీర్, కొంకపల్లి, అమలాపురం—కి వ్రాయాలి.

మన పురాణ సంకేతాలు

మన పురాణాలలో వాడబడ్డ సంకేతాలకు అర్థాలను వివరించే ప్రయత్నం యీ గ్రంథం. డా. ముదిగొండ శివప్రసాద్ రచన. వెల 2 రు. లు.

సూర్యుడు కూడా ఉదయిస్తాడు

విశ్వనాథసూర్యనారాయణ, శ్రీమతి జయప్రభ—యిద్దరికవితలను ఒకేసంపుటంలో చేర్చినయీపుస్తకములో 46 కవితలున్నాయి. మంచి గెటప్ గల యీ పుస్తకం వెల 5 రూపాయలు.

ఆలోచనాలహరి

ఆరుగురు మహోన్నత సాహితీ విమర్శకుల మీద ప్రముఖమైన ఆరుగురు చేసిన ప్రసంగాలను చేర్చి తయారు చేసిన సంపుటం. 130 పుటలు. వెల రు. 16 రూ. లు.


మరో జంఘాలశాస్త్రి

ఆయల సోమయాజుల నాగేశ్వరరావు వ్రాసిన ఉపన్యాస వ్యాస సంకలనం. 48 పుటలు, వెల రు. 3 లు.

ఈ పై పుస్తకాలన్నీ కూడా యువభారతి—5, కింగ్స్‌వే, సికిందరబాద్—3 కి వ్రాసి తెప్పించుకోవచ్చును.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

1906 నుండి 1960 వరకు 20 లక్షల మంది సింగర్* సొంతదారులై గర్వించారు...



సింగర్ వారు 125 ఏళ్ళ క్రితం ప్రపంచంలో మొట్టమొదటి కుట్టు మెషీన్‌ని పరిచయంచేసారు ఈ నాటికి ఒక కోటి మెషీన్లకుపైగా ప్రపంచ మంతటా అమ్మారు భారతదేశంలో పురాతనమైన కుట్టు మెషీన్లు ఏవంటే సింగర్ మెషీన్ మరి వాటిలో కొన్ని ఈ నాటికి బాగా పనిచేస్తున్నాయి


నేడు మెరిట్* ఆ కుట్టు మెషీన్ యొక్క ఘనమైన సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది ఎన్నుకునేందుకు విస్తృత శ్రేణి ప్రతి అవసరానికి ప్రతి వారి బడ్జెట్‌కి అనువైన మోడల్ దొరుకుతుంది

అందుబాటులో ఉండే వాయిదాల పద్ధతి పథకాలున్నాయిగనక మెరిట్ కొనడం ఎంతో సులభం నెలల వారిగా చెల్లిస్తూ వాయిదాలలో మెరిట్* కొనండి కుట్టడం ప్రారంభించి దాంతో పాటే పొదుపు చేయడం కూడా మొదలెట్టండి

దేశమంతటా వ్యాప్తిచెందిన డీలర్ల సముదాయం వలన మీరెప్పుడు కావాలన్నా, మీరెక్కడున్నాసరే సమర్థవంతమైన సేవాసౌకర్యం లభించి తీరుతుంది అందువలన మెరిట్* సూయింగ్ మెషీన్ ఎప్పుడూ మంచి పనితనంతో పనిచేస్తుంది. జీవితకాలమంతా మీకు సేవనిస్తుంది

మెరిట్*

సింగర్ వారి ఆనాటి నుండి 14 లక్షల మంది ఇళ్ళలో ఘనమైన కుట్టు మెషీన్ యొక్క సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే ఉంది.



*సింగర్ కంపెనీ ట్రేడ్‌మార్కు

CHAITRA-SM-422 TL